సూర్య 18వ వసంతంలోకి...

visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఆదివారం | 3 నవంబర్ 2024 | హైదరాబాద్



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.



సంపుటి 18 | సంచిక 12

| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, కార్తీక మాసం విదియ రా.8.03, అనూరాధ పూర్తి వర్జ్యం ఉ.9.37 నుంచి 11.20 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.3.50 నుంచి 4.35 వరకు

## యూనివర్సిటీల గౌరవాన్ని
# పెంచాలి



3 లో

- దిశానిర్దేశం చేసిన ముఖ్యమంత్రి
- సీఎం రేవంత్ రెడ్డితో వైస్ ఛాన్సలర్ల భేటీ
- వ్యవస్థల పునరుద్ధరణకు ఏం చేయాలో అధ్యయనం చేయాలి
- సీఎం రేవంత్ రెడ్డి

సీఎం రేవంత్ రెడ్డి తో అన్ని యూనివర్సిటీల నూతన వైస్ ఛాన్సలర్లు, ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలక్రిష్ణా రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్లకి ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. యూనివర్సిటీ లపైన నమ్మకం కల్గించేలా పని చేయాలని, కొంత కాలం గా యూనివర్సిటీ పైన నమ్మకం తగ్గుతోందన్నారు సీఎం రేవంత్. యూనివర్సిటీ ల గౌరవాన్ని పెంచాలని ఆయన కోరారు.

## ఝార్ఖండ్‌లో డిప్యూటీ సీఎం
# బిజీ బిజీ...

- అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో మల్లు
- ఝార్ఖండ్ స్టార్ క్యాంపైనర్‌గా తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

మహారాష్ట్ర, ఝూర్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండడంతో కాంగ్రెస్ పార్టీ స్పీడ్ పెంచింది. ఈ క్రమంలోనే ఆయా రాష్ట్రాల్లో తమ స్టార్ క్యాంపెయినర్లను రంగంలోకి దించింది. తాజాగా ఝూర్ఖండ్ స్టార్ క్యాంపెయినర్గా ఎంపికైన తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఝూర్ఖండ్లోని రాంఘర్ నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలోనే శనివారం చిత్తార్పూర్ బ్లాక్ పర్యటనలో భాగంగా బిజీ బిజీగా గడిపారు.



3 లో

## 6 నుంచి ఒంటి పూట బడులు

తెలంగాణ విద్యార్థులకు గుడ్న్యూస్. నవంబర్ 6వ తేదీ నుంచి రాష్ట్రంలో ఒంటిపూట బడులు నిర్వహించనున్నారు. వేసవి కాలం కాదు.. అలాంటప్పుడు హాఫ్డే స్కూల్స్ ఎందుకు పెడుతున్నారనే అనుమానం రావొచ్చు. దాని వెనుక ఓ కారణం ఉంది. ఈ నెల 6 నుంచి తెలంగాణలో కులగణన మొదలుకానుంది. సమగ్ర కులగణన కోసం 36,559 మంది సెకండరీ గ్రేడ్ టీచర్లతో పాటు 3,414 ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్లను నియమించింది సర్కారు. అలాగే మరో 8 వేల మంది ఇతర సిబ్బందిని కూడా ఈ ప్రక్రియలో భాగం చేసింది.



3 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## నేటి నుంచి కేదార్‌నాథ్
# ఆలయం బంద్



6 లో

### ఆరునేలలపాటు మూసివేత నిర్ణయం

శీతాకాలం కారణంగా నిబంధనల ప్రకారం లార్డ్ కేదార్‌నాథ్ ద్వారపాలకుడైన భుకుంత్ భైరవనాథ్ ఆలయ తలుపులు ఆరు నెలల పాటు మూసివేస్తారు. శనివారం ప్రత్యేక పూజల అనంతరం ఆలయంలో కేదార్‌బాబా పంచముఖి డోలీని ప్రతిష్టించనున్నారు. తదుపరి ఆరు నెలల పాటు, ఉఖిమఠ్‌లోని ఓంకారేశ్వర్ ఆలయంలో భోలే బాబా ఆరాధన, దర్శనం జరుగుతాయి. అదే సమయంలో బద్రీ-కేదార్ ఆలయ కమిటీ ఆలయ తలుపులు మూసివేయడానికి సన్నాహాలు ప్రారంభించింది.

## ప్రతిపక్షాల ఆరోపణలు
# టీ కప్పులో తుఫాన్‌లే



7 లో

- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఆధార్ కార్డు తప్పని సరి
- త్వరలో రేషన్ కార్డుల స్థానాల్లో స్మార్ట్ కార్డ్ ఇస్తాం
- మంత్రి పొంగులేటి

## పుతిన్‌కు తోడవుతున్న కిమ్



6 లో

- రష్యాకు సపోర్టుగా ఉత్తర కొరియా సైన్యం
- పుతిన్ అణుబాంబు హెచ్చరికల మధ్య కలకలం

## మెట్రో రెండో దశ పనులకు
# గ్రీన్ సిగ్నల్



2 లో

- హైదరాబాద్‌లో విస్తరించనున్న మెట్రో రవాణా సౌకర్యం
- రెండో దశలో 76.4 కిలోమీటర్ల మేర మెట్రో రైలు నిర్మాణం
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో మెట్రో రైలు రెండో దశ

## అంతా ఇంతే!



హైడ్రాతో నాయకులకు ఊపిరి ఆగిపోయేలా చేస్తున్నారు సార్

## మళ్లీ పేట్రేగిన కెనడా

- హోమ్‌మంత్రి అమిత్ షాపై కెనడా మంత్రి ఆరోపణలు
- తీవ్రంగా ఖండించిన భారత ప్రభుత్వం



6 లో

భారత్‌తో దౌత్యసంబంధాలు క్షీణిస్తున్నా కెనడా వైఖరి మారడం లేదు. మరోసారి పేట్రేగిపోయింది. ఆ దేశ మంత్రి ఒకరు కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై అసంబద్ధ ఆరోపణలు చేశారు. దీనిని భారత్ తీవ్రంగా ఖండించింది. కెనడా హైకమిషన్ ప్రతినిధిని పిలిపించి తీవ్ర నిరసన వ్యక్తంచేసింది.

## సమగ్ర కుటుంబ సర్వే రిపోర్ట్
# ఎందుకు బయటపెట్టలేదు..?

- కేసిఆర్‌కు బీసీల పట్ల చిత్తశుద్ధి ఉందా ?
- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సూటి ప్రశ్న

కేసీఆర్ కు బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే..సమగ్ర కుటుంబ సర్వే రిపోర్ట్ ఎందుకు బయటపెట్టలేదు ..?అని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. ఏ నిష్పత్తిలో జనాభా ఉంటే ఆ నిష్పత్తి ప్రకారం సంపద పంపిణీ జరగాలని సూచించారు. శనివారం హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ,దేశంలో కుల గణన జరగాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కుల గణన మీద అన్ని జిల్లాలలో సమావేశం జరుగుతుంది.




2 లో



2 లో

## కార్తీకమాస దీపోత్సవ వేడుకల నిర్వహణ

- రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుండి డిసెంబర్ 1 వరకు
- భక్తులకు ఉచితంగా పసుపు కుంకుమ పంపిణి
- ప్రతిరోజు సాయంత్రం వేళల్లో సంస్కృతిక కార్యక్రమాలు
- దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

## మిమ్మల్ని కోలుకోలేని
# దెబ్బ కొడతాం



6 లో

- ఇజ్రాయెల్, అమెరికాలను హెచ్చరించిన ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ

ఇరాన్ సైనిక స్థావరాలు, క్షిపణి తయారీ కేంద్రాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ ప్రతీకార దాడులకు పాల్పడటంపై ఆ దేశ సుప్రీంలీడర్ అయతొల్లా అలీఖమేని మండిపడ్డారు. తమ దేశంతోపాటు మిత్రపక్షాలపై దాడికి దిగితే తీవ్రంగా ప్రతిస్పందిస్తామని ఇజ్రాయెల్ అమెరికాలను హెచ్చరించారు.

# మెట్రో రెండో దశ పనులకు గ్రీన్ సిగ్నల్..

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ పనులకు మార్గం సుగమమైంది. రెండో దశ నిర్మాణానికి రాష్ట్రం ప్రభుత్వం పరిపాలనా అనుమతులను జారీ చేసింది. ఈ రెండో దశలో 76.4 కిలోమీటర్ల మేర మెట్రో రైలు నిర్మాణ పనులు చేపట్టేందుకు అనుమతి లభించింది. ఈ మేరకు ప్రభుత్వం జీవోను జారీ చేసింది. మెట్రో రెండో దశకు అంచనా వ్యయం రూ. 24,269 కోట్లు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ. 7, 313 కోట్లు. హైదరాబాద్ మెట్రో మొదటి దశలో మూడు కారిడార్లలో కలువుకుని మొత్తం 69 కిలోమీటర్ల మేర నిర్మాణం జరిగింది. మొదటి దశ ప్రాజెక్టుకు రూ. 22 వేల కోట్లు ఖర్చైంది. హైదరాబాద్ మెట్రో ద్వారా ప్రస్తుతం రోజుకు దాదావు 5 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. రెండో దశ కూడా అందుబాటులోకి వస్తే రోజుకు మరో 8 లక్షల మంది మెట్రోలో ప్రయాణించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. రెండో దశ నిర్మాణ పనులు అయిదు కారిడార్లలో మొత్తం 76.4 కిలో మీటర్ల మేర జరగనున్నాయి. కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పాటు పీపీపీ విధానంలో మెట్రో రెండో దశ పనులు జరగబోతున్నాయి. ఈ భాగస్వామ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా 30 శాతం అంటే రూ. 7, 313 కోట్లు. కేంద్ర ప్రభుత్వం వాటు 18 శాతం అంటే 4,230 కోట్లు. మిగిలిన 52 శాతం నిధులను రుణాలతో పాటు పీపీపీ విధానంలో సమకూర్చుతారు.



# ప్రియమైన మోడీజీ..

- కేంద్రం చేసిన అవాస్తవాలపై స్పష్టత ఇస్తున్నాం
- కాంగ్రెస్ హయాంలో వెలుగులు నింపుతున్నాం
- ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రుణమాఫీ, తక్కువ ధరకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం
- ఎక్స్ వేదికగా ప్రధాని మోడీకి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఎక్స్ వేదికగా స్పందించిన సీఎం.. తెలంగాణ రాష్ట్రంపై కేంద్రం చేసిన వ్యాఖ్యలపై ధీటైన సమాధానం ఇచ్చారు. కేంద్రం చేసిన అవాస్తవాలపై స్పష్టత ఇస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ హయాంలో చీకట్లను తరిమేసి వెలుగులు నింపామని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రుణమాఫీ, తక్కువ ధరకే గ్యాస్ సిలిండర్ ఇలా తదితర అంశాలను వివరిస్తూ ఎక్స్లో పోస్టు చేశారు సీఎం. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో ఆనందం వెల్లువిరుస్తోందన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే రెండు వాగ్దానాలను నెరవేర్చామని.. 11 నెలల్లోనే దాదావు 50వేల మంది యువతకు ఉద్యోగాలు కల్పించామని సీఎం రేవంత్ ఎక్స్లో పోస్టు చేశారు. ప్రియమైన నరేంద్ర మోదీ జీ. నా రాష్ట్రం, నా ప్రభుత్వం గురించి మీరు చేసిన ప్రకటనలలో అనేక అపోహలు, అవాస్తవాలపై స్పష్టత ఇవ్వడానికి నేను సంతోషిస్తున్నాను. డిసెంబర్ 7, 2023 నుంచి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి రాష్ట్రంలో ఆనందం ఆశలు వెల్లువెత్తాయి. దశాబ్దం బీఆర్ఎస్ దుష్పరిపాలన పోయి ప్రజల్లో సంతోషం వెల్లివిరిసిందన్నారు. బాధ్యతలు స్వీకరించిన రెండు రోజుల్లోనే, తెలంగాణ ప్రభుత్వం మొదటి, రెండవ వాగ్దానాన్ని నెరవేర్చింది. అన్ని టీజీఎస్ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల ఆరోగ్య సంరక్షణ, ఆసుపత్రి కవరేజీని విడుదల చేసింది. గత 11 నెలల్లో తెలంగాణాలోని సోదరీమణులు, తల్లులు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా ప్రయాణించారు. రాష్ట్రవ్యాప్తంగా 101 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారు. ఒక సంవత్సరంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం 3,433.36 కోట్లు ఖర్చు చేశాం. మా మొదటి సంవత్సరం పూర్తి కాకముందే, మేము రైతులకి భరోసా ఇస్తూ రైతు రుణమాఫీని అమలు చేశాం. 22 లక్షల 22 వేల మంది రైతులు (22,22,365) ఇప్పుడు ఎలాంటి రుణం లేకుండా, రాజులా జీవిస్తున్నారు. రూ. 2,00,000 వరకు రైతుల రుణాలన్నీ మాఫీ చేయబడ్డాయి. 25 రోజుల్లో 18 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేశాం అని సీఎం చెప్పుకొచ్చారు. ఇళ్లకు 200 యూనిట్ల వరకు గృహ విద్యుత్ ఛార్జీ లేకుండా ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. దీంతో మహిళలు మమ్మల్ని ఆశీర్వదిస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో గ్యాస్ సిలిండర్ ధరలు ఎక్కువగా ఉంటే, కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో కేవలం రూ.500 కే సిలిండర్ లభిస్తుండడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మా హయాంలో ఇప్పటివరకు 1.31 కోట్లకు పైగా గ్యాస్ సిలిండర్ రీఫిల్లు జరిగాయి. 42,90,246 మంది లబ్ధిపొంది ఆనందం వ్యక్తం చేస్తున్నారు. యువత కోసం ఉద్యోగ నియామకాలను చేపట్టాం. కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక రిక్రూట్మెంట్ డ్రైవ్ను నిర్వహించింది. అన్ని స్థాయిల పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహిస్తోంది. గ్రూప్ 1, 2, 3, 4 పరీక్షలను 11 నెలల కంటే తక్కువ సమయంలో నిర్వహించి, కాంగ్రెస్ ప్రభుత్వం 50,000 మంది అర్హులైన యువతకు ఉద్యోగాలు కల్పించింది. ఇది ఏ బీజేపీ రాష్ట్ర ప్రభుత్వం చేయని రికార్డు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ద కాలంగా పాఠశాల విద్యార్థులను విస్మరించింది. దశాబ్దం తర్వాత సంక్షేమ హాస్టళ్లలో పేద పిల్లలకు మెస్, కాస్మోటిక్ చార్జీలను 40 శాతానికి పైగా పెంచాం. గతంలో నిర్లక్ష్యానికి గురైన మూసీ నదిని శుభ్రం చేసి పునర్వైభవం తీసుకొస్తున్నాం. గత 10 ఏళ్లలో ఆక్రమణలకు గురై, ధ్వంసం చేసిన మా సరస్సులు, నాలాలు విలువైన నీటి వనరులను కూడా మేము పరిరక్షిస్తున్నాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక్క అంగుళం సరస్సు కూడా ఆక్రమణకు గురికాలేదు. అలాగే మేము ఫ్యూచర్ సిటీని రూపొందిస్తున్నాం. మాస్టర్ప్లాన్ ఖరారు చేయబడుతోంది. మేము యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ, స్పోర్ట్స్ యూనివర్శిటీ, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల కోసం బాల్ రోలింగ్ను సెట్ చేశాం. గత 11 నెలల్లో మేము తెలంగాణలో చీకట్లను పారద్రోలి వెలుగులను నింపాం అని రేవంత్ రెడ్డి ఎక్స్లో పోస్టు చేశారు

## సాగర్ టు శ్రీశైలం లాంచి విహారయాత్ర ప్రారంభం



నాగార్జునసాగర్, మేజర్ న్యూస్: అంతర్జాతీయ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ నుంచి శ్రీశైలం వరకు కృష్ణానదిలో లాంచి విహారయాత్రను శనివారం నాడు నందికొండ మున్సిపాలిటీ చైర్ పర్సన్ తిరుమల కొండ అన్నపూర్ణ జండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఉదయం ప్రారంభమైన లాంచి సాయంత్రం 5:30 కల్లా శ్రీశైలం చేరుకోనున్నట్లు టూరిజం అధికారులు పేర్కొన్నారు. సాయంత్రం శ్రీశైలం చేరుకున్న లాంచి పర్యాటకులు రాత్రి శ్రీశైలంలోనే బస చేసి ఉదయం శ్రీశైలం దేవస్థానాన్ని సందర్శించి అనంతరం అల్పాహార కార్యక్రమం తర్వాత లాంచి తిరిగి నాగార్జునసాగర్ బయలుదేరుతుంది. మార్గమధ్యంలో మధ్యాహ్న భోజన కార్యక్రమం ఉంటుందని స్థానిక లాంచింగ్ స్టేషన్ మేనేజర్ హరి నాయక్ తెలిపారు. సుమారు 100 మంది టూరిస్టులు ఫాల్గుణ లాంచ్ లో సురక్షితంగా రాకపోకలు చేయవచ్చునని, టూరిజం అధికారులు తెలిపారు.

## తిరుమల ఏమైనా మీ జాగీరా...

### ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి; టీటీడీ బోర్డు చైర్మన్ గా బీఆర్ నాయుడు బాధ్యతలు చేపట్టక ముందే ఆయన చేసిన వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా సృష్టిస్తున్నాయి. తిరుమల లో విధులు నిర్వర్తిస్తున్న అన్యమతస్తులను వీఆర్ఎస్ ఇచ్చి పంపుతామని, ఇతర శాఖల్లో సర్దుబాటు చేసేలా చర్యలు తీసుకుంటామని ఇటీవల ఆయన కామెంట్ చేశారు. ఈ క్రమంలోనే బీఆర్ నాయుడు చేసిన వ్యాఖ్యలపై ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ తీవ్ర స్థాయిలో స్పందించారు. ఈ సందర్భంగా ఆయన ఓ జాతీయ మీడియాతో మాట్లాడుతూ.. టీటీడీ బోర్డు లోని 24 మంది సభ్యుల్లో అందరూ హిందువులే ఉండాలని, అదేవిధంగా ఆలయంలో పనిచేసే వాళ్లలో అన్యమతస్తులు ఉండకూడదంటూ టీటీడీ బోర్డు చైర్మన్ స్టేట్మెంట్ ఇచ్చారని ఫైర్ అయ్యారు. బీఆర్ నాయుడు వ్యాఖ్యలను తాము పూర్తిగా వ్యతిరేకమని, తిరుమల ఆయన జాగీరు కాదని ఫైర్ అయ్యారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ వక్ఫ్ బోర్డు, వక్ఫ్ కౌన్సిల్ లో ముస్లిమేతరులకు చోటు కల్పిస్తూ బిల్లు రూపొందించిందని గుర్తు చేశారు. అసలు హిందువులకు సంబంధం లేని వక్ఫ్ బిల్లులో ఈ నిబంధన ఎందుకు తెస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు. టీటీడీ లో పని చేసేందుకు అన్యమతస్తులను ఎలా అయితే నిరాకరిస్తున్నారో వక్ఫ్ బోర్డు, వక్ఫ్ కౌన్సిల్ బిల్లు విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అలాగే వ్యవహరించాలని ఆయన కామెంట్ చేశారు. దేశంలో హిందువులకు ఒక న్యాయం.. ముస్లింలకు ఓ న్యాయమా అని అసదుద్దీన్ ఒవైసీ కౌంటర్ ఇచ్చారు.

## రాష్ట్ర వ్యాప్తంగా నవంబర్ 2 నుండి డిసెంబర్ 1 వరకు
# కార్తీకమాస దీపోత్సవ వేడుకల నిర్వహణ

- భక్తులకు ఉచితంగా పసుపు కుంకుమ పంపిణి
- ప్రధాన ఆలయాల్లో జాకెట్ పీసులు పంపిణీ
- ప్రతిరోజు సాయంత్రం వేళల్లో సంస్కృతిక కార్యక్రమాలు
- దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కార్తీక మాసంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరివేసేలా దేవాదాయ శాఖ నేటి నుండి 'సామూహిక కార్తీకమాస దీపోత్సవ వేడుకలు' వైభవోపేతంగా నిర్వహిస్తున్నదని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ ప్రకటించారు. 2 నవంబర్ 2024 నుండి 1 డిసంబర్ 2024 వరకు ఈ వేడుకలను నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. ఇందుకు సంబంధించి దేవాదాయ శాఖ పరిధిలోని అన్ని దేవాలయాల్లో కార్తీకమాస దీపోత్సవ వేడుకలను కన్నులపండువగా నిర్వహించేలా కార్యనిర్వహణాధికారులు, అసిస్టెంట్ కమిషనర్లకు మంత్రి సురేఖ ఆదేశాలు జారీ చేశారు. ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు అన్ని దేవాలయాల్లో కార్తీక దీపోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు మంత్రి సురేఖ తెలిపారు. సామూహిక కార్తీక దీపోత్సవంలో పాల్గొనే భక్తులకు రెండు మట్టి ప్రమిదలు, నూనె, వత్తులు ఉచితంగా అందించనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ఈ దిశగా చర్యలు చేపట్టాలని మంత్రి సురేఖ ఈవోలను నిర్దేశించారు. కార్తీక మాస దీపోత్సవ వేడుకలకు హాజరయ్యే మహిళా భక్తులకు ఉచితంగా పసువు కుంకుమ అందిస్తారు.

ప్రధాన దేవాలయాల్లో మహిళా భక్తులకు బ్లౌజ్ పీస్ ల అందజేత. ప్రతిరోజు సాయంత్రం సామూహిక దీపోత్సవ సమయంలో ప్రత్యేక ప్రసాద పంపిణీ. సంబంధిత దేవాలయానికి చెందిన నిధులు, దాతల సహకారం ద్వారా ఇతర కార్యక్రమాల నిర్వహణ. ప్రతిరోజు సాయంత్రం స్థానిక కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ.

కార్తీక సోమవారాలు, కార్తీక పౌర్ణమి రోజులను పురస్కరించుకుని మొత్తంగా కార్తీక మాసంలో ఐదు రోజులపాటు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు. స్థానిక కళాకారులతో పాటు, రాష్ట్ర, రాష్ట్రేతర ప్రముఖ కళాకారులతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తారు. ప్రవచనాలు, భజనలు, కీర్తనలు, భక్తి పాటలు, శాస్త్రీయ సంగీతం, శాస్త్రీయ నృత్యాలు, బుర్రకథ, హరికథ తదితర కార్యక్రమాలను దేవాదాయ శాఖ చేపడుతుందని తెలిపారు.

## టీటీడీ సభ్యుల్ని సత్కరించిన ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్తి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్గా నియమితులైన జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు బొంగునూరి మహేందర్ రెడ్డి ని సత్కరించారు. జనసేన పార్టీ వ్యవస్థాపక సభ్యురాలు అనుగోలు రంగ నివాసమునకు వెళ్లి వారిని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో ఉందని అధికారంలో భాగంగా జనసేన పార్టీకి చెందిన బొంగునూరి మాధవరెడ్డి ఈ అవకాశం కల్పించడం అభినందనీయమన్నారు. కార్యక్రమములో జనసేన పార్టీ నాయకులు పాల్గొని ఇరువురికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కేసీఆర్‌కు బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే..
# సమగ్ర కుటుంబ సర్వే రిపోర్ట్ ఎందుకు బయటపెట్టలేదు..?

### పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సూటి ప్రశ్న..




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కేసీఆర్ కు బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే..సమగ్ర కుటుంబ సర్వే రిపోర్ట్ ఎందుకు బయటపెట్టలేదు ..?అని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. ఏ నిష్పత్తిలో జనాభా ఉంటే ఆ నిష్పత్తి ప్రకారం సంపద పంపిణీ జరగాలని సూచించారు. శనివారం హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ,దేశంలో కుల గణన జరగాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కుల గణన మీద అన్ని జిల్లాలలో సమావేశం జరుగుతుంది. మేధావులు, విద్యార్థి నాయకులు,కుల సంఘాల నాయకులతో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని సీఎం, నేను భావించాం అని వెల్లడించారు. ఈ నెల 5న సాయంత్రం నాలుగు గంటలకు బోయిన్ పల్లి గాంధీ ఐడియాలజీ సెంటర్ లో పీసీసీ ఆధ్వర్యంలో కుల గణన మీద జరిగే సలహాల సేకరణ లో రాహుల్ గాంధీ, ఖర్గే పాల్గొంటారని తెలిపారు. కుల సర్వే పై సూచనలు,సలహాలు స్వీకరిస్తాం. పీసీసీ కోరుకునేది ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కుటుంబ సర్వే లో భాగం కావాలి. కుల గణన తో పాటు అభివృద్ధి, సంక్షేమం పథకాలు ప్రజలకు అవగాహన కల్పించేందుకు కనెక్టింగ్ సెంటర్ ఉపయోగపడుతుందని, ప్రజలకు మేలు చేయాలనే మా లక్ష్యం, అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ, మహేశ్వర్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రి ,కాంగ్రెస్ ప్రభుత్వం సజావుగా సాగుతుంది, మహేశ్వర్ రెడ్డి నాకు మంచి మిత్రుడు, ఆయనకు బీజేపీ లో దక్కుతున్న గౌరవం వల్ల బాధ అవుతుందని ఎద్దేవా చేశారు. బీజేపీ లో ఆయనకే కుర్చీ లేదు, కాంగ్రెస్ లో ఉన్న ప్రజాస్వామ్యం..స్వేచ్ఛ వేరే పార్టీ లో ఉండదు అన్నారు. ప్రధాని మోడీ ఇస్తానన్న సంక్షేమ పథకాలు..ఉద్యోగాలు ఏవి..? అని ప్రశ్నించారు.సంక్షేమం అంటే కాంగ్రెస్ పార్టీ పేటెంట్, పీసీసీ తరువున అన్ని పార్టీలను పిలిచి ఆల్ పార్టీ మీటింగ్ నిర్వహించి సలహాలు తీసుకుంటాం, కుల గణన నిష్పక్షపాతంగా..సజావు గా జరగాలి,కుల గణన సర్వే ఎక్కడ బ్రేక్ లేకుండా జరగాలి అనేదే ప్రభుత్వం ఆలోచన అని పేర్కొన్నారు.

## టీటీడీ చైర్మన్, సభ్యులను అభినందించిన
# టిడిపి నేత వేజెండ్ల కిషోర్ బాబు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి నూతన చైర్మన్ గా నియమితులైన బిఆర్ నాయుడును తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు వేజండ్ల కిషోర్ బాబు అభినందించారు. అదేవిధంగా నూతన పాలకమండలిలో సభ్యులుగా నియమితులైన నన్నూరి నర్సిరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన పాలకమండలిలో సభ్యులుగా నియమితులైన ఆంధ్రప్రదేశ్ ఎస్సీ సెల్ అధ్యక్షులు, మడకశిఖర శాసనసభ్యులు ఎం.ఎస్ రాజు హైదరాబాద్ వచ్చిన సందర్భంగా వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. కార్యక్రమంలో మెడక కోటేశ్వరరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షున్ని సత్కరించిన తూము వినయ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి:తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ చైర్మన్ (ఓ బి సి) తూము వినయ్ కుమార్ అభినందించారు. ఏఐసిసి నేత రాహుల్ గాంధీ సూచన మేరకు కాంగ్రెస్ అధిష్టానం తెలంగాణ రాష్ట్రంలో బీసీ గణన చేపడుతున్న నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా తూము వినయ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల హామీతో అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు.

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ఉన్న బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ముందుకు తీసుకెళుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ గణన చేపడితే చరిత్రలో నిన్న లేని విధంగా రాష్ట్రంలో రాజకీయ మార్పుతో పాటు బీసీలలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు.



## బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో
# ప్రోటోకాల్ పాటించలేదు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రోటోకాల్ పాటించలేదని, ప్రారంభోత్సవాలు లేవని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. చాలా రోజులకు ప్రోటోకాల్ కనబడిందని చెప్పారు. కాంట్రాక్టర్లను బెదిరించడం, కమీషన్లు దండుకోవడం గతంలో జరిగాయని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారుల మీద ఒత్తిడి తెచ్చిందని..పేరు ప్రఖ్యాతుల కోసం ప్రయత్నం చేసిందని అన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు, ఆ తర్వాత అభివృద్ధి మీద దృష్టి పెట్టాలని బండి సంజయ్ అన్నారు.

# జన్వాడ ఫామ్‌హౌస్ కేసులో కీలక పరిణామం..




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కొద్దిరోజులుగా తెలంగాణ రాష్ట్రంలో జన్వాడ పార్టీ ప్రకంపనలు సృష్టిస్తోంది. రాజ్ పాకాలకు చెందిన ఇంట్లో జరిగిన పార్టీపై అటు మోకిలా పోలీసులు, ఇటు ఎక్సైజ్ పోలీసులు దూకుడు పెంచారు. ఇప్పటికే ఈ కేసులో పోలీసుల ముందు రాజ్ పాకాల హాజరయ్యాడు. అయితే కేసు నమోదై ఐదు రోజులు గడుస్తున్నా, ఇప్పటికీ విజయ్ మద్దూరి సెల్ఫోన్ మాత్రం లభ్యం కాలేదు. అతడి సెల్ఫోన్ కోసం పోలీసులు అనేక రకాలుగా ప్రయత్నిస్తున్నారు. అయితే ఈ కేసులో తాజాగా శుక్రవారం రోజు ఎక్సైజ్ పోలీసుల ముందు విచారణకు రాజ్ పాకాల తోపాటు నాగేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఇప్పటివరకు విజయ్ మద్దూరి కేవలం ఒకసారి మాత్రమే మోకిలా పోలీసుల ముందు హాజరయ్యాడు. అయితే ఈ మొత్తం పార్టీలో విజయ్ మద్దూరికి మాత్రమే డ్రగ్ పాజిటివ్ వచ్చింది. దీంతో అసలు విజయ్ మద్దూరి డ్రగ్స్ ఎక్కడ తీసుకున్నాడు అనే విషయంపై పోలీసులు వివరాలు రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందుకోసం విజయ్ మద్దూరి సెల్ఫోన్ను కీలక ఆధారంగా పోలీసులు భావిస్తున్నారు.

కానీ విజయ్ మద్దూరి పోలీసులనే తప్పుదోవ పట్టించి తన మొబైల్ ఫోన్ కి బదులు మరొకరి సెల్ఫోన్ను పోలీసులకు సబ్మిట్ చేశాడు. దీంతో అసలు విజయ్ మద్దూరికి డ్రగ్స్ ఎలా వచ్చింది అనే విషయంపై ఇప్పటికి ఇంకా క్లారిటీ రాలేదు. అతడికి డ్రగ్స్ సరఫరా చేసిన డ్రగ్ పెడ్లరు ఎవరు అనే దానిపై సస్పెన్స్ కొనసాగుతుంది. విజయ్ మద్దూరి సెల్ఫోన్ చుట్టూనే కేసు మొత్తం తిరుగుతుంది. పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో మాత్రం తనకు రాజ్ పాకాలనే డ్రగ్స్ ఇచ్చాడు అని పోలీసులు ఎస్ఐఆర్ కాపీలో సైతం పేర్కొన్నారు. అదే రోజు సాయంత్రం విజయ్ మద్దూరి సెల్ఫీ వీడియో విడుదల చేశాడు. తను అలాంటి స్టేట్మెంట్ ఇవ్వలేదని పేర్కొన్నాడు.

దీంతో అసలు విజయ్ మద్దూరికి డ్రగ్స్ ఎలా వచ్చాయి అనే వ్యవహారంపై ఇప్పటికి సస్పెన్స్ వీడలేదు.

విజయ్ మద్దూరి సెల్ఫోన్ పోలీసుల చేతికి వస్తేనే అసలు నిజాలు బయటపడే అవకాశం ఉంది. ఒకవేళ పార్టీలో డ్రగ్స్ తీసుకోలేదు అనుకుంటే మరి విజయ్ మద్దూరికి డ్రగ్ పాజిటివ్ ఎలా వచ్చింది. పార్టీకి వచ్చే ముందే డ్రగ్స్ తీసుకున్నాడా లేదా ఆ పార్టీలోనే ఎవరికి తెలియకుండా డ్రగ్స్ కన్స్యూమ్ చేశాడా అనేది పోలీసుల విచారణలో బయటపడాల్సి ఉంది. మరోవైపు అతడికి డ్రగ్స్ ఎవరు ఇచ్చారు అనే దానిపైనా పోలీసులు అనేక కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

## కాంగ్రెస్ కమీషన్ల సంస్కృతిని కొనసాగిస్తోంది..

### బీజేపీ ఎంపీ అరవింద్ సంచలన వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేసీఆర్ దుర్మార్గపు పాలననే కాంగ్రెస్ కొనసాగిస్తోందని బీజేపీ ఎంపీ అరవింద్ విమర్శలు చేశారు. ఇవాళ(శనివారం) జగిత్యాలలో అరవింద్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ...బిల్లుల విడుదలకు 7 శాతం కమిషన్ తీసుకుంటున్నారని ఆరోపించారు. కేసీఆర్ చేసిన దరిద్రాన్ని కాంగ్రెస్ ఇంకా దరిద్రం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ వచ్చి ఏడాది అయినా ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. పాదయాత్ర చేస్తే.. జనంతో కేటీఆర్ తన్నులు తింటారని ఎద్దేవా చేశారు. రాష్ట్రాన్ని మాజీ మంత్రి కేటీఆర్ దిగజార్చారని మండిపడ్డారు.పదేళ్లు కళ్లు నెత్తికి ఎక్కి పాలించారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకు ప్రత్యామ్నాయం బీజేపీనే అని అరవింద్ పేర్కొన్నారు.

# సేఫ్ సిటీ ప్రాజెక్ట్ స్టేటస్‌ను సమీక్షించిన డిజిపి జితేందర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్ర పోలీస్ శాఖలో అమలు చేస్తున్న సేఫ్ సిటీ ప్రాజెక్టు స్టేటస్‌ను డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ శనివారం నాడు సమీక్షించారు. సిఐడి డిజిపి శిఖా గోయల్ , శాంతి భద్రతల అడిషనల్ డిజిపి మహేష్ ఎం భగవత్, పోలీస్ కమిషనర్లు అవినాష్ మహంతి, శ్రీ సుధీర్ బాబు తదితరులు హాజరైన సమీక్షా సమావేశంలో డిజిపి సేఫ్ సిటీ ప్రాజెక్ట్ ప్రస్తుత పరిస్థితులపై రివ్యూ చేశారు. ప్రాజెక్టు లో భాగంగా ఏర్పాటు చేసిన ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లు, భరోసా కేంద్రాలు, సీసీటీవీ కెమెరాలు, ఫోరెన్సిక్ ల్యాబ్స్ పెలికాన్ సిగ్నల్స్ తదితర ఏర్పాట్ల పనితీరు గురించి సంబంధిత అధికారులతో చర్చించారు.

సెంటర్ ఫర్ డెవలప్మెంట్ అండ్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ (సి డి ఈ డబ్ల్యు) సెంటర్ లలో అదనంగా మరో మూడింటిని మంజూరు చేయాలని సూత్రప్రాయంగా అంగీకరించారు. రాచకొండ పరిధిలోని చౌటుప్పల్ , భువనగిరి, సైబరాబాద్ పరిధిలోని కూకట్ పల్లి లలో ఆయా కేంద్రాలను ప్రారంభించాలని నిర్ణయించారు.

నాంపల్లి ప్రాంతంలోని ఫోరెన్సిక్ సైన్స్ లాబరేటరీ కేంద్రాన్ని, జెహ్రా నగర్ లోని సి డి ఇ డబ్ల్యు కేంద్రాన్ని పూర్తి చేయాలని పోలీస్ హౌసింగ్ అధికారులను డిజిపి ఆదేశించారు. సేఫ్ సిటీ ప్రాజెక్ట్ నోడల్ అధికారి తరఫున డిసిపి శ్రీమతి డి. కవిత ప్రాజెక్ట్ పరిస్థితిని వివరించారు. డిసిపిలు శ్రీమతి ఉషా విశ్వనాథ్, శ్రీమతి కే స్నాఎజన, శ్రీమతి డి సాయి, జిహెచ్ఎంసి డి ఈ మతి మమత, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి అఖిలేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.

ఝార్ఖండ్‌లో తెలంగాణ డిప్యూటీ సీఎం..

## ఎన్నికల్లో విజయమే టార్గెట్‌గా బిజీ బిజీ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండడంతో కాంగ్రెస్ పార్టీ స్పీడ్ పెంచింది. ఈ క్రమంలోనే ఆయా రాష్ట్రాల్లో తమ స్టార్ క్యాంపెయినర్లను రంగంలోకి దించింది. తాజాగా ఝార్ఖండ్ స్టార్ క్యాంపెయినర్గా ఎంపికైన తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఝార్ఖండ్లోని రాంఘర్ నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలోనే శనివారం చిత్తార్పూర్ బ్లాక్ పర్యటనలో భాగంగా బిజీ బిజీగా గడిపారు. నియోజగవకర్గ స్థాయిలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. క్రమం తప్పకుండా ఇంటింటి ప్రచారం చేయాలని, బూత్ లెవల్ మీటింగ్స్ ఏర్పాటు చేయాలని, సోషల్ మీడియా ప్రచారంపై స్పెషల్ ఫోకస్ పెట్టాలని కార్యకర్తలకు సూచించారు. ఎలాగైనా ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి కాంగ్రెస్ జెండా పాతాలని పిలుపునిచ్చారు. అందుకోసం రాంఘర్ అసెంబ్లీ నియోకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన మమతా దేవి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో అనేకమంది స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీల గౌరవాన్ని పెంచాలి

● దిశానిర్దేశం చేసిన ముఖ్యమంత్రి ● సీఎం రేవంత్ రెడ్డితో వైస్ ఛాన్సలర్ల భేటీ
● వ్యవస్థల పునరుద్ధరణ కు ఏం చేయాలో అధ్యయనం చేయాలి ● సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధి : సీఎం రేవంత్ రెడ్డి తో అన్ని యూనివర్సిటీల నూతన వైస్ ఛాన్సలర్లు, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలక్రిష్ణా రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్లకి ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. యూనివర్సిటీ లపైన నమ్మకం కల్గించేలా పని చేయాలని, కొంత కాలం గా యూనివర్సిటీ పైన నమ్మకం తగ్గుతోందన్నారు సీఎం రేవంత్. యూనివర్సిటీ ల గౌరవాన్ని పెంచాలని ఆయన కోరారు. యూనివర్సిటీ ల్లో వ్యవస్థ లు దెబ్బతిన్నాయని, వ్యవస్థల పునరుద్ధరణ కు ఏం చేయాలో అధ్యయనం చేయాలన్నారు సీఎం రేవంత్ రెడ్డి. యూనివర్సిటీ ప్రస్తుత పరిస్థితి పైన సమగ్ర అధ్యయనం చేసి చర్యలు మొదలు పెట్టాలని, అవసరమైతే కన్సల్టెన్సీ లను ఏర్పాటు చేసుకొని నివేదిక తయారు చేసుకోవాలన్నారు. వైస్ ఛాన్సలర్లకి ఎవరి ప్రభావితం తో పోస్ట్ లు ఇవ్వలేదని, మెరిట్,సామాజిక సమీకరణాల ఆధారంగా వైస్ ఛాన్సలర్లను ఎంపిక చేశామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. బాగా పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని, తప్పు జరిగితే ఆశ్చర్యకరమైన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందన్నారు సీఎం రేవంత్. మంచి పని చేయడానికి వైస్ ఛాన్సలర్ల కి స్వేచ్ఛ ఉంటుంది.

ప్రభుత్వ సహకారం ఉంటుందని, యూనివర్సిటీ లను 100 శాతం ప్రక్షాళన చేయాలన్నారు సీఎం రేవంత్ రెడ్డి. గతంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ల ను విద్యార్థులు యేళ్ల తరబడి గుర్తు పెట్టుకునేవాళ్లు..ఇప్పుడు ఆ పరిస్థితి లేదని, యూనివర్సిటీ ల్లో డ్రగ్స్, గంజాయి విక్రయాల పైన దృష్టి సారించాలన్నారు. విద్యార్థులను గమనించి కౌన్సెలింగ్ ఇవ్వాలని ఆయన సూచించారు.

రేవంత్ సర్కార్

# మరో శుభవార్త

ఇక నుంచి ప్రతి జిల్లాకో మార్కెట్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలకు రేవంత్ రెడ్డి సర్కార్ శుభవార్త వినిపించింది. ఈ మేరకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కీలక ప్రకట చేశారు. ఆధునిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రయోగాత్మకంగా ప్రతి జిల్లాకు ఒక మోడల్ మార్కెట్ ఏర్పాటు చేయబోతున్నామని మంత్రి తుమ్మల ప్రకటించారు. అందుకోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. మోడల్ మార్కెట్ల ఏర్పాట్లతో అటు రైతులతో పాటు ప్రజలకు కూడా లబ్ధి చేకూరుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు.

కార్తిక మాసంలో శైవక్షేత్రాలకు

# ప్రత్యేక బస్సులు

టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్



హైదరాబాద్: కార్తిక మాసంలో ప్రసిద్ధ శైవక్షేత్రాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. శ్రీశైలం, వేములవాడ, ధర్మపురి, కీసరగుట్ట తదితర దేవాలయాలకు హైదరాబాద్ నుంచి స్పెషల్ బస్సులను నడుపుతున్నామని పేర్కొన్నారు. ఆర్టీసీ పనితీరు, కార్తికమాసం ఛాలెంజ్, శబరిమల ఆపరేషన్స్, మహాలక్ష్మి పథకం (మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం) తదితర అంశాలపై హైదరాబాద్ బస్భవన్ నుంచి ఉన్నతాధికారులతో ఆయన దృశ్య మాధ్యమ సమీక్ష నిర్వహించారు. ఆర్టీసీకి కార్తిక మాసం, శబరిమల ఆపరేషన్స్ ఎంతో కీలకమని, భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆది, సోమవారాలు శైవక్షేత్రాలకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, అందుకు అనుగుణంగా ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

ఈ నెల 15న కార్తిక పౌర్ణమి నేపథ్యంలో తమిళనాడులోని అరుణాచలం వెళ్లే భక్తులకు ప్రత్యేక ప్యాకేజీ అందిస్తున్నామని సజ్జనార్ తెలిపారు. ఏపీలోని పంచారామ క్షేత్రాలకు ప్రతి సోమవారం ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు చెప్పారు. ఈ ప్రత్యేక బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ను . వెబ్సైట్లో చేసుకోవాలని సూచించారు. మరిన్నీ వివరాలకు ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033 సంప్రదించాలన్నారు. బస్ ఆన్ కాంట్రాక్ట్ (బీవోసీ) ఛార్జీలు తగ్గించినట్లు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. అద్దె ప్రాతిపదికన తీసుకునే ఆర్టీసీ బస్సు ఛార్జీలను తగ్గించినట్లు పేర్కొన్నారు. పల్లె వెలుగు బస్సుకు కిలోమీటర్కు రూ.11, ఎక్స్ప్రెస్ రూ.7, డిలక్స్ రూ.8 , సూపర్ లగ్జరీకి రూ.6, రాజధానికి రూ.7 వరకు తగ్గించినట్లు చెప్పారు.

# నవంబర్ 6 నుంచి ఒంటి పూట బడులు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో పిల్లలకు గుడ్ న్యూస్. 2024, నవంబర్ 6వ తేదీ నుంచి మూడు వారాల పాటు ప్రభుత్వ పాఠశాలలకు ఒంటి పూట బడులు నిర్వహించనున్నారు. ఎండాకాలం కాదు కదా...ఇప్పుడు హాఫ్ డే ఏంటీ అని డౌట్ రావొచ్చు.. దీనికి కారణం లేకపోలేదు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కుల గణన సమగ్ర సర్వే నిర్వహిస్తున్నారు అధికారులు. ఈ కారణంగానే నవంబర్ 6వ తేదీ నుంచి మూడు వారాలు మధ్యాహ్నం వరకే స్కూల్స్ నిర్వహించనున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుల గణన ఇంటింటి సమగ్ర సర్వేకు సర్వం సిద్ధమైంది. ఈ నెల 6 నుంచి ప్రారంభం కానున్న సామాజిక, విద్య, ఆర్థిక, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో 80 వేల మంది సేవలను వినియోగించుకోవాలని సర్కారు నిర్ణయించింది. ఇందులో ప్రధానంగా స్కూల్ ఎడ్యుకేషన్ పరిధిలోని ప్రైమరీ స్కూల్ టీచర్లు, హెడ్మాస్టర్లు ఉండబోతున్నారు. సర్వేలో పాల్గొనే ఎన్యుమరేటర్లలో దాదావు సగం, అంటే 40వేల మంది టీచర్లే. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ఉత్తర్వులు జారీచేశారు. ఈ నెల 6 నుంచి మూడు వారాల పాటు కుల గణన సమగ్ర సర్వే నిర్వహించనున్నారు. ఈ సర్వేలో విద్యా శాఖ పరిధిలోని ప్రైమరీ స్కూల్ టీచర్లతో పాటు ఎంఆర్సీ సిబ్బంది, ఎయిడెడ్ నాన్ టీచింగ్ సిబ్బంది సేవలను వినిగియోచుకోనున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మొత్తం 80వేల మందిలో మెజార్టీగా టీచర్ల సేవలను వినియోగించుకుంటామని, వారితోపాటు తహసీల్దార్, ఎండీఓ, ఎంపీఓ సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్ వాడీ వర్కర్ల సేవలను వినియోగించుకుంటామని తెలిపారు. స్కూళ్లలో బోధనకు ఇబ్బంది కలగకుండా ముసాయిదా రూపొందించామని పేర్కొన్నారు. ఇంటింటి సర్వే నిర్వహణ కోసం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ముందుగానే టీచర్ల సంఘాలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సర్వేకు సంపూర్ణ మద్దతిస్తామని, తాము పాల్గొంటామని టీచర్ల సంఘాలు ప్రకటించాయి. అందుకు తగ్గట్టుగా టీచర్ల సేవలను వినియోగించుకునేలా ప్లాన్ రూపొందించారు.

మధ్యాహ్నం వరకే స్కూళ్లు



ఇంటింటి సర్వేలో ప్రైమరీ స్కూళ్ల టీచర్లు పాల్గొననుం డడంతో అందుకు తగ్గట్టుగా స్కూల్ టైమింగ్స్ను మార్చారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మాత్రమే స్కూళ్లు కొనసాగనున్నాయి. పిల్లలకు మధ్యాహ్న భోజనం అందించి ఇంటికి పంపించనున్నారు. ఆ తర్వాత ఎంపిక చేయబడిన టీచర్లు సర్వేకు వెళ్తారు. అయితే, యూపీఎస్, హైస్కూళ్లలో పనిచేస్తున్న ఎస్జీటీలను ఈ సర్వే నుంచి మినహాయించారు.

సర్వేలో 36,559 మంది ఎస్జీటీలు

ప్రస్తుతం నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేలో మొత్తం 36,559 మంది ఎస్జీటీలు, 3,414 మంది ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్లు పాల్గొననున్నారు. దీంతో పాటు 6,256 మంది ఎంఆర్సీ సిబ్బంది, 2 వేల మంది సర్కా రు, జెడ్పీ/ఎంపీపీ స్కూళ్లలోని సిబ్బంది, ఎయిడెడ్ స్కూళ్లలోని మినిస్టీరియల్ సిబ్బందిని వినియోగించుకుంటామని అధికారులు ప్రకటించారు.

తెలంగాణలో

# సర్పంచ్ ఎన్నికలు..



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో త్వరలో మరో ఎన్నికలు జరగబోతున్నాయి. అవే సర్పంచ్ ఎన్నికలు. పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2024, డిసెంబర్ నెలలోనే సర్పంచ్ ఎన్నికలకు ముహూర్తం ఫిక్స్ చేసినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసులరెడ్డి స్పష్టం చేశారు. 2025 జనవరి నెలలో గ్రామాలకు కొత్త సర్పంచ్ లు వస్తారని మీడియా చిట్ చాట్ లో వెల్లడించారాయన. 2024, ఫిబ్రవరి నెలతోనే సర్పంచ్ ల పదవీ కాలం ముగిసింది. ప్రభుత్వం ఇంచార్జీల పాలన నడుస్తుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జరుగుతున్న తొలి సర్పంచ్ ఎన్నికలు ఇవే కావటం విశేషం. దీంతో ఈ ఎన్నికలు ఆసక్తిగా మారాయి. సర్పంచ్ ఎన్నికలకు ఇప్పటికే గ్రౌండ్ ప్రిపేర్ చేసుకున్న అధికార కాంగ్రెస్ పార్టీ భారీ సంఖ్యలో తన అనుకూల వ్యక్తులను గెలిపించుకునే వ్యూహంలో ఉంది.

# ఆస్ట్రేలియా టూర్‌లో స్పీకర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి:ఆస్ట్రేలియా లోని సిడ్నీ లో జరిగే 67వ కామన్వెల్త్ పార్లమెంట్ కాన్ఫరెన్స్‌లో పాల్గొనడానికి శనివారం నుండి అధికారిక విదేశీ పర్యటనకు వెళ్తున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి బృందం. తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ , శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ లెజిస్లేచర్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యుల బృందం శనివారం సాయంత్రం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి సిడ్నీ కి బయలుదేరుతారు. సిపిసి

అనంతరం స్టడీ టూర్ లో భాగంగా న్యూజిలాండ్, జపాన్, దక్షిణ కొరియా దేశాలలో పర్యటిస్తారు. అనంతరం నవంబర్ 17, 2024 న పర్యటన ముగించుకుని హైదరాబాద్ కు తిరిగి వస్తారు.

# బీసీ కుల గణనలో కాంగ్రెస్ నేతలు పాల్గొనాలి



మంత్రి పొన్నం ప్రభాకర్,రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కుల గణన పై సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై శనివారం రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలో డిసిసి కార్యాలయాల్లో జరుగుతున్న సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలి. మన నాయకుడు రాహుల్ గాంధీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కుల గణన ను తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 6 వ తేది నుండి చేపడుతుంది. కుల గణన పార్టీ నేతలంతా అధికారులకు సహకరిస్తూ భాగస్వామ్యం కావాలి అందుకోసం ఈరోజు అన్ని జిల్లాల్లో జరుగుతున్న డిసిసి సమావేశాల్లో పార్టీ నేతలంతా మమేకం కావాలని విజ్ఞప్తి చేస్తున్న సమావేశంలో కుల గణన పై చర్చించిన అంశాలను బూత్ లెవెల్ లో కాంగ్రెస్ పార్టీ క్యాడర్ లో ఉత్సాహాన్ని నింపాలి. కరీంనగర్ డిసిసి కార్యాలయంలో నాతో పాటు ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ , మేడిపల్లి సత్యం లు పాల్గొంటారు. ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సమగ్ర కుల గణన పై ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. ప్రభుత్వం క్యాబినెట్ లో తీసుకున్న నిర్ణయం మేరకు నవంబర్ 30 లోగా కుల గణన పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు.

బీసీల హక్కుల కోసం

# రాజీలేని పోరాటం చేస్తాం

● పల్లె పల్లెలో బీసీ ఉద్యమాన్ని నిర్మాణం చేస్తాం ● బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గ్రామ గ్రామాన బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని, రానున్న రోజుల్లో బీసీల హక్కుల కోసం రాజీలేని మహా పోరాటానికి సిద్ధం అవుతున్నమని బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అన్నారు, ఈ రోజు ధర్మారం మండలంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు మాట్లాడుతూ దేశ జనాభాలో సగ భాగానికి పైగా ఉన్న బీసీలు అన్ని రంగాల్లో వెనుకబడిఉన్నరని అట్టడుగు వర్గాల వారు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని కాబట్టి బీసీల సంక్షేమానికి, హక్కుల సాధనకు ప్రభుత్వాలు పని చేయాలని లేని పక్షంలో బీసీల పోరాటంలో తప్పక తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ ధర్మారం మండల కమిటీ నియామకం చేసిన జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్. బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ ధర్మారం మండల శాఖ ఈరోజు ఏర్పాటు చేయడం జరిగింది, మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ప్రకటించారు, అధ్యక్షులుగా మదం శ్రవణ్ కుమార్ పటేల్, ఉపాధ్యక్షులుగా గౌడ గోవింద్ పద్మశాలి, ప్రధాన కార్యదర్శిగా తుమ్మల తిరుపతి యాదవ్ ఇతర కమిటీని నియమించారు, ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ గ్రామాన బీసీలను సంఘటితం చేస్తూ మహనీయుల కలలు కన్న రాజ్య స్థాపన కోసం నిరంతరం పోరాడుతామని రాజీలేని మహా పోరాటానికి సిద్ధం అవుతున్నమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బండారి భీరయ్య, చిలకమరి శ్రీనివాస్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కుల గణన విధుల కోసం అన్ని విభాగాల సర్వీస్

# టీచర్ల సేవలను వినియోగించాలి



టిపిటిఎఫ్ అదనపు ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ హైదరాబాద్ జిల్లా నాయకత్వంలో నేడు సికింద్రాబాద్ మండలంలోని ఆదెయ్య మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గుండా ఈశ్వరయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల న్యూ నల్లగుట్ట, ఓల్డ్ నల్లగుట్ట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, కళాసిగూడ, వైఎం సి ఏ, కింగ్స్ ఉన్నత పాఠశాలలు మరియు ప్రాథమిక పాఠశాలలను సందర్శించి సమస్యలను సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ తో పాటు పాల్గొన్న రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పరిష్కారం కానీ కొన్ని సమస్యలు ప్రస్తుత ప్రభుత్వం పరిష్కరించడంలో ఉపాధ్యాయ సంఘాల కృషి ఉందని దానిలో భాగంగానే దాదావు 20 వేల మంది ఉపాధ్యాయులకు ప్రమోషన్లు లభించడం, అనంతరం బదిలీలు మరియు నూతన డీఎస్సీ 2024 నియామకాల ద్వారా 11 వేల మంది కొత్త టీచర్లు ప్రభుత్వ పాఠశాలలకు రావడాన్ని ఆహ్వానిస్తూ, ప్రభుత్వాన్ని అభినందిస్తున్నామన్నారు. అయితే ప్రభుత్వం గతంలో హామీ ఇచ్చినట్టుగా వెంటనే మరో రెండు డి ఏ లను విడుదల చేయాలని, పిఆర్సి కమిటీ నివేదిక తప్పించుకొని ఆలస్యం చేయకుండా అమలు చేయాలని, 12 నెలలకి పైబడిన ఆర్థిక బిల్లులు అన్నింటిని క్లెయిమ్ చేసిన మొత్తం సొమ్ముతో సంబంధం లేకుండా వరుస క్రమంలో చెల్లింపులు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు మరియు 2024 డీఎస్సీ ఉపాధ్యాయుల నియామకాల ప్రక్రియ పూర్తి అయినప్పటికీ నేటికీ అనేక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఇంకా ఉందని, అస్తవ్యస్తంగా డీఎస్సీ 2024లో వేకెన్సీ లను ప్రదర్శించడం ద్వారా జరిగిన పొరపాట్లను వెంటనే సవరించాలని, గతంలో బదిలీ అయినా రిలీవ్ కానీ, ఇంకా డిప్యూటేషన్ లలో కొనసాగుతున్న వారిని రిలీవ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కులగణన ప్రక్రియను చేపట్టడానికి ఉపాధ్యాయ సంఘాలు సిద్ధంగా ఉన్నామని తెలిపినప్పటికీ ప్రభుత్వం కేవలం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకే ఆ విధులను కేటాయించడాన్ని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్‌గా ఖండిస్తున్నామని, ఉపాధ్యాయుల మధ్య వైషమ్యాలను తెచ్చే విధంగా కాక రాష్ట్రవ్యాప్తంగా అన్ని యాజమాన్యాల పాఠశాలల్లోని సర్ ప్లస్ ఉపాధ్యాయులను ఈ విధుల్లోకి తీసుకొని తక్కువ కాలంలో కులగణన ప్రక్రియను పూర్తి చేసి అటు ప్రాథమిక పాఠశాలలు ఇటు ఉన్నత పాఠశాల నష్టపోకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి వెంకటేశ్వర ప్రసాద్, బి రాంబాబు మరియు సికిందరాబాద్ మండల అధ్యక్షులు జి. సురేష్, పలు పాఠశాల టీచర్లు పాల్గొన్నారు.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం, శేరిలింగంపల్లి సర్కిల్-20, ఎస్ఎల్‌పి జోన్:GHMC
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం.32/EE/CIR-20/SLPZ/GHMC/1-3/2024-25, తేది: 02-11-2024
పని వర్గీకరణ: ఇతర పనులు. అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 87.00 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం : 04-11-2024 మ॥ 1.30 గం॥లకు. బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం: 07-11-2024 మ॥ 1.30 గం॥లకు. అధికారి పేరు మరియు చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్ - 20, ఎస్ఎల్‌పి జోన్, GHMC, సెల్: 9154834248.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-20, GHMC
DIPR.RO.No.6133-PP/CL/Advt/1/2024-25 , Dt: 02-11-2024

సూర్య
హైదరాబాద్
ఆదివారం
3 నవంబర్ 2024

సంపాదకీయం
editpage@suryaa.com

కరువులు దేశాభివృద్ధికి అడ్డంకిగా నిలుస్తున్నాయి. అడవుల నిర్మూలన, కరువు, వాతావరణం ప్రతికూలతలు, మానవుని చర్యల వలన సారవంతమైన భూమి బంజరుభూమి అంటే ఏ పంటలూ పండడానికి వీలు లేకుండా ఏడారులుగా తయారవుతున్నాయి. ఏదైనా ప్రాంతంలో ఎక్కువ కాలం వర్షాలు కురవక పండవలసిన పంటలు పండకపోతే దానిని కరువు అంటారు. ఏ ప్రాంతంలోనైనా సగటు వార్షిక వర్షపాతం 25 శాతం కంటే తక్కువగా ఉంటే ఆ ప్రాంతంలో కరువు స్థితిలో ఉన్నట్లుగా భారత వాతావరణ శాఖ చెపుతుంది. సగటున భారతదేశం 118 సెం.మీ వార్షిక వర్షపాతాన్ని పొందుతుంది. సగటు స్థాయి కంటే 25 నుండి 50% మధ్య వర్షపాతం ఉంటే మితమైన కరువు, సగటు కంటే 50% ఎక్కువ వర్షపాతం తగ్గినప్పుడు తీవ్రమైన కరువు ఏర్పడుతుంది. చాలా కాలం పాటు తగినంత వర్షపాతం లేనప్పుడు వాతావరణ కరువు, నేలలో తేమ, వర్షపాతం లేనప్పుడు వ్యవసాయ కరువు, సరస్సులు, జలాశయాలు, వివిధ రిజర్వాయర్లు లేదా నిల్వలలో ఉండవలసిన నీటి మట్టం కంటే దిగువకు పడిపోయినప్పుడు,నీటి కొరత వల్ల జలకరువు, తగినంత నీటి సరఫరా లేని కారణంగా సహజ పర్యావరణ వ్యవస్థ యొక్క ఉత్పాదకత తక్కువగా ఉన్నట్లయితే పర్యావరణ కరువులు ఏర్పడతాయి. స్వాతంత్ర్యం తరువాత మనదేశం 1965 - 67, 1972 - 73, 1979- 80, 1985 - 88 సంవత్సరాలలో పెద్ద కరువులను ఎదుర్కొంది. . ఎడారికరణ కరువు

## కరువును తరమడం ఎలా ?

రెండూ ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటాయి. మనదేశంలో అల్పపీడనాలు లేకపోవడం, బలహీన రుతుపవనాలు, సగటు కంటే తక్కువ వర్షపాతం, ముందస్తు రుతుపవనాల ఉపసంహరణ లేదా ఆలస్యంగా రుతుపవనాల ప్రారంభం, రుతుపవనాలలో సుదీర్ఘ విరామాలు లాంటి వాతావరణ కారణాలు కరువుకు కారణమవుతున్నాయి. వాతావరణంలో వచ్చిన ఆకస్మిక మార్పులు, పశువులకు ఇతర జంతువులకు మేత కొరకు ఎక్కువ పచ్చికను వినియోగిం చడం, అటవీ నిర్మూలన, సహజ వృక్ష సంపదను దుర్వినియోగపరచడం, ఒకే పంటను దీర్ఘకాలికంగా పడించడం వంటివి ఎడారికరణ, కరువులుకు కారకాలుగా ఉంటుంటున్నాయి. ఐక్యరాజ్యసమితి సమాచారం మేరకు ప్రపంచ వ్యాప్తంగా 2000 సంవత్సరం నుండి కరువులు 29 శాతం పెరిగాయి. 230 కోట్ల మందికి త్రాగడానికి మంచి నీరు లేదు. ఇవే పరిస్థితులు కొనసాగితే 2040 సం. నాటికి 25 శాతం పిల్లలు నీటి కొరతను ఎదుర్కొంటారు. 2050 సం. నాటికి ప్రపంచ జనాభాలో 75 శాతం కరువుకు లోనవుతారు. ఇక మన దేశ విషయానికొస్తే వ్యవసాయం ఎక్కువగా రుతుపవనాల వర్షపాతంపై ఆధారపడి ఉంటుంది. వ్యవసాయ యోగ్యమైన భూమిలో దాదాపు మూడింట రెండు వంతులు వర్షాధారం పైనే ఆధారపడి ఉంది. మొత్తం భౌగోలిక ప్రాంతం 32.872 కోట్ల హెక్టార్లలో 29.7 శాతం అంటే సుమారు 9.785 కోట్లు హెక్టార్లవిస్తీర్ణం భూక్షీణతకు గురైంది. మొత్తం విస్తీర్ణంలో 16 శాతం, జనాభాలో 12 శాతం మంది కరువు బారిన పడుతున్నారు. మొత్తం సగటు కరువు పీడిత ప్రాంతం 10 లక్షల చదరపు కి.మీ లేదా దేశంలోని మొత్తం భూభాగంలో మూడింట ఒక వంతుగా ఉండొచ్చని నిపుణులు చెబుతున్నారు. నీతి అయోగ్ ప్రకారం ప్రతీ సంవత్సరం 1.2 కోట్ల హెక్టార్ల విస్తీర్ణం కరువు ఎడారి కారణంగా నష్టపోతున్నాయి. ఇక్కడ 2 కోట్ల టన్నుల ధాన్యం పండించవచ్చు. రాజస్థాన్ లో 2.123 కోట్ల హెక్టార్ల ఎడారి భూమి ఉండగా మహారాష్ట్ర, గుజరాత్ లో వరుసగా 1.43 కోట్ల హెక్టార్లు, 10.2 లక్షల హెక్టార్ల క్షీణించిన భూమి ఉంది. ఇస్రో స్పేస్ అప్లికేషన్ సెంటర్ నివేదిక ప్రకారం భారత్లో 90 శాతం రాష్ట్రాల్లో ఎడారీకరణ విస్తరించింది. దీంతో వ్యవసాయ రంగం కుదేలై పోతోంది. భారత్లో మొత్తం 29 రాష్ట్రాలకుగాను 26 రాష్ట్రాల్లో గత పదేళ్లలో ఎడారి ప్రాంతం బాగా పెరిగింది. రాజస్థాన్, ఢిల్లీ, గోవా, మహారాష్ట్ర, జారండ్, నాగాలాండ్, త్రిపుర, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో రోజురోజుకీ సారవంతమైన భూములు తగ్గిపోతున్నాయి. మిజోరంలో లంగ్లే ప్రాంతంలో అధికంగా నేల పెళుసుబారుతుంది. 2003 నుండి 2011 మధ్యలో అత్యధికంగా18 లక్షల హెక్టార్ల భూమి ఎందుకూ పనికిరాకుండా పోయింది. ఆంధ్రప్రదేశ్లో 14.35 శాతం, తెలంగాణలో 31.40 శాతం భూములు నిరుపయోగంగా మారాయి. ఉమ్మడి అనంతపురం జిల్లా, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అధికంగా ఎడారీకరణ జరుగుతోంది.

ఈ కరువుల వలన వృక్ష సంపద నాశనం అవుతుంది. నేలకోతకు గురవుతుంది. నేల వంధ్యత్వంకి లోనవుతుంది. నీరు కలుషితం అవుతుంది. కొన్నిరకాల జాతులు నశించి జీవవైవిధ్యం దెబ్బవుతుంది. ఈ కరువుకు సమాజంలోని బలహీన వర్గాలు ఎక్కువగా ప్రభావితం అవుతారు. పేదరికం పెరుగుతుంది. కరువు ఫలితంగా సాగు విస్తీర్ణం తగ్గి వ్యవసాయోత్పత్తి తగ్గుతుంది. ప్రజల కొనుగోలుశక్తి తగ్గుతుంది. వ్యవసాయ కార్మికులకు ఉపాధి తగ్గుతుంది. తాగునీరు, పశుగ్రాసం, ఆహార కొరత ఏర్పడుతుంది. ఇది దేశ జిడిపి మీద ప్రభావం చూపి ద్రవ్యోల్బణానికి కారణమవుతుంది. అక్కడ ప్రజలు పోషకాహార లోపానికి గురవుతారు. ప్రజలు జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలసలు పోతారు. ఆహార భద్రత సమస్యలు ఏర్పడతాయి. దేశ ఆర్థికాభివృద్ధి జరుగదు. నదులను అనుసంధానం చేయాలి. మరిన్ని రిజర్వాయర్లు, ఆనకట్టల నిర్మాణానికి రూపకల్పన జరగాలి. కరువు నిరోధక పంటలను ప్రోత్సహించాలి. అడవులను కాపాడుకోవాలి. వృక్షాలను పెంచడం, పచ్చదనం పెంపు చేయాలి. వర్షపు నీటి సంరక్షణ భాగంగా వర్షంనీరు నదులు సముద్రాలలో కలసిపోకుండా చెక్ డ్యామ్ లను నిర్మించాలి. నేల స్థిరీకరణ కోసం షెల్టర్ బెల్టలను , ఉడ్లాట్లను ఉపయోగించాలి. వుడ్లాట్ అనేది చెట్ల యొక్క చిన్న ప్రాంతం. వుడ్లాట్లు నేల కోతను నిరోధించడంలో స్థానిక వాతావరణాన్ని మెరుగుపరచడంలోను, గాలిని శుద్ధి చేయడంలో కూడా సహాయపడతాయి. భూసార పరిరక్షణ, జీవ వైవిధ్యం పెంపుతో పాటుగా వ్యవసాయ భూములలో గృహాలు, పెద్ద పెద్ద భవనాలు నిర్మాణాలు చేయకూడదు. పరిమితికి మించి వ్యవసాయ బోర్లు త్రవ్వగూడదు. అలాగే గృహాలలో మంచి నీటి బోర్లను అవసరానికి మాత్రమే వేయాలి. మన దేశంలో ఇప్పటికే కమాండ్ ఏరియా డెవలెప్మెంట్, ఇంటిగ్రేటెడ్ వాటర్ షెడ్ మేనేజ్మెంట్ ప్రోగ్రాం , జాతీయ కార్యాచరణ కార్యక్రమం లాంటివి అమలులో ఉన్నాయి.

# టిఆర్ఎస్‌కు అచ్చిరాని బిఆర్ఎస్

■ భారత రాష్ట్ర సమితి మార్పు తర్వాత అధికారం కోల్పోయిన టిఆర్ఎస్ ■ కనీసం సరిహద్దు రాష్ట్రాల్లో పోటీ చేసేందుకు విముఖత ■ కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్ ఘడ్, మహారాష్ట్ర, విదర్భాలలో పోటీకి చేయని బిఆర్ఎస్ ■ బీఆర్ఎస్‌ను టిఆర్ఎస్ ఉంచాలంటున్న కేడర్ ■ పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క స్థానం గెలుపొందని బి ఆర్ ఎస్ ■ ప్రాంతీయ పార్టీ రెండు సార్లు అధికారం ■ బిఆర్ఎస్ గా మార్చిన తర్వాత ఓటమి

విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో
9391618181

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు లక్ష్యంగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్ర సమితి భారత రాష్ట్ర సమితిగా మారిన తర్వాత అధికారం కోల్పోయింది. 2001లో తెలంగాణ రాష్ట్ర సమితిగా పార్టీ ఆవిర్భవిస్తే 2014 లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కాగా రెండుసార్లు తెలంగాణలో టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చింది. రాజకీయాల్లో ఎవరైనా, ఎన్నైనా కలలు కనొచ్చు. కానీ అవన్నీ నిజమవుతాయా? అంటే కానే కాదన్నది కేసీఆర్ చేసిన ఓ విఫల ప్రయోగం చూస్తే అర్థమవుతుంది. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా 2001 ఏప్రిల్ 27న తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించింది. 2014లో తెలంగాణ వచ్చింది. రెండుసార్లు టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు కూడా చేసింది. అయితే రెండోసారి గెలవగానే కేసీఆర్ చాలా ఊహించుకున్నారు. దేశ రాజకీయాలను మార్చేస్తాననుకున్నారు. ఎన్డీఏ, ఇండియా కూటములు కాదు.. ఫెడరల్ ఫ్రంట్ రావాలన్నారు. అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అన్నారు. మహారాష్ట్ర, ఏపీలో పోటీకి సై అన్నారు. మధ్యప్రదేశ్, ఒడిశాలోనూ పార్టీ విస్తరించాలనుకు న్నారు. నేతల్ని చేర్చుకున్నారు. ఒక్కటేమిటి ఎన్నెన్నో ఊహించుకున్నారు. ఎంతో అనుకున్నారు. ఇవన్నీ జరగాలంటే పార్టీ పేరు మార్చాలనుకున్నారు. 2022 అక్టోబర్ 5న తెలంగాణ రాష్ట్రసమితిగా ఉన్న పార్టీ పేరును భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్‌గా మార్చేశారు. అంతన్నారు, ఇంతన్నారు. ఎంతో అన్నారు. చివరికి ఎటూ కాకుండా పోయారా? బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేయాలనుకున్న రాజకీయం రివర్స్ అయిందా అంటే అవునన్న సమాధానమే వస్తోంది. ఎందుకంటే ఇప్పుడు మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతు న్నాయి. తాము అధికారంలో ఉన్నప్పుడు ఎంతో చెప్పి.. మహారాష్ట్రలో పుణ్యక్షేత్రాలు తిరిగి, కీలక నేతలను చేర్చుకుని.. అసలైన యుద్ధం వచ్చే సరికి జెండా ఎత్తేశారు. ఎందుకిలా జరిగింది? కేసీఆర్ వెనక్కు భారత రాష్ట్ర సమితిగా పేరు మార్పు కేసీఆర్ కు అస్సలు అచ్చిరాలేదు. ఎందుకంటే తెలంగాణతో పేగు బంధం తెంపేసుకున్నారని తెలంగాణ ప్రజలు మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరంగా ఓడించారు. ఇక పార్లమెంట్ ఎన్నికల్లో అయితే గుండు సున్నా సీట్లు కట్టబెట్టారు. లెక్కలన్నీ మారిపోయాయి. రాజకీయ చాణక్యం అంటే కేసీఆర్ దే అన్న ప్రచారం గులాబీ దళంలో ఉండేది. కానీ పరిస్థితులు అన్నీ ఒకేలా ఉండవు కదా.. కథ మొత్తం మారిపోయి సొంత రాష్ట్రంలోనే పార్టీ అడ్రస్ గల్లంతు అయ్యే పరిస్థితి వచ్చింది. గెలిచిన 39 మంది ఎమ్మెల్యేల్లో 10 మంది ఇప్పటికే కాంగ్రెస్ లో చేరిపోయారు. సో ఇప్పుడు కేసీఆర్ టాపిక్ ఎందుకంటే %శ% తాను ఎంతగానో ఊహించుకున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ఘట్టం కూడా ముగిసింది. అక్కడ షెడ్యూల్ వెలువడ్డా అసలు ఉలుకూ పలుకూ లేకుండా పోయింది. ఎందుకంటే మహారాష్ట్రపై గతంలో చాలా ఆశలు పెట్టుకున్నారు. కానీ అసలైన టైంలో చేతులెత్తేశారు. బ్యాడ్ టైంలో ప్రయోగాలు ఎందుకని సైలెంట్ గా ఉన్నారా లేక, మరేమైనా జరిగిందా అన్నది ఇంట్రెస్టింగ్ గా మారింది. మరట్వాడ, విదర్భ ప్రాంతాలు తెలంగాణతో సరిహద్దుగా ఉన్నాయి. సో ఎలాగైనా తమ ఎఫెక్ట్ చూపొచ్చు అనుకున్నారు. సరిహద్దులోని మహారాష్ట్ర గ్రామాలను టార్గెట్ చేశారు. సభలు సమావేశాలు నిర్వహించారు. సరిహద్దు సెగ్మెంట్ల ఎమ్మెల్యేలను నాడు ఇంఛార్జ్ లుగా కూడా పెట్టారు. తెలంగాణలో అమలైన రైతుబంధు, రైతుబీమాతో అక్కడి రైతులు ఆకర్షితులైనట్లు, తమ ఊళ్లను తెలంగాణలో కలపాలని డిమాండ్లు కూడా చేసినట్లు అప్పట్లో ప్రచారాలు చేసుకున్నారు. అయితే మహారాష్ట్రలో ఎంట్రీ కోసం గతంలో చాలా పెద్ద కథే నడిచింది. మరఠ్వాడా, విదర్భ ప్రాంతాల్లో సమావేశాలను నిర్వహించారు గులాబీ బాస్. మహారాష్ట్రలో బీఆర్ఎస్ ను ఆదరిస్తే తెలంగాణలో అమలవుతున్న పథకాలను మహారాష్ట్ర రైతులకూ వర్తింపజేస్తామన్నారు. జాతీయ స్థాయిలో సత్తాచాటాలని మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఒడిశా, బిహార్




లో కేసీఆర్ పర్యటించి అక్కడ కూడా పార్టీ శాఖలను ఏర్పాటు చేశారు. అయితే అన్నిటికంటే ఆయన మహారాష్ట్రపైనే ఎక్కువ ఫోకస్ పెట్టారు. నాగపూర్, సోలాపూర్, నాందేడ్ ప్రాంతాలలో పార్టీ కార్యాలయాలు కూడా ప్రారంభించారు. కొన్ని ప్రాంతాల్లో ఎన్సీపీ, కాంగ్రెస్, శివసేనల నుంచి నాయకులు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. కేసీఆర్ తెలంగాణలో అధికారంలో ఉన్నప్పుడు వందలాది కార్ల కాన్వాయ్ తో సోలాపూర్ జిల్లాలోని పండరీపూర్ విఠలేశ్వర్ మందిరాన్ని దర్శించుకున్నారు. అలాగే ఉస్మానాబాద్ జిల్లాలోని తుల్జా భవానీ టెంపుల్ దర్శించుకున్నారు. తీర్థయాత్రలు చేశారు. బహిరంగ సభలు నిర్వహించుకున్నారు. మహారాష్ట్ర రైతుల పరిస్థితి ఇలా ఎందుకుందని ప్రశ్నించారు. తాము వస్తే కథ మారుస్తామన్నారు. కానీ అసలు టైం వచ్చే సరికి అడ్రస్ లేకుండా పోయారు. ఒకదశలో మహారాష్ట్ర నేతలు ఫోన్లు చేసినా లిఫ్ట్ చేయలేదు. దీంతో వారంతా తమదారి తాము చూసుకున్నారు. టిఆర్ఎస్ ఆవిర్భావం నుంచి సెంటిమెంట్ తో రాజకీయాలు నడపడంతోపాటు పలు జాతీయ ప్రాంతీయ పార్టీలతో పొత్తు పెట్టుకుని రాజకీయ అస్తిత్వాన్ని నిలుపుకుంది. పార్టీ ఆవిర్భావం తర్వాత కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకొని అధికారాన్ని సైతం పంచుకున్నారు. ఆ తర్వాత క్రమంలో తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టుకొని పరాజయం పాలైంది. తెలంగాణ ఏర్పాటు తర్వాత 2014, 2018 ముందస్తు ఎన్నికల్లో అధికారాన్ని కైవసం చేసుకున్న టిఆర్ఎస్ రాష్ట్రంలో తమకు ఎదురులేని విధంగా కొనసాగింది. ఆ ఊపులో తెలంగాణ రాష్ట్ర రాజకీయాల కాదు దేశ రాజకీయాల్లో చక్రం తిప్పుతామన్నా ప్రకటనతో తెలంగాణ రాష్ట్ర సమితి ని భారత రాష్ట్ర సమితిగా మార్చిన తర్వాత అధికారం కోల్పోయి ప్రశ్నార్థకంగా మారింది. అంతేగాక అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి హోదా దక్కించుకున్నప్పటికీ ఆ తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క స్థానాన్ని కూడా గెలుపు పొందకపోగా కొన్ని పార్లమెంట్ స్థానాల్లో మూడో స్థానానికి పరిమితం కావడం ఆ పార్టీ శ్రేణులకు నిరాశ నిస్పృహలను మిగిల్చింది. అయితే భవిష్యత్తులో భారత రాష్ట్ర సమితి ఇతర రాష్ట్రాల్లో పోటీ చేయడం అంటే ప్రశ్నార్థకమేనని చెప్పక తప్పదు.

# తిరుపతి కూటమిలో భగ్గుమన్న విభేదాలు

■ వైసిపి నేతలకే తొలి ప్రాధాన్యమంటున్న తెలుగు తమ్ముళ్లు ■ ఐదేళ్లపాటు చుక్కలు చూపించిన నేతలకు పెద్దపీట అంటూ ఆగ్రహం ■ చాలా క్రూషియల్ గా మారిన ఇంచార్జ్ మినిస్టర్ బాధ్యత ■ తమవాళ్లే తమను పట్టించుకోవడం లేదని అసంతృప్తి ■ ఎన్నిసార్లు గోడు వెళ్లగక్కినా మారని నేతల తీరు

బి వెంకటరమణ
94407 40015

ఏపీలోని ఆ జిల్లాకు ఇంచార్జ్ మినిస్టర్ అంటే వామ్మో అనాల్సిందే. ఎందుకంటే ఆ జిల్లాలోని ఏ నియోజకవర్గాన్ని కదిలించిన సమస్యలు తేనెతుట్టెల్లా కదులుతాయి. అసలే మూడు పార్టీలు జట్టు కట్టి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఈ తరుణంలో ఇంచార్జ్ మినిస్టర్ బాధ్యత చాలా క్రూషియల్ గా ఉంటుంది. అలాంటి పరిస్థితినే ఎదుర్కొంటున్నారు మంత్రి అనగాని సత్యప్రసాద్. వైసీపీ నుంచి వచ్చిన నేతలకే తొలి ప్రాధాన్యం ఇస్తున్నారని తెలుగు తమ్ముళ్లు మంత్రికి తమ గోడును వెల్లబోసుకుంటున్నారు. ఇంతకీ తిరుపతి జిల్లా కూటమిలో ఏం జరుగుతుంది.

ఐదేళ్లపాటు చుక్కలు చూపించిన వైసీపీ నేతలు.. పార్టీలోకి రాగానే వారికే ప్రాధాన్యత ఇస్తున్నారని తిరుపతి జిల్లా ఇంచార్జ్ మినిస్టర్ అనగాని సత్యప్రసాద్ ముందు వాపోయారు తెలుగు తమ్ముళ్లు. తమ నాయకులే తమను పట్టించుకోవడం లేదని అసంతృప్తిని వెల్లగక్కుతున్నారు. తిరుపతి జిల్లా ఇంచార్జ్ మినిస్టర్ పదవి అనేది కత్తి మీద సాములాంటిది. అలాంటి చోట ఇంచార్జ్ మంత్రిగా వచ్చిన అనగాని సత్యప్రసాద్‌కు మొదటి రివ్యూలోనే షాకుల మీద షాకులు తగిలాయట. టీడీపీ కేడర్, జనసైనికులు తమ అసంతృప్తిని మంత్రి ఎదుట ప్రస్తావించారట. తమ సమస్యలకు వెంటనే ఓ పరిష్కారం చూపాలని కోరారు. వైసీపీ నుంచి టీడీపీలో వచ్చిన నేతలు మాత్రం %మీరూ%లకు మద్దతుగా మాట్లాడటం తెలుగు తమ్ముళ్ల ఆగ్రహానికి మరింత కారణమైంది.

ఇంచార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ జిల్లాలోని ఏడు నియోజకవర్గాలపై సమీక్ష నిర్వహించారు. అయితే అందులో సత్యవేడు, తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట నియోజకవర్గాల చర్చలు హాట్ హాట్ గా జరిగాయంట. తిరుపతి నియోజకవర్గంలో అయితే వైసీపీ నేతల పెత్తనం పెరిగిపోయిందని మంత్రి ఎదుటే తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారంట. ఎమ్మెల్యే ఆరణీ శ్రీనివాసులతో పాటు మరోకరు షాడో ఎమ్మెల్యేగా ఉన్నారని హాట్ కామెంట్స్ చేసినట్టు టాక్. మరోవైపు చిత్తూరు నుంచి వచ్చిన నేతలు సైతం పెత్తనం చేస్తున్నారన్ని ఫిర్యాదు చేసారట. అదేటైంలో తిరుపతి మున్సిపల్ కమిషనర్ మౌర్య వ్యవహార శైలిపై కూడా మంత్రికి ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. తెలుగు తమ్ముళ్లను కనీసం పట్టించుకోవడం లేదని మంత్రి ఎదుట వాపోయారట. కమిషనర్ ఒంటెద్దు పోకడలతో పోతున్నారని.. పార్టీ, ప్రభుత్వం గురించి పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని కంప్లైంట్ చేసినట్టు తెలుస్తోంది. అంతేకాదు ఆమె ఓ టీమ్ ను ఏర్పాటు చేసుకుందని వారితోనే పనులు చేస్తుందని, అందులో వైసీపీ నేతలు కూడా ఉన్నారని మంత్రికి డీటెయిల్డ్ రిపోర్టు ఇచ్చినట్టు సమాచారం. అంతేకాదు వైసీపీ నేతలతో కలిసి కొందరు నాయకులు మద్యం సిండికేట్ దందాలు చేస్తున్నారని తెలియడంతో సమావేశం కాస్త రసాభాసగా మారిందట.

ఇక సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఎపిసోడ్ పైనా జోరుగానే చర్చ జరిగిందట. %మీరూ%తో పాటు వైసీపీ నుంచి వచ్చిన అతని అనుచరులు సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేయగా.. పాత టీడీపీ కేడర్ మాత్రం తీవ్రంగా వ్యతిరేకించినట్టు సమాచారం. దాంతో ఇరువర్గాల మధ్య మంత్రి ఎదుటే వాదోపవాదనలు జరిగాయట. అయితే మంత్రి అనగాని జోక్యం చేసుకుని ఇష్యూ గురించి మాట్లాడవద్దని ఏమైనా పనులు కావాలంటే తనను సంప్ర దించాలని సూచించినట్టు టాక్. భవిష్యత్ లో సత్యవేడు నియోజ కవర్గానికి సంబంధించి త్రీ మ్యాన్ కమిటీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారట. ఓవరాల్ గా ఆదిమూలానికి టీడీపీలో డోర్స్ క్లోజ్ అయ్యాయని మంత్రి అనగాని చెప్పకనే చెప్పారట. ఇదే విషయంలో కేడర్ కూడా తీవ్రంగా చర్చించుకోవడం జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది.

**తిరుపతిలో వైసీపీ నేతల పెత్తనం**

సూళ్లూరుపేట నియోజకవర్గంపైనా చర్చలు త్వరగా ముగిశాయట. %మీరూ% విజయశ్రీ కంటే వారి కుటుంబసభ్యుల పెత్తనం ఎక్కువైందని నేతలు.. మంత్రి అనగాని దృష్టికి తీసుకెళ్లారట. టీడీపీ కోసం మొదటి నుంచి కష్టపడిన వారిని కాదని.. వైసీపీ నుంచి వచ్చిన వారికే ప్రయారటీ ఇస్తున్నారని వారంతా ఆవేదన వ్యక్తం చేశారని సమాచారం. భవిష్యత్ లో మళ్లీ ఇలాంటి ఇష్యూస్ రాకుండా చూస్తానని మంత్రి హామీ ఇచ్చారట. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో %మీరూ% బొజ్జల తమను మిత్ర పక్షంగా



పట్టించుకోవడం లేదంటూ జనసేన ఇన్ చార్జ్ కోటా వినూత ఫిర్యాదు చేశారు. ఆమెతో పాటు టీడీపీలోని కొంతమంది నేతలు కూడా ఇదే చెప్పారని తెలుస్తోంది.

అయితే ఈ విషయంలో రాష్ట్రంలో కూటమి ఎలా పనిచేస్తుందో అన్నిచోట్ల అదే విధానం ఉంటుందని చెప్పారంట. గూడూరు, వెంకటగిరి, చంద్రగిరి నియోజకవర్గాల రివ్యూ ప్రశాంతంగా ముగిసింది. అయితే చంద్రగిరి నేతలు కొందరు మూడు నెలలకే వైసీపీ నేతలు రోడ్ల మీదకు వచ్చి విమర్శలు చేస్తున్నారని పోలీసు యంత్రాంగం చూసి చూడనట్లు వ్యవహరించడమే ఇందుకు కారణమని మంత్రి ముందు ఆగ్రహంతో చెప్పారంట. దొంగఓట్ల కేసుతో పాటు ఇతర కేసుల్లో అరెస్టులు వేగంగా జరపాలని డిమాండ్ చేశారంట.

తిరుపతి నియోజకవర్గ టీడీపీ ముఖ్యనేతలతో ఇంచార్జ్ మినిస్టర్ అనగాని ప్రత్యేకంగా సమావేశమై ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది. భవిష్యత్ లో పార్టీ మరింత బలపడే విదంగా చూడాలని చెప్పారంట. సత్యవేడుతో పాటు తిరుపతికి సంబంధించి కూడా త్రీ మ్యాన్ కమిటీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఓవరాల్ గా తిరుపతి విషయంలో త్వరలో పార్టీ అధ్యక్షుడు ఓ నిర్ణయం తీసుకుంటారని చెప్పాడంతో నేతలు శాంతించారంట. ప్రభుత్వ శాఖలలో ఇంకా వైసీపీ పెత్తనం నడుస్తుందని ఈవిషయంలో తగిన చర్యలు తీసుకోకపోతే కేడర్ లో అసంతృప్తి వస్తుందని చెప్పినట్లు సమాచారం. మొత్తం మీదా ఇన్ చార్జ్ మంత్రి రివ్యూలో మిత్ర పక్షంతో విభేదాలతో పాటు పార్టీలో ఉన్న అసంతృప్తి బయటపడినట్టైంది. దీనికి ఎలా చెక్ పెడుతారో చూడాలి.

# షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఉద్యోగాలు.

షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఉద్యోగాల్లో స్థానికులకు పెద్దపీట వెయ్యాల్సిన అవసరం ఉంది.ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో 1986 నుండి అమలవుతూ అక్కడి ఉపాధ్యాయ నియామకాల్లో వంద శాతం స్థానికులకు కేటాయిస్తూ కొనసాగిన ఉత్తర్వులను సుప్రీం కోర్టు ఇటీవల కొట్టివేసింది.ఆ ఉత్తర్వులు ఏభై శాతం రిజర్వేషన్ల పరిమితిని దాటినందున రాజ్యాంగ వ్యతిరేక ప్రయత్నం గా అభివర్ణించి, మళ్ళీ అలాంటి ప్రయత్నం చేయరాదంటూ ఇరు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది.అయితే ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా, జాగ్రత్తగా వ్యవహరించి ఆదివాసీ లకు మేలు చేయాల్సి ఉంది.

ఈ జీవో ల జారీ వెనుక చారిత్రక అవసరం, రాజ్యాంగ స్ఫూర్తి ఉన్నాయి. షెడ్యూల్డ్ ప్రాంతాల ఏర్పాటు అన్నది అక్కడి ఆదివాసీలపై ప్రత్యేక శ్రద్ధ కనపరిచి,పాలనలో కూడా ప్రత్యేక నిబంధనలు పాటించడం ద్వారా వెనకబాటు రూపుమాపడం. విద్యాశాతం అతి స్వల్పంగా ఉండడం,విద్యార్థుల హాజరు తక్కువగా కొనసాగడం, వేరే ప్రాంతాల నుండి అక్కడికి వచ్చిన ఉద్యోగులు ఉద్యోగాన్ని శిక్షగా భావించడం లేదా స్థానికంగా ఉండకపోవడం, మొక్కుబడిగా చెయ్యడం,అదే సమయంలో ఆ ప్రాంతాల్లో చదువుకున్న నిరుద్యోగులు పెరగడం తదితర సమస్యలన్నీ ఒకదానికి మరొకటి లింక్ ఉన్న సమస్యలుగా గుర్తించారు.

పరిష్కారంగా స్థానికులకు ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో వంద శాతం రిజర్వేషన్ కల్పిస్తూ 1986 లో నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్, ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్ ఆర్ శంకరన్ జీవో 275 తీసుకు వచ్చారు.దాన్ని2000లో ట్రిబ్యునల్ కొట్టివేయగా,నాటి ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు జీవో 3 గా అవే నిబంధనలతో తీసుకువచ్చారు. ఆయా ప్రాంతాల్లో విద్యా శాతం పెరగడం, హాజరు పెరగడం,తమ కళ్ల ముందే చదువుకున్న తమ బిడ్డల్లో కొందరు ఉద్యోగాల్లో కుదురుకోవడం, మెరుగైన జీవితాలు పొందడం,దాన్ని చూసి మిగతా వారిలో కూడా చదువుపై శ్రద్ధ పెరగడం ఇవీ అక్కడి సానుకూల ఫలితాలు.రాజ్యాంగం ఆశించిన ఫలితాలే ఇవి. అయితే న్యాయస్థానానికి కావాల్సింది సరైన రుజువులు,నిరూపణ,స్పష్టమైన వాదన. సుప్రీం అభిప్రాయాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం జీవో 3 అమలు తదనంతరం షెడ్యూల్డ్ ప్రాంతాల్లో వచ్చిన సామాజిక ఆర్థిక మార్పులపై సాధికారిక అధ్యయనం చేయాలి.అక్కడ పెరుగుతున్న నిరుద్యోగం,దానివల్ల పొంచివున్న సామాజిక దుష్పరిణామాలు,ఈ నేపథ్యంలో స్థానికులకు ఉద్యోగాల్లో పెద్దపీట వేయాల్సిన ఆవశ్యకత స్పష్టంగా వివరించాలి.ఆ దిశగా చేపట్టే ప్రయత్నాలు రాజ్యాంగ బద్ధమేనని సాధికారికంగా తెలియజెప్పాలి.ఇది ఇరు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాల ముందున్న గురుతర బాధ్యత.

డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ.
9440836931.

# 9,10 తేదీలలో హేతువాదసభలు

హేతువాద నాస్తికోద్యమాలతోనే సమాజాభివృద్ధి. ఏదేశమైనా అభివృద్ధిచెందాలంటే ఆదేశంలో మూఢ నమ్మకాలు ఎంత తక్కువగాఉంటే ,అదేశం అంతగా అభివృద్ధి పథంలో ముందుకుపోతుంది . మనదేశంలొ ముఖ్యంగా తరతరాలుగా పెద్దలనుండి వస్తున్న ఆచారాలు సాంప్రదాయాలు పేరుతొ చాందసభావాలను ప్రజల వదులుకోలేకపోతున్నారు.సైన్సు ఎంతగా అభివృద్ధి చెందినా కుడా మనమెదళ్లలో మన తాతయ్యలు , అమ్మమ్మలు నూరిపోసిన దేవుడూ, దెయ్య , అడుగోబూచోడు లాంటి మాటలు , పుక్కిటి పురాణాలు , మంత్రాలు శాపాలూ వీటిబారినుండి బయటపడలేకపోవటమే కారణం.ఎంతచదువుకున్నా శాస్త్రీయదృక్పదం లోపించినకారణంగా డాక్టరులు సయితం మృత్యుంజయయాగాలు చేస్తున్నారు. విద్యార్థులకు శాస్త్రీయవిద్య అందించాల్సిన అనంతపురం KD యూనివర్శిటీ వైస్ చాన్సలర్లు యూనివర్శిటీలలో మృత్యుంజయయాగాలు చేస్తున్నారు .వారణాశిలోని బెనారస్ హిందూ యూనివర్సిటిలో భూత వైద్యాన్ని కొర్సులుగా పెడుతున్నారు .ఇప్పటికే కొన్ని యూనివర్శిటీలలో వాస్తు జ్యోతిష్యాలను కోర్సులుగాపెట్టి , జనాన్ని మోసం చేసి బ్రతకండని సర్టిఫికేట్లు ఇస్తున్నారు .పదార్థము సృష్టించబడదు , నాశనంకాదు , మార్పుచెందుతుంది అని విద్యార్థులకు భోదించే ఫిజిక్స్ ప్రొఫెసర్ , ఎవడో ఒక బాబా గారు నొట్లోంచి లింగం తీస్తే , అమాంతంవెళ్లి వాడికాళ్లకు సాష్టాంగపడుతున్నాడు.సూర్యుడు చంద్రుడు భూమి ఒకదానిచుట్టుఒకటి తిరిగేక్రమంలో సూర్య గ్రహణం , చంద్రగ్రహణం ఏర్పడుతాయని పాఠాలు చేప్పే సైన్సు పంతులు గ్రహణం రోజు గ్రహణసమయంలొ కదిల్తే అరిష్టమని దుప్పటి కప్పుకుని పడుకునే సైన్సు పంతుళ్లు ఉన్నారు .అర్టికల్ 51 ఏ లోవ్రాసుకున్న ప్రశ్నించేతత్వము , శాస్త్రీయ అలోచన , మానవవాదాన్ని పెంచటం ప్రతి పౌరుని బాధ్యత అన్నసూత్రాలను అమలుపరుస్తామని ప్రమాణం చేసిన మోడీగారు ఒక సైన్సు కాంగ్రెసు సభలో , పురాణాలలో వినాయకునితల ఎనుగు తొండం తో అతికించడాన్ని ఈరొజు జరిగె సర్జరీలతో పోల్చిచెప్పాడంటే పాలకులు ఎంత అజ్ఞానంతో కూరుకపోయారో ఉహించుకోవచ్చు .ప్రధానులకు సయితం సైన్సు తెలియదు అనుకోవలా లేక నాటకాలు ఆడుతున్నారు అనుకోవలా !!ప్రభుత్వభూములు ఆక్రమించి ఆశ్రమాలపేరుతో మోసంచేస్తున్న బాబాలవద్దకు అధికారికంగావెళ్లి సాష్టాంగపడుతున్న ఐఏఎస్ లు , ఐపీఎస్ లు , గవర్నర్ల , ప్రజాప్రతినిధులు రాజ్యాంగములోని లౌకికవాదాన్ని మంటగలుపుతున్నా అడిగేవాడు లేడు .

ఈపరిస్థితులలో ప్రజలను శాస్త్రీయవిజ్ఞానం ద్వారా చైతన్యపరచేందుకు హేతువాదసంఘం నవంబరు 9 , 10 తేదీలలో ఒంగోలు లోని మల్లయ్య లింగం భవన్ (సీపి ఐ )కార్యాలయంలో మహాసభలు నిర్వహిస్తుంది.ఈసభలొ ముఖ్య వక్తగా సినియర్ పాత్రికేయులు కె .శ్రీనివాస్ గారు పాల్గొనెదరు.ఇంకా పౌరహక్కుల సంఘము రాష్ట్రాధ్యక్షులు ముప్పాళ సుబ్బారావు గారు , బి .సాంబశివరావు గారు , రమేష్ గారు , కొడలి శ్రీనివాసరావు గారు , డాక్టరు సమరం గారు , బీరం సుందరరావు గారు , హేతువాదసంఘం రాష్ట్రాధ్యక్షులు నార్నెవెంకటసుబ్బయ్య , మొదలైనవారు పాల్గొనెదరు.

అందరికి ఆహ్వానం .

– AP హేతువాదసంఘం

# లోన్లు తీసుకున్నవారికి గుడ్‌న్యూస్



దేశంలో వడ్డీ రేట్లు కొంత కాలంగా గరిష్ట స్థాయిలోనే ఉంటున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వడ్డీ రేట్లను 2022-23 మధ్య కాలంలో వరుసగా వడ్డీ రేట్లను 4 శాతం నుంచి ఏకంగా 250 బేసిస్ పాయింట్లు పెంచి 6.50 శాతానికి చేర్చింది. దీంతో అన్ని బ్యాంకులు వెంటనే ఈ భారాన్ని కస్టమర్లపైకి మళ్లించాయి. లోన్లపై వడ్డీ రేట్లను పెంచేశాయి. అంటే హోం లోన్, పర్సనల్ లోన్, వెహికిల్ లోన్ వంటి వాటిపై ఎక్కువ ఈఎంఐ చెల్లించాల్సి వచ్చింది. ద్రవ్యోల్బణం పెరుగుతున్న నేపథ్యంలో దీనిని కట్టడి చేసేందుకు వడ్డీ రేట్లను గరిష్ట స్థాయిలోనే ఉంచేశాయి. చాలా కాలంగా తర్వాత వరుసగా 10 సమావేశాల్లోనూ స్థిరంగానే ఉంచుతూ వచ్చింది. ఇటీవల యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను చాలా కాలం తర్వాత తగ్గించినప్పటికీ.. ఆర్బీఐ మాత్రం వడ్డీ రేట్లను యథాతథంగానే ఉంచింది. డిసెంబరు నెలలో జరగనున్న ద్రవ్య పరపతి విధాన సమీక్షలో వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించనున్నట్లు ఆర్థిక వేత్తలు అంచనా వేస్తున్నారు. ఇదే జరిగితే ప్రస్తుతం 6.50 శాతంగా ఉన్న వడ్డీ రేటు 6.25 శాతానికి చేరుతుంది. సెప్టెంబరు నెలలో ద్రవ్యోల్బణం 5.49 శాతానికి పెరగ్గా.. ఈ త్రైమాసికంలో 4.9 శాతానికి పడిపోతుందని అంచనా వేస్తుండటమే కారణం. ద్రవ్యోల్బణం అదుపులోకి వస్తే గనుక.. ఆర్థిక వృద్ధి పెంచేందుకు మళ్లీ వడ్డీ రేట్లను తగ్గిస్తుంటుంది. జనవరి- మార్చి త్రైమాసికంలో ద్రవ్యోల్బణం ఇంకా దిగొస్తుందని అంచనా వేస్తున్నారు.

## రికార్డు త్రైమాసిక లాభాలను యస్ బ్యాంక్




దేశంలోని ఆరవ అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంక్ ఎస్ బ్యాంక్, ఈ ఆర్థిక ఏడాది రెండో త్రూమాసికానికి రూ 552 కోట్లతోసంవత్సరానికి 145.6% (%-శీ౯%) వృద్ధి మరియు త్రైమాసికానికి 10.1% వృద్ధిని నమోదు చేసింది. ఇది పునర్నిర్మాణం తర్వాత దాని అతిపెద్ద త్రైమాసిక లాభాన్ని సూచిస్తుంది. ప్రధాన వ్యాపార విభాగాలలో లాభదాయకత మరియు పురోగతితో వృద్ధిపై బ్యాంక్ దృష్టి సారించడం దాని పనితీరులో ప్రతిబింబించింది. - అత్యధిక త్రైమాసిక లాభం రూ552 కోట్లుతో 145.6% గా ఉంది. అలాగే కాసా నిష్పత్తి 2.6 శాతం పాయింట్లతో మెరుగుపడి, 32%కి చేరుకుంది పరిశ్రమ వ్యాప్త సవాళ్లు ఉన్నప్పటికీ, ఎస్‌బ్యాంక్ నిర్వహణ లాభంలో 21.7% వృద్ధిని అందించింది. నికర వడ్డీ ఆదాయం (రూ 2,200 కోట్లకు పెరిగింది-ఇది 14.3% పెరుగుదల-అయితే నికర వడ్డీ మార్జిన్ 2.4%కి మెరుగుపడింది. వడ్డీయేతర ఆదాయం 16.3% వృద్ధిని నమోదు చేసింది, దీనికి ప్రధాన రుసుములు, కార్పొరేట్ వాణిజ్యం, నగదు నిర్వహణ మరియు రిటైల్ బ్యాంకింగ్ సేవలు ప్రధాన కారకాలుగా తోడ్పడ్డాయి.

## భారత ఇంధన సబ్సిడీ సంస్కరణలపై

### ఆసియా అభివృద్ధి బ్యాంక్ ప్రశంసలు



భారత్..2013 నుంచి 2023 వరకు చమురు, గ్యాస్ సబ్సిడీలను గణనీయంగా 85% వరకు తగ్గించుకోగలిగింది. పెట్రోల్, డీజిల్‌పై సబ్సిడీలను తగ్గించి, వాటిపై పన్నులు పెంచి విధానపరమైన సంస్కరణలను అమలు చేసింది. వీటి నుంచి వచ్చే అదనపు పన్ను ఆదాయాన్ని గ్రామీణ ప్రాంత పేదలకు సంబంధించిన పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు, ఎలక్ట్రిక్ వాహనాలు, ఎల్‌పీజీ వినియోగం మొదలగు వాటికి నిధులు సమకూర్చింది. 2010 నుంచి భారత్..ఇంధన సబ్సిడీ సంస్కరణల్లో గణనీయమైన పురోగతిని సాధించిందని ఆసియా అభివృద్ధి బ్యాంకు(ADB) ఒక నివేదికలో పేర్కొంది. రిటైల్ ధరలు, పన్ను రేట్లు, ఎంచుకున్న పెట్రోలియం ఉత్పత్తులపై సబ్సిడీలు వంటి మూడు కీలక విధానాలను జాగ్రత్తగా సమతుల్యం చేయడం ద్వారా భారత్..చమురు, గ్యాస్ రంగంలో ఆర్థిక రాయితీని 85% తగ్గించగలిగింది. 2013లో ఆయిల్, గ్యాస్ సెక్టార్‌లో 25 బిలియన్ డాలర్లగా ఉన్న ద్రవ్యలోటును..2023 వచ్చేసరికి 3.50 బిలియన్ డాలర్లకు తగ్గించగలిగింది. 2010 నుంచి 2017 వరకు, బొగ్గు ఉత్పత్తి, దిగుమతులపై సెస్(పన్ను)ను ప్రవేశపెట్టింది. ఇలా సేకరించిన దానిలో 30% నిధులను జాతీయ క్లీన్ ఎనర్జీ, పర్యావరణ ప్రాజెక్టుల పరిశోధనలకు అందచేసింది. ఈ సెస్ పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ బడ్జెట్‌ను బలోపేతం చేయడానికి గణనీయంగా దోహదపడిందని, ఇంకా గ్రీన్ ఎనర్జీ కారిడార్ స్కీం, దాని నేషనల్ సోలార్ మిషన్‌కు నిధులను అందించిందని ADB తెలిపింది.

## వాట్సాప్ యాప్ లో సరికొత్త ఫీచర్



వాట్సాప్యా ప్ వినియోగదారులకు మరో కొత్త ఫీచర్ అందుబాటులోకి రానుంది. యూజర్ల వ్యక్తిగత ప్రైవసీకి ప్రాధాన్యత నిస్తూ 'మెన్షన్' అనే ఫీచర్ ను అందుబాటులో కి తీసుకొచ్చింది. అసలు ఈ మెన్షన్ ఫీచర్ ఏమిటి..ఎందుకు పనికి వస్తుందన్న వివరాలపై నెటిజన్లలో ఆసక్తి పెరిగింది. వాట్సాప్‌లో తీసుకొచ్చిన 'మెన్షన్' ఫీచర్ ఇన్‌స్టాగ్రామ్ ట్యాగ్ విధానాన్ని కొంత మేరకు తలపిస్తుంది. ఇన్‌స్టాగ్రామ్ లో మనం ఏదైనా స్టోరీ అప్‌లోడ్ చేసిన సమయంలో నచ్చిన వ్యక్తులకు ట్యాగ్ చేసుకునే అవకాశం ఉంటుంది. 'ఏ' సింబల్‌తో ఇలా మీకు నచ్చిన వ్యక్తులను ట్యాగ్ చేసుకుంటారు. తద్వారా అవతలి వాళ్లకు మన స్టోరీ కనిపిస్తుంది. వాట్సాప్ లో తీసుకొచ్చిన 'మెన్షన్' ఫీచర్ తో యూజర్లు స్టేటస్ పోస్ట్ చేసే సమయంలో కాంటాక్ట్‌లోని నచ్చిన వ్యక్తులకు ట్యాగ్ చేయొచ్చు. స్టేటస్ అప్‌లోడ్ చేసే సమయంలో 'యాడ్ క్యాప్షన్ అనే' బార్‌కు కుడివైపున 'ఏ' ఐకాన్ కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేయగానే వాట్సప్‌లోని కాంటాక్ట్స్ కనిపిస్తాయి. వీటిలో యూజర్లు నచ్చిన వ్యక్తులను సెలక్ట్ చేసుకోవచ్చు. దీంతో స్టేటస్ అప్‌లోడ్ చేయగానే వాళ్లకు నోటిఫికేషన్ వెళ్తుంది. అయితే ఇన్‌స్టాగ్రామ్‌లో లాగా యూజర్లు ట్యాగ్ చేసిన వ్యక్తి పేరు అందరికీ కనిపించనందునా యూజర్ల ప్రైవసీకి ఎలాంటి నష్టం ఉండదు.

## ఆపిల్ నుంచి పవర్ ఫుల్ మ్యాక్ బుక్ ప్రో వర్షన్



క్రియేటివ్ ప్రొఫెషనల్స్ ను లక్ష్యంగా చేసుకుని ఫోటో, వీడియో ఎడిటింగ్ వంటి పనుల కోసం మరింత శక్తివంతమైన ప్రాసెసర్లను కలిగి ఉన్న కొత్త మ్యాక్ బుక్ ప్రో మోడళ్లను ఆపిల్ ఆవిష్కరించింది. మ్యాక్ బుక్ ప్రో ల్యాప్ టాప్ ల కొత్త శ్రేణి 14-అంగుళాల వేరియంట్ ధర %వి% 1,599 నుండి ప్రారంభమవుతుంది. హై-ఎండ్ వెర్షన్ల లో మరింత శక్తివంతమైన ఎం 4 ప్రో, ఎం 4 మ్యాక్స్ ప్రాసెసర్లు ఉంటాయి. బేస్ స్పెసిఫికేషన్ ఎం4 చిప్ కలిగిన 16 అంగుళాల స్క్రీన్ వేరియంట్ ప్రారంభ ధర 2,499 డాలర్లుగా ఉంది.

**ఏఐ టూల్స్ తో..** ప్రస్తుతం మొబైల్, ల్యాప్ టాప్ వినియోగదారులు తాము వాడే ఎలక్ట్రానిక్ గాడ్జెట్లలో అడ్వాన్స్ ఏఐ టూల్స్ ఉండాలని కోరుకుంటున్నారు. తమ రిక్వైర్మెంట్లను కృత్రిమ మేధ సాధనాలు ఈజీగా ప్రాసెస్ చేయగలవని వారు భావిస్తున్నారు. వినియోగదారులు మరింత శక్తివంతమైన చిప్ లు ఉన్న పర్సనల్ కంప్యూటర్లకు అప్ గ్రేడ్ కావాలని చూస్తున్నారు.

**ఆపిల్ డివైజెస్ లో..** ఆపిల్ డివైజ్, సిరి ల భాషను యు.ఎస్ ఇంగ్లీష్ కు సెట్ చేసుకుని ప్రపంచవ్యాప్తంగా చాలా ప్రాంతాలలో తమ డివైజెస్ లో ఆపిల్ ఇంటెలిజెన్స్ ను యాక్సెస్ చేయవచ్చు. ఎం 1 చిప్ లతో లేదా ఆ పై చిప్ సెట్ లు ఉన్న మ్యాక్ లకు బుధవారం నుండి ఉచిత సాఫ్ట్ వేర్ అప్ డేట్ అందుబాటులో ఉంటుంది. మ్యాక్ ఓఎస్ సెకోయా 15.1తో బీటాలో అందుబాటులో ఉన్న ప్రారంభ టూల్స్, రాబోయే నెలల్లో విస్తృతమైన ఫీచర్లను అందుబాటులోకి తీసుకురానున్నాయి.

**ప్రి ఆర్డర్ చేసుకోవచ్చు..** వినియోగదారులు ఇప్పుడు కొత్త మ్యాక్ బుక్ ప్రో ను ప్రీ-ఆర్డర్ చేయవచ్చు, డెలివరీలు నవంబర్ 8 నుండి ప్రారంభమవుతుంది. అలాగే, ఆఫ్ లైన్ స్టోర్స్ లో కూడా నవంబర్ 8 నుంచి అందుబాటులో ఉంటాయి. ఆపిల్ ఈ ఏడాది ప్రారంభంలో రెండు కొత్త మ్యాక్ బుక్ ఎయిర్ ల్యాప్ టాప్ లను విడుదల చేసింది. వాటిలో ఇప్పుడు ఎం 3 ప్రాసెసర్ ఉన్న 13 అంగుళాల స్క్రీన్ వేరియంట్ ధర %వి% 1,099 నుండి ప్రారంభమవుతుంది.

**ఏఐ టూల్స్ ఉన్న ల్యాప్ టాప్ లకు డిమాండ్** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత కంప్యూటర్ల వాడకంతో పీసీ మార్కెట్ 2025లో మరింత పుంజుకోనుంది. కాలిఫోర్నియాకు చెందిన క్యూపర్టినో కంపెనీ ఎం4 చిప్, ఆపిల్ ఇంటెలిజెన్స్ ఫీచర్లతో రంగురంగుల ఐమ్యాక్ డెస్క్ టాప్ కంప్యూటర్లను ఆవిష్కరించిన కొద్ది రోజుల తర్వాత ఆపిల్ కొత్త లాంచ్ లు వచ్చాయి

# కిస్నా డైమండ్ & గోల్డ్ జ్యువెలరీ లక్కీడ్రా




నంద్యాల : కిస్నా డైమండ్ & గోల్డ్ జువెలరీ, అన్సార్ జ్యువెలర్స్ భాగస్వామ్యంతో, నంద్యాలలోని సౌజన్య కన్వెన్షన్ హాల్‌లో గ్రాండ్ కిస్నా లక్కీ డ్రా కార్యక్రమంను నిర్వహించింది. అదృష్టవంతులైన విజేతగా మహమ్మద్ రఫీ ఎంపిక చేయబడ్డారు మరియు సరికొత్త కారును ఇంటికి నడుపుకుంటూ వెళ్లారు. తమ నమ్మకమైన వినియోగదారులకు మరపురాని మార్గాల్లో ఆనంద పరచటంలో కిస్నా యొక్క నిబద్ధతను ఇది వెల్లడించింది. కిస్నా యొక్క చ అబ్ కి బార్ ఆప్ కె లియే షాప్ %ఠ% విన్ ఏ కార్ ప్రచారం వినియోగదారులకు 100కి పైగా కార్ల నుండి గెలుచుకునే అవకాశాన్ని అందిస్తుంది. లక్కీ డ్రా పోటీలో పాల్గొనడానికి వినియోగదారులు రూ. 20,000 లేదా అంతకంటే ఎక్కువ విలువైన డైమండ్, ప్లాటినం లేదా సాలిటైర్ ఆభరణాలను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. హరి కృష్ణ గ్రూప్ వ్యవస్థాపకుడు & ఎండి ఘనశ్యామ్ ధోలాకియా మాట్లాడుతూ , " కిస్నా వద్ద మేము చేసే ప్రతి పనిలోనూ మా వినియోగదారులు కీలకంగా ఉన్నారు. అన్సార్ జ్యువెలర్స్‌తో కలిసి చేసిన ఈ కార్యక్రమం మా వినియోగదారుల మా పట్ల చూపుతున్న విధేయత మరియు నమ్మకానికి ఒక వేడుక. కిస్నా వద్ద, మా లక్ష్యం, ఆభరణాలను సృష్టించడం కంటే ఎక్కువగా ఉంటుందిబీ మేము ప్రతి వినియోగదారు జీవితంలో ఆనందం మరియు పరిపూర్ణతను రూపొందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. షాప్ & విన్ ఎ కార్ వంటి కార్యక్రమాల ద్వారా, మేము మా వినియోగదారుల విధేయతను వేడుక జరుపుకుంటాము" అని అన్నారు. కిస్నా డైరెక్టర్ పరాగ్ షా మాట్లాడుతూ, "కిస్నాతో ప్రతి వినియోగదారు అనుభవాన్ని నిజంగా అసాధారణంగా మార్చడం, మా వినియోగదారులతో సంబంధాలను బలోపేతం చేయడమే మా లక్ష్యం. అన్సార్ జ్యువెలర్స్‌తో కలిసి నిర్వహించిన నేటి కార్యక్రమం ఆ లక్ష్యం పట్ల మా నిబద్ధతకు ఒక ఉదాహరణ.." అని అన్నారు. కిస్నా సేల్స్ జనరల్ మేనేజర్ మహేశ్ గందాని మాట్లాడుతూ, "అన్సార్ జ్యువెలర్స్ మాకు ఒక అద్భుతమైన భాగస్వామిగా ఉంది. సంయుక్తంగా మేము ఈ ప్రత్యేకమైన లక్కీ డ్రా కార్యక్రమం ద్వారా మా వినియోగదారులను వేడుక జరుపుకోవడానికి సంతోషిస్తున్నాము. వినియోగదారుల ప్రయాణంలో మరిన్ని మైలురాళ్లను సృష్టించేందుకు కట్టుబడి ఉన్నాము" అని అన్నారు

# ఈ వారం 5 ఐపీఓలు.. స్విగ్గీ పబ్లిక్ ఇష్యూపైనే ఫోకస్!




ముంబయి: మార్కెట్ స్థితిగతులతో సంబంధం లేకుండా.. ప్రతివారం కొత్త ఐపీఓలు క్యూ కడుతూనే ఉన్నాయి. ఎన్నో అంచనాల మధ్య వస్తున్న కొన్ని ఐపీఓలు మదుపర్లకు చేదు అనుభవాన్ని మిగిలిస్తుంటే.. కొన్ని చిన్న కంపెనీలు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. వచ్చే వారం కూడా మరో 5 ఐపీఓలు ప్రైమరీ మార్కెట్‌లోకి వచ్చేందుకు సిద్ధమయ్యాయి. అందులో స్విగ్గీ సహా మరో నాలుగు మెయిన్ బోర్డు ఐపీఓలు కాగా.. ఎస్ఎంఈ సెగ్మెంట్‌కు చెందిన ఐపీఓ ఒకటి ఉంది. ఆఫ్కాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వచ్చే వారం స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ కానుంది.

**స్విగ్గీ ఐపీఓ** ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీ ఐపీఓ రూ.11,327 కోట్ల ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ నవంబర్ 6 నుంచి 8 వరకు అందుబాటులో ఉంటుంది. ధరల శ్రేణిని రూ.371-390గా కంపెనీ నిర్ణయించింది. తాజా షేర్ల జారీ ద్వారా రూ.4,499 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా 17.5 కోట్ల షేర్లు కంపెనీ విక్రయించనుంది. ఐపీఓ ద్వారా సమీకరించిన నిధులను అనుబంధ సంస్థలు, టెక్నాలజీ, బ్రాండ్ ప్రమోషన్‌కు పెద్ద మొత్తంలో ఖర్చు చేయనుంది.

**ఆక్మే సోలార్ హోల్డింగ్స్** పునరుత్పాదక రంగానికి చెందిన ఆక్మే సోలార్ హోల్డింగ్ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ నవంబర్ 5న ప్రారంభమై 8న ముగియనుంది. ధరల శ్రేణిని రూ.275-389గా నిర్ణయించింది. తాజా షేర్ల జారీ ద్వారా రూ.2,395 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా రూ.505 కోట్ల విలువైన షేర్లు మొత్తం కలిపి రూ.2900 కోట్లు సమీకరించనుంది. ఐపీఓ నిధులను రుణాల తిరిగి చెల్లింపులకు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు కంపెనీ వినియోగించనుంది.

**సాగిలిటీ ఇండియా** ఆరోగ్య సేవల రంగంలో టెక్నాలజీ ఆధారిత సేవలందించే సాగిలిటీ ఇండియా ఐపీఓ రూ.2107 కోట్లు మార్కెట్ల నుంచి సమీకరించనుంది. 5న సబ్‌స్క్రిప్షన్ ప్రారంభం కానుంది. ధరల శ్రేణిని రూ.28-30గా నిర్ణయించింది. పూర్తి ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లను విక్రయించనున్నారు. ఇష్యూ వల్ల కంపెనీకి ఎలాంటి నిధులూ రావు. పూర్తిగా వాటాదారులకే చెందుతాయి.

**నివా బుపా హెల్త్ కేర్ ఐపీఓ** ప్రముఖ ప్రైవేటు బీమా సంస్థ నివా బుపా హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ రూ.2,200 కోట్లు సమీకరించాలనే లక్ష్యంతో 7న సబ్‌స్క్రిప్షన్‌కు వస్తోంది. 11న ముగుస్తుంది. రూ.800 కోట్లు తాజా షేర్ల జారీ ద్వారా రూ.1400 కోట్లు ఆఫర్ ఫర్ సేల్ రూపంలో సమీకరించనున్నారు.నాలుగు మెయిన్‌బోర్డు ఐపీఓలతో పాటు నీలమ్ లెనిన్స్ ఎస్ఎంఈ సెగ్మెంట్‌లో ఐపీఓకు రానుంది. మరోవైపు సెబీ నుంచి ఆమోదం పొందిన 26 కంపెనీలు రూ.72వేల కోట్లు సమీకరించేందుకు సిద్ధంగా ఉన్నాయి. మరో 55 కంపెనీలు రూ.89 వేల కోట్ల నిధుల సమీకరణకు సెబీ ఆమోదం కోసం ఎదురుచూస్తున్నాయి.

# నవంబర్ లో బ్యాంకుల సెలవులు ఇలా




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నవంబర్ 2024 కోసం బ్యాంక్ సెలవుల జాబితాను విడుదల చేసింది. ఆ లిస్ట్ ప్రకారం, దేశంలోని వివిధ రాష్ట్రాల్లోని బ్యాంకులు ఈ నెలలో 12 రోజులు మూతబడతాయి. దీపావళి, లక్ష్మీపూజ, ఛత్ పూజ, గురునానక్ జయంతి, కార్తీక పౌర్ణమి వంటి పండుగలు, కన్నడ రాజ్యోత్సవం వంటి ప్రాంతీయ విశేషాలు, వారాంతాలు ఈ లిస్ట్‌లో ఉన్నాయి. ప్రాంతీయ పండుగలు, కార్యక్రమాలను బట్టి ఈ సెలవులు ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉంటాయి.

**తేదీ & రాష్ట్రం వారీగా నవంబర్ 2024లో బ్యాంక్ సెలవుల జాబితా**

నవంబర్ 01, 2024 (శుక్రవారం): దీపావళి, కుత్, కన్నడ రాజ్యోత్సవం కారణంగా త్రిపుర, కర్ణాటక, ఉత్తరాఖండ్, జమ్మూ & కాశ్మీర్, మహారాష్ట్ర, మేఘాలయ, సిక్కిం, మణిపూర్‌లలో బ్యాంకులు పని చేయవు.

నవంబర్ 02, 2024 (శనివారం): దీపావళి, లక్ష్మీ పూజ, గోవర్ధన పూజల కారణంగా గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, రాజస్థాన్, సిక్కిం, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్ వంటి ఇతర రాష్ట్రాలలో బ్యాంకులు సెలవు తీసుకుంటాయి. మిగిలిన రాష్ట్రాల్లో బ్యాంకులు పని చేస్తాయి.

నవంబర్ 03, 2024 (ఆదివారం): వారాంతపు సెలవు కారణంగా దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు.

నవంబర్ 07, 2024 (గురువారం): ఛత్ పూజ కోసం పశ్చిమ బెంగాల్, బీహార్, జార?ండ్‌లో బ్యాంకులను క్లోజ్ చేస్తారు.

నవంబర్ 08, 2024 (శుక్రవారం): ఛత్ పూజ, వంగల పండుగ కారణంగా బీహార్, జార?ండ్, మేఘాలయలో బ్యాంకులు పని చేయవు.

నవంబర్ 09, 2024 (శనివారం): రెండో శనివారం కాబట్టి దేశవ్యాప్తంగా బ్యాంక్‌లను మూసేస్తారు.

నవంబర్ 10, 2024 (ఆదివారం): దేశవ్యాప్తంగా సన్ డే హాలిడే.

నవంబర్ 15, 2024 (శుక్రవారం): గురునానక్ జయంతి, కార్తీక పౌర్ణమి, రహస్ పూర్ణిమ సందర్భంగా మిజోరం, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒరిస్సా, చండీగఢ్, ఉత్తరాఖండ్, తెలంగాణ, అరుణాచల్ ప్రదేశ్, రాజస్థాన్, జమ్మూ, ఉత్తరప్రదేశ్, నాగాలాండ్, పశ్చిమ బెంగాల్, న్యూఢిల్లీ, ఛత్తీస్‌గఢ్, జార?ండ్, హిమాచల్ ప్రదేశ్, శ్రీనగర్‌లో బ్యాంకులు మూసి ఉంటాయి.

నవంబర్ 17, 2024 (ఆదివారం): దేశవ్యాప్తంగా ఆదివారం సెలవు.

నవంబర్ 18, 2024 (సోమవారం): కనకదాస జయంతి సందర్భంగా కర్ణాటక రాష్ట్రంలోని అన్ని బ్యాంకులు మూతపడతాయి.

నవంబర్ 23, 2024 (శనివారం): సెంగ్ కుత్స్నెమ్ సందర్భంగా మేఘాలయలోని బ్యాంకులు పని చేయవు. నాలుగో శనివారం కాబట్టి దేశంలోని మిగిలిన రాష్ట్రాల్లోనూ బ్యాంక్‌లు సెలవులో ఉంటాయి.

నవంబర్ 24, 2024 (ఆదివారం): ఆదివారం సందర్భంగా దేశవ్యాప్తంగా బ్యాంక్ గేట్లు తెరుచుకోవు.

**బ్యాంక్ సెలవులను ఎలా వర్గీకరిస్తారు?**

బ్యాంక్ సెలవులను రిజర్వ్ బ్యాంక్ మూడు రకాలుగా వర్గీకరించింది.

రియల్-టైమ్ గ్రాస్ సెటిల్‌మెంట్ (RTGS) హాలిడే: పబ్లిక్ హాలిడేస్ సహా ఇతర బ్యాంక్ సెలవుల్లో కూడా RTGS ద్వారా నగదు బదిలీలు ఏడాది పొడవునా 24/7 అందుబాటులో ఉంటాయి. అంటే కస్టమర్లు బ్యాంక్ బ్రాంచ్‌కు వెళ్లక్కర్లేకుండానే తక్షణమే డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయొచ్చు.

బ్యాంకుల ఖాతాల ముగింపు సెలవు: ఆదివారాలు, రెండు & నాలుగో శనివారాలు, ముందస్తుగా ప్రకటించిన ఇతర సెలవు రోజులు ఈ అకౌంట్ కిందకు వస్తాయి.

నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్ యాక్ట్ ప్రకారం సెలవులు: ఈ పద్దు కింద ఇచ్చే సెలవులు పూర్తిగా ప్రభుత్వ విభాగాలు, బ్యాంకులు, బీమా కంపెనీలు, ఇతర ఆర్థిక సంస్థలకు మాత్రమే వర్తిస్తాయి.

# భారీగా తగ్గిన బంగారం ధరలు




గత కొన్ని రోజులుగా విపరీతంగా పెరిగిన బంగారం ధరలు ఇప్పుడు కాస్త తగ్గుముఖం పట్టిందనే చెప్పొచ్చు. దేశీయ మార్కెట్లో బంగారం ధరలు దిగిరావడం వల్ల.. ఆ ప్రభావం తెలుగు రాష్ట్రాల్లోని జ్యూలరీ మార్కెట్లపై కూడా పడింది. అందుకే బంగారం ధరలు తగ్గినట్లు బులియన్ మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. దీని వల్ల ఇటు తెలంగాణ, అటు ఏపీలో బంగారం ధరలు వెలవెల బోతున్నాయి. 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.80, 400 ఉంది. 22 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ. 73, 700 వద్ద కొనసాగుతోంది. శుక్రవారం నాడు 22 క్యారెట్లకు రూ.700 తగ్గగా.. 24 క్యారెట్ల బంగారం ధర 770 మేర తగ్గింది. ప్రధాన నగరాల్లో గోల్డ్ రేట్స్ ఎలా ఉన్నాయో చూసేద్దాం..

**బంగారం ధరలు** రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ. 80, 550 ఉంది. అలాగే.. 22 క్యారెట్ల పది గ్రాముల తులం పసిడి ధర రూ. 73, 800 వరకు తగ్గింది. చెన్నైలో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ. 80, 400 తగ్గింది. అలాగే.. 22 క్యారెట్ల పది గ్రాముల తులం పసిడి ధర రూ 73, 700 వద్ద కొనసాగుతోంది. బెంగుళూరులో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ. 80, 400 తగ్గింది. అలాగే.. 22 క్యారెట్ల పది గ్రాముల తులం పసిడి ధర రూ. 73, 700 వరకు తగ్గింది. ముంబై గోల్డ్ రేట్స్ చూస్తే.. 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.80, 400 తగ్గింది. అలాగే.. 22 క్యారెట్ల పది గ్రాముల తులం పసిడి ధర రూ. 73, 700 వద్ద కొనసాగుతోంది.
కోల్ కత్తాలో గోల్డ్ రేట్స్ పరిశీలిస్తే.. 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.80, 400 తగ్గింది. అలాగే.. 22 క్యారెట్ల పది గ్రాముల తులం పసిడి ధర( రూ.73, 700 వరకు వద్ద కొనసాగుతోంది.

**తెలుగు రాష్ట్రాల్లో గోల్డ్ రేట్స్ఎలా ఉన్నాయంటే..** హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర(%+శీశ్రీః =ఛ్వ% ) రూ.80, 400 తగ్గింది. 22 క్యారెట్ల పది గ్రాముల తులం పసిడి ధర రూ. 73, 700 ఉంది. విజయవాడలో 24 క్యారెట్ల తుల పసిడి ధర రూ. 80, 400 ఉంది. 22 క్యారెట్ల పది గ్రాముల తులం పసిడి ధర రూ. 73, 700 వద్ద ట్రేడింగ్ లో ఉంది. వైజాగ్‌లో 24 క్యారెట్ల తుల బంగారం ధర రూ. 80, 400 ఉంది. 22 క్యారెట్ల పది గ్రాముల తులం పసిడి ధర రూ. 73, 700 వద్ద ట్రేడింగ్ లో ఉంది.

**వెండి ధరలు** వెండి ధరలు కూడా కాస్త తగ్గినట్లే కనిపిస్తుంది. చెన్నై, హైదరాబాద్, విజయవాడ లో కిలో వెండి ధర(%ఆఞశ్రీజవతీ =ఛ్వ%) రూ. 1.06,000 వరకు తగ్గింది. ఢిల్లీలో రూ. 97,000 ఉంది.

## సిరిసిల్లలో జీ తెలుగు తారల సందడి




హైదరాబాద్: నిరంతరం ఆకట్టుకునే సీరియల్స్, ఆసక్తి కరమైన కార్యక్ర మాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న ఛానల్ జీ తెలుగు. ప్రత్యేక కార్యక్రమాలతో మరింత వినోదం పంచుతున్న జీ తెలుగు తాజాగా సిరిసిల్ల వేదికగా అభిమానులకు అద్భుత అవకాశాన్ని అందించింది. విశేషంగా ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న జీ తెలుగు సీరియల్స్ సీతే రాముడి కట్నం, నిండు నూరేళ్ల సావాసం నటీనటులతోపాటు ఇతర తారలు తమ అభిమానులను నేరుగా కలిసేందుకు 'సీతారాముల నిండు నూరేళ్ల సావాసం' పేరున ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించింది. అభిమానుల కోలాహలంతో ఘనంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమం 'సీతారాముల నిండు నూరేళ్ల సావాసం' నవంబర్ 3న మధ్యాహ్నం 12 గంటలకు, మీ జీ తెలుగులో ప్రసారం కానుంది. జీ తెలుగు ఇటీవల సిరిసిల్లలో ప్రముఖ నటీనటులతో కార్యక్రమాన్ని నిర్వహించి వీక్షకులకు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందించింది. ప్రముఖ యాంకర్ లాస్య వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ కార్యక్రమం ఆద్యంతం ప్రేక్షకులకు వినోదం పంచింది. జీ తెలుగు ప్రేక్షకులను మెప్పిస్తూ విజయవంతంగా కొనసాగుతున్న 'సీతే రాముడి కట్నం', 'నిండు నూరేళ్ల సావాసం' నటీనటులు ఈ వేదికపై నుంచి తమ అభిమానులతో సంభాషించడమే కాకుండా పలు బహుమతులను కూడా పంచి వారి సంతోషంలో పాలుపంచుకున్నారు. సీతే రాముడి కట్నం జోడీ సీత (వైష్ణవి)- రామ్ (సమీర్), %ఠ% మహాలక్ష్మి (మంజుల పరిటాల) నిండు నూరేళ్ల సావాసం అమరేంద్ర (రిచర్డ్ జోస్)- అరుంధతి (పల్లవి గౌడ), అమరేంద్ర (రిచర్డ్ జోస్)- భాగమతి (నిసర్గ) తెరమీదనే కాదు తెర వెనక కూడా తమ మధ్య అనుబంధం ఎలా ఉంటుందో ప్రేక్షకులకు చూపించి వినోదం పంచారు.

## జీ తెలుగులో ఉమ్మడి కుటుంబం 4న ప్రారంభం



హైదరాబాద్ : ఆసక్తికరమైన మలుపులు, ఆకట్టుకునే కథలతో సాగే సీరియల్స్ అందిస్తున్న జీ తెలుగు మరో సరికొత్త సీరియల్ను తన అభిమాన వీక్షకులకు అందించేందుకు సిద్ధమైంది. కుటుంబ సభ్యుల మధ్య అనుబంధం, అనురాగాల నేపథ్యంలో సాగే ఆసక్తికరమైన కథ, కథనంతో రూపొందుతున్న సరికొత్త సీరియల్ 'ఉమ్మడి కుటుంబం'. ఈ సీరియల్లో ఉమ్మడి కుటుంబం విశిష్టత, ప్రాధాన్యం, కుటుంబ సభ్యుల మధ్యనున్న అనుబంధం, ప్రేమ, బాధ్యతలు, అనురాగాలను కొత్తకోణంలో చూపించనున్నారు. ఆకట్టుకునే కథతో రానున్న 'ఉమ్మడి కుటుంబం' నవంబర్ 4న ప్రారంభం కానుందని ప్రకటించింది. జీ తెలుగు అందిస్తున్న కొత్త సీరియల్ 'ఉమ్మడి కుటుంబం' ప్రారంభంతో ప్రస్తుతం ఉన్న ఇతర సీరియళ్ల ప్రసార సమయాల్లో స్వల్ప మార్పులు ఉంటాయి. మధ్యాహ్నం 12 గంటలకు ప్రసారమవుతున్న సీతా రామ ఇక నుంచి మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రసారమవుతుంది. చాలాకాలంగా జీ తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న సూర్యకాంతం సీరియల్ ముగియనుంది.

## 6 నుంచి నివా బుపా హెల్త్ ఇన్సూరెన్స్ ఐపీఓ




ఇటీవల కాలంలో దేశీయ స్టాక్ మార్కెట్లో కి ప్రవేశించేందుకు చాలా కంపెనీలు ఆసక్తి కనబరుస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే పబ్లిక్ ఇష్యూల కోసం సంస్థలు లైన్ కడుతున్నాయి. తాజాగా ప్రముఖ హెల్త్ ఇన్సూరెన్స్ సంస్థ నివా బుపా కంపెనీ లిమిటెడ్ కూడా త్వరలోనే ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ లోకి వచ్చేందుకు రెడీ అయ్యింది. ఐపీఓ ద్వారా దాదాపు రూ. 2,200 కోట్లను ఆ సంస్థ సమీకరించనుంది . ఇందుకు సంబంధించిన సబ్‌స్క్రిప్షన్( నవంబర్ 6న ప్రారంభమై 8న ముగియనుంది. యాంకర్ ఇన్వెస్టర్లకు నవంబర్ 5నే బిడ్డింగ్ విండో తెర్చుకోనుంది. ఇందులో ఆఫర్ ఫర్ సేల్ ద్వారా రూ.1400 కోట్ల నిధుల సేకరణ లక్ష్యాన్ని నిర్దేశించుకోగా, తాజా ఈక్విటీ షేర్ల విక్రయం ద్వారా రూ. 800 కోట్లను సమీకరించనున్నారు. లాట్ సైజ్, షేర్ల ధరను కంపెనీ తొందర్లోనే ప్రకటించనుంది. కాగా బుపా హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ లో ప్రమోటర్లు 89.07 శాతం వాటాను కలిగి ఉన్నారు. అయితే ఐపీఓ ద్వారా సమీకరించే నిధుల్లో కొంత మొత్తాన్ని నికర ఆదాయాన్ని వృద్ధి చేయడానికి, మిగిలిన నిధులను కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నట్లు కంపెనీ వెల్లడించింది.

## సరికొత్త ప్లాన్స్ తెస్తున్న జియో

### రోజుకు రూ. 10 తోనే అన్‌లిమిటెడ్ బెనిఫిట్స్!




ఇటీవలి కాలంలో ప్రముఖ టెలికాం కంపెనీలు రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్- ఐడియా నెట్‌వర్క్ కస్టమర్లు తగ్గిపోతున్నారు. టారిఫ్స్ విపరీతంగా పెంచడమే ఇందుకు ప్రధాన కారణంగా చెప్పొచ్చు. లోక్‌సభ ఎన్నికలు పూర్తయిన కొద్ది రోజులకే వరుసగా టారిఫ్స్ పెంచేశాయి. ముందుగా రిలయన్స్ జియోనే టారిఫ్స్ పెంచుతున్నట్లు ప్రకటించగా.. మరుసటి రోజే ఎయిర్‌టెల్, వొడా- ఐడియా కూడా రేట్లు పెంచుతున్నట్లు వెల్లడించాయి. గరిష్టంగా దాదాపు 25 శాతం వరకు పెరగడంతో కస్టమర్లకు భారీ షాక్ తగిలిందని చెప్పొచ్చు. తప్పనిసరి అయినవారు వీటిల్లోనే కొనసాగుతుండగా.. ఇంకొందరు మాత్రం ఏ మాత్రం అవకాశం వచ్చినా... ప్రభుత్వ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్‌వైపు మళ్లారు. అక్కడ టారిఫ్స్ పెంచలేదు. ఇంకా తక్కువ ధరల్లోనే మంచి రీఛార్జ్ ప్లాన్స్ చవకకు తీసుకొచ్చింది. ఇటీవలి నెలల గణాంకాల్ని పరిశీలిస్తే బీఎస్ఎన్ఎల్ కస్టమర్ల సంఖ్య పెరగ్గా.. ఇదే సమయంలో జియో, ఎయిర్‌టెల్ వంటివి కస్టమర్లను కోల్పోయాయి. ఈ క్రమంలోనే మళ్లీ జియో అప్రమత్తత పాటిస్తోంది. కస్టమర్లను తిరిగి తెచ్చుకునేందుకు లేదా పెంచుకునేందుకు.. కొత్త కొత్త ప్లాన్స్ ప్రకటిస్తోంది. అన్ని వర్గాల అవసరాల్ని తీర్చే దిశగా విభిన్న ప్లాన్స్ ప్రవేశపెడుతోంది. రూ. 999 ధరతో 98 రోజుల వ్యాలిడిటీతో కొత్త ప్లాన్ తెచ్చింది. ఇక్కడ రోజువారీగా 2జిబి డేటా వస్తుంది. దీంతోనే అన్‌లిమిటెడ్ కాలింగ్ సదుపాయం సహా రోజుకు 100 %ూమీ% లు ఉచితంగా పొందొచ్చు. 5%+% డేటా సౌలభ్యం పొందొచ్చు. ఇంకా జియో టీవీ, జియో క్లౌడ్, జియో సినిమా వంటి పలు జియో యాప్స్ యాక్సెస్ పొందుతారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్నటువంటి అత్యంత ఫీచర్- రిచ్ ప్లాన్స్‌లో ఇదొకటిగా ఉంది. ఈ లెక్కన ఇక్కడ రోజుకు రూ. 10 చొప్పున పడుతుందని గుర్తుంచుకోవాలి. అయితే ఫీచర్లు మాత్రం అద్భుతంగా ఉన్నాయి. మరోవైపు రూ. 3599 యాన్యువల్ ప్లాన్ కూడా లాంఛ్ చేసింది జియో. ఇక్కడ 365 రోజుల వ్యాలిడిటీ వస్తోంది. అపరిమిత కాలింగ్, రోజుకు ఉచితంగా 100 ఎస్ఎంఎస్‌లు పంపుకోవచ్చు. ఇక్కడ సంవత్సరం మొత్తంలో ఏకంగా 912.5 జిబి డేటా అందుకుంటారు. రోజుకు 2.5 %+దీ% డేటా ప్లాన్ అన్నమాట. రోజూ ఎక్కువ డేటా అవసరం ఉన్న వారికి ఇది ఉపయుక్తంగా ఉంటుంది. జియోలో పాపులర్ ప్లాన్లలో రూ. 799 ఉంది. ఇక్కడ డైలీ 1.5 జిబి డేటా పొందొచ్చు. 84 రోజుల వ్యాలిడిటీతో జియో టీవీ, జియో సినిమా సబ్‌స్క్రిప్షన్ వస్తుంది. అన్‌లిమిటెడ్ కాలింగ్, డైలీ 100 ఎస్ఎంఎస్ సదుపాయం ఉంటుంది.

## గూగుల్‌కు పోటీగా చాట్‌జీపీటీ సెర్చ్‌ఇంజిన్

జనరేటివ్ ఏఐ చాట్‌బాట్ చాట్‌జీపీటీ మాతృ సంస్థ ఓపెన్ ఏఐ మరో కొత్త ఫీచర్‌ను తీసుకొచ్చింది. ఇన్నాళ్లు ప్రశ్నలకు సమాధానాలు మాత్రమే ఇస్తూ వస్తున్న చాట్‌జీపీటీలో సెర్చ్ ఇంజిన్ సామర్థ్యాలను జోడించింది. సెర్చ్ ఇంజిన్ విషయంలో గూగుల్ గుత్తాధిపత్యం కొనసాగుతున్న వేళ ఈ ఫీచర్‌ను తీసుకురావడం గమనార్హం. ఈ కొత్త ఫీచర్ ద్వారా యూజర్లు ఇకపై తక్షణమే, వెబ్‌లింక్స్‌తో కూడిన రియల్‌టైమ్ సమాచారాన్ని అందుకోవచ్చని ఓపెన్ ఏఐ తెలిపింది. ఇంతకుముందులా సెర్చ్ ఇంజిన్‌పై ఆధారపడాల్సిన అవసరం ఉండబోదని పేర్కొంది. చాట్‌జీపీటీ హోమ్‌పేజీలో కొత్తగా సెర్చ్‌ఆప్షన్ కనిపించనుంది. అక్కడినుంచి క్రికెట్ స్కోర్లు, వార్తలు, స్టాక్స్ వంటి సమాచారాన్ని పొందొచ్చని కంపెనీ తెలిపింది. కొత్త సదుపాయం చాట్‌జీపీటీ.కామ్ వెబ్‌సైట్‌తో పాటు మొబైల్ యాప్‌లోనూ లభ్యమవుతుందని ఓపెన్‌ఏఐ తెలిపింది. ప్రస్తుతానికి చాట్‌జీపీటీ ప్లస్, టీమ్ యూజర్లు, సెర్చ్‌జీపీటీ వెయిట్ లిస్ట్ యూజర్లకు నేటినుంచే ఈ సదుపాయం అందుబాటులోకి తెస్తున్నట్లు కంపెనీ తెలిపింది. ఎంటర్‌ప్రైజెస్, ఎడ్యుకేషనల్ యూజర్లు కొన్ని వారాల్లో ఈ సదుపాయాన్ని అందుకోనున్నారు. చాట్‌జీపీటీని ఉచితంగా వినియోగించే వారికి కూడా మరికొన్ని నెలల్లో ఈ సదుపాయాన్ని తీసుకురానున్నట్లు ఓపెన్ ఏఐ తెలిపింది. చాట్‌జీపీటీలో ఇన్నాళ్లు ఏదైనా అడిగితే డేటాబేస్‌లో ఉండే సమాచారాన్ని మాత్రమే అందించేది. ఇకపై ఏవైనా ప్రశ్నలు అడిగితే వెబ్‌లో అందుబాటులో ఉన్న సమాచారాన్ని అందిస్తుంది. ఫాలో-అప్ ప్రశ్నలకూ సమాధానం ఇస్తుంది. వాతావరణం, స్టాక్స్, స్పోర్ట్స్, న్యూస్, మ్యాప్స్ కోసం ఓపెన్‌ఏఐ సంస్థ.. ఫైనాన్షియల్ టైమ్స్, టైమ్ మ్యాగజైన్, బిజినెస్ ఇన్‌సైడర్ వంటి సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. వాస్తవానికి తొలుత ఈ సెర్చ్ ఇంజిన్‌ను వేరే ప్రొడక్ట్‌గా తీసుకొస్తారంటూ వార్తలు వచ్చాయి. సెర్చ్ జీపీటీ పేరిట ప్రోటోటైప్‌ను ఎంపిక చేసిన యూజర్లకు అందించింది. తాజాగా చాట్‌జీపీటీలోనే దీన్ని జోడించడం గమనార్హం.

సూర్య
హైదరాబాద్
ఆదివారం
3 నవంబర్ 2024


# అమెరికా నుంచి మస్క్‌కు బహిష్కరణ ముప్పు?



వాషింగ్టన్ : ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ అమెరికా ఎన్నికల్లో చురుగ్గా వ్యవహరిస్తున్నారు. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ కోసం విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన అమెరికాలో అక్రమంగా నివాసం ఉన్నారంటూ కొన్ని కథనాలు వెలువడ్డాయి. అవి నిజమని తేలితే.. మస్క్‌కు బహిష్కరణ ముప్పు ఉండొచ్చన్న వార్తలు వచ్చాయి. అవన్నీ తనను అణచివేసేందుకు రాజకీయంగా ప్రేరేపితమైన ప్రయత్నాలంటూ ఆయన స్పందించారు. 1990ల్లో ఎలాన్ మస్క్ తన ఉద్యోగ జీవిత ప్రారంభంలో అమెరికాలో అక్రమంగా నివాసం ఉన్నారంటూ వార్తలు వచ్చాయి. అవే నిజమైతే.. మస్క్ బహిష్కరణకు గురికావొచ్చు లేకపోతే ఆయన అమెరికా పౌరసత్వం రద్దు కావొచ్చంటూ న్యాయ నిపుణులు అభిప్రాయం వ్యక్తంచేశారు. దక్షిణాఫ్రికాలో జన్మించిన మస్క్‌కు తన తల్లిద్వారా కెనడా పౌరసత్వం లభించింది. ఇప్పుడాయన అమెరికా పౌరుడిగా ఉన్నారు. ఇక ఈ వార్తలపై మస్క్ ఎక్స్ వేదికగా స్పందించారు. "నవంబర్ ఐదున జరిగే ఎన్నికల్లో డెమోక్రాట్లు గెలిస్తే.. నన్ను అణచివేసేందుకు చేయాల్సిందంతా చేస్తారు. నేను అదే విషయం చెప్తుంటే ఆ మాటలను ఇంకా చాలామంది నమ్మడం లేదు" అని పేర్కొన్నారు.

# మళ్లీ పేట్రేగిన కెనడా



● హోంమంత్రి అమిత్ షాపై కెనడా మంత్రి ఆరోపణలు

● తీవ్రంగా ఖండించిన భారత ప్రభుత్వం



డిల్లీ: భారత్‌తో దౌత్యసంబంధాలు క్షీణిస్తున్నా కెనడా వైఖరి మారడం లేదు. మరోసారి పేట్రేగిపోయింది. ఆ దేశ మంత్రి ఒకరు కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై అసంబద్ధ ఆరోపణలు చేశారు. దీనిని భారత్ తీవ్రంగా ఖండించింది. కెనడా హైకమిషన్ ప్రతినిధిని పిలిపించి తీవ్ర నిరసన వ్యక్తంచేసింది. కెనడాలో ఖలిస్థానీ సానుభూతిపరులపై దాడుల వెనక భారత పాత్ర ఉందంటూ ఆ దేశ మంత్రి ఒకరు ఆరోపణలు చేశారు. అవి అసంబద్ధమైనవని, నిరాధారమైనవని భారత్ కొట్టిపారేసింది. "ఈ వ్యవహారంలో కెనడా అధికారికి సమన్లు జారీ చేశాం. ఇటీవల అట్టావాలో పబ్లిక్ సేఫ్టీ అండ్ నేషనల్ సెక్యూరిటీకి సంబంధించిన స్టాండింగ్ కమిటీ ముందు కేంద్ర హోం మంత్రి అమిత్‌షాపై కెనడా డిప్యూటీ మంత్రి డేవిడ్ మోరిసన్ నిరాధారణమైన ఆరోపణలు చేశారు.

దానిపై తీవ్ర నిరసన వ్యక్తం చేశాం. అలాంటి బాధ్యతారాహిత్యమైన ప్రవర్తన దౌత్యపరమైన సంబంధాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది" అని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ వెల్లడించారు. ఇదిలా ఉంటే.. మోరిసన్ వ్యాఖ్యలపై అమెరికా స్పందించింది. ఆ ఆరోపణలు ఆందోళనకరమని, దీనిపై తాము కెనడా ప్రభుత్వంతో సంప్రదింపులు చేస్తున్నామని తెలిపింది. ఖలిస్థానీ అనుకూలవాది నిజ్జర్ హత్య వెనుక భారత ప్రభుత్వ ఏజెంట్ల హస్తం ఉందంటూ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో గతేడాది చేసిన వ్యాఖ్యలతో ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు భగ్గుమన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఇటీవల నిజ్జర్ హత్య కేసు అనుమానితుల జాబితాలో భారత హైకమిషనర్ సంజయ్‌కుమార్ వర్మ పేరును చేర్చడంతో ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఈ పరిణామాల నేపథ్యంలో సంజయ్ వర్మ సహా ఆ దేశంలోని మన దౌత్యవేత్తలను భారత్ వెనక్కి రప్పించింది. అదే సమయంలో దిల్లీలోని కెనడా తాత్కాలిక హైకమిషనర్ సహా ఆరుగురు దౌత్యవేత్తల్ని బహిష్కరించిన విషయం తెలిసిందే.

# కన్సర్వేటివ్ పార్టీ కొత్త నాయకురాలిగా కెమి బాడెనోచ్



లండన్: గత జులైలో జరిగిన బ్రిటన్ అధ్యక్ష ఎన్నికల్లో పరాజయం పాలైన కన్సర్వేటివ్ పార్టీ దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించింది. పార్టీ రథసారథిగా కొత్త నాయకురాలిని ఎన్నుకుంది. ఆ పార్టీ ప్రతిపక్ష నేతగా కెమి బాడెనోచ్ ఎన్నికయ్యారు. ప్రస్తుతం ప్రతిపక్షనేతగా ఉన్న రిషి సునాక్ ఆ బాధ్యతల నుంచి వైదొలగనున్నారు. ఈ మేరకు శనివారం నిర్వహించిన పార్టీ సంస్థాగత ఎన్నికల్లో పార్టీ నేతలంతా కలిసి ఆమెను ఎన్నుకున్నారు. 2016 నుంచి ఐదుసార్లు పార్టీ నేతగా ఎంపికైన జెన్‌రిక్‌ను దాటి ఆమె పార్టీ నేతల అభిమానాన్ని చూరగొన్నారు. బాడెనోచ్‌కు 53,806 ఓట్లు రాగా.. 41,388 ఓట్లతో జెన్‌రిక్ రెండో స్థానంలో నిలిచారు. " అనంతరం ఆమె మాట్లాడుతూ.. మన ముందున్న లక్ష్యం చాలా కఠినమైనది. అయినప్పటికీ.. ప్రతిపక్ష స్థానంలో ఉన్న మనం.. ప్రజల తరఫున పోరాడేందుకు సిద్ధంగా ఉండాలి. అధికార లేబర్ పార్టీ ఆగడాలను ఎండగట్టాలి" అని పార్టీ సభ్యులకు సూచించారు. కన్సర్వేటివ్ పార్టీకి నాయకత్వం వహించబోతున్న తొలి నల్లజాతి మహిళగా బాడెనోచ్ నిలిచారు. ఇప్పటి వరకు ఆ పార్టీకి ముగ్గురు మహిళా నేతలు నాయకత్వం వహించగా.. బాడెనోచ్ నాలుగో మహిళ.

# అమెరికాలో లారెన్స్ బిష్ణోయ్ సోదరుడు



● భారత్ రప్పించేందుకు రంగం సిద్ధం

ముంబై : గ్యాంగ్ స్టర్ లారెన్స్ బిష్ణోయ్ సోదరుడు అన్మోల్ బిష్ణోయ్ అమెరికాలో ఉన్నట్లు ముంబై క్రైమ్ బ్రాంచ్ పోలీసులకు సమాచారం అందింది. దాంతో, అన్మోల్ బిష్ణోయ్ ను అమెరికా నుంచి రప్పించే ప్రక్రియను పోలీసులు ప్రారంభించారు. బాబా సిద్ధిఖీ హత్య, సల్మాన్ ఖాన్ కు బెదిరింపుల్లో అన్మోల్ సిద్ధిఖీ కీలక పాత్ర పోషించారు.

**కీలక నేరాల్లో నిందితుడు :** సల్మాన్ ఖాన్ఇంటి వెలుపల జరిగిన కాల్పుల ఘటనలో ప్రమేయం ఉందని, ఎన్సీపీ సీనియర్ నేత బాబా సిద్ధిఖీ హత్యలో కీలక పాత్ర పోషించాడని అన్మోల్ బిష్ణోయ్ పై ఆరోపణలు వచ్చాయి. సల్మాన్ ఖాన్ ఇంటి కాల్పుల కేసుకు సంబంధించి అన్మోల్ అప్పగింతను ప్రారంభించాలనే తమ ఉద్దేశాన్ని ముంబై పోలీసులు అక్టోబర్ 16 న కోర్టుకు సమర్పించిన తరువాత అన్మోల్ బిష్ణోయ్ ను అమెరికా నుండి అప్పగించడంపై తాజా అప్ డేట్ వచ్చింది. **రెడ్‌కార్నర్ నోటీసులు :** అన్మోల్ బిష్ణోయ్ అరెస్టుకు మహారాష్ట్ర కంట్రోల్ ఆఫ్ ఆర్గనైజ్డ్ క్రైమ్ యాక్ట్ కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. అంతేకాకుండా విదేశాల్లో అతడి కోసం గాలింపు చర్యలు చేపట్టడానికి రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించింది. లాంఛనాలు పూర్తి చేయడానికి కొన్ని కోర్టు పత్రాల కోసం వేచి చూస్తున్నామని, ఆ తర్వాత తదుపరి చర్యల కోసం అధికారిక ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని ముంబై పోలీసు అధికారులు తెలిపారు.

**రూ.10 లక్షల రివార్డు :** గ్యాంగ్ స్టర్ లారెన్స్ బిష్ణోయ్ సోదరుడు అన్మోల్ బిష్ణోయ్ ను అరెస్టు చేయడానికి సహకరించిన వారికి జాతీయ దర్యాప్తు సంస్థ రూ.10 లక్షల రివార్డు ప్రకటించింది. అమెరికా నుంచి అతడిని తరలించే ప్రక్రియను క్రమబద్ధీకరించడానికి, క్రైమ్ బ్రాంచ్ కోర్టు పత్రాల సర్టిఫైడ్ కాపీలు కూడా అవసరమని క్రైమ్ బ్రాంచ్ అధికారులు తెలిపారు.

**అన్మోల్ బిష్ణోయ్ ఎవరు? :** అన్మోల్ బిష్ణోయ్ జైలులో ఉన్న గ్యాంగ్ స్టర్ లారెన్స్ బిష్ణోయ్ సోదరుడు, అతను దోపిడీ, హత్యతో సహా అనేక క్రిమినల్ అభియోగాలను ఎదుర్కొంటున్నాడు. అన్మోల్ బిష్ణోయ్ 2022లో నమోదైన రెండు కేసుల్లో ఎన్ఐఏ నిఘాలో ఉన్నాడు. సల్మాన్ ఖాన్ నివాసం వెలుపల జరిగిన కాల్పుల ఘటనకు సంబంధించి ఆయన నిందితుడిగా ఉన్నాడు. అన్మోల్ బిష్ణోయ్ గురించి ఏదైనా సమాచారం ఉన్నవారు ఇన్ ఫార్మర్ గా ముందుకు రావాలని పోలీసు అధికారులు కోరారు.

# ప్రశాంత్ కిషోర్ పార్టీ గుర్తు "స్కూల్ బ్యాగ్"



న్యూఢిల్లీ : ప్రశాంత్ కిషోర్ కు చెందిన "జన్ సురాజ్" పార్టీ గుర్తుగా "స్కూల్ బ్యాగ్" ను ఎన్నికల సంఘం కేటాయించింది. ప్రస్తుతం జరగనున్న బీహార్(ఉప ఎన్నికల్లో ఈ గుర్తుపై జన్ సురాజ్ పోటీ చేయబోతుంది. తరారీ, రామ్‌గఢ్, బెలగంజ్, ఇమామ్‌గంజ్ అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను కూడా ప్రకటించడమే కాకుండా ప్రశాంత్ కిషోర్ విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. కాగా శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తమ పార్టీ గుర్తుగా 'స్కూల్ బ్యాగ్'ను ఎందుకు ఎంచుకున్నారో వివరించారు. గత 35 ఏళ్లలో ఆర్జేడీ, జేడీయూ అధ్యక్షులు లాలూ ప్రసాద్ యాదవ్, నితీశ్ కుమార్ ప్రభుత్వ పాలనలో బీహార్లో పిల్లలు బడి మానేసే విధంగా వారిని కాదు పేదరికంలోకి నెట్టి, వారిని బాల కార్మికులుగా మార్చారని విమర్శించారు. బీహార్ ప్రజల పేదరికాన్ని అంతం చేయాలన్నా, వలసలు ఆగాలన్నా స్కూల్ బ్యాగ్ ఒక్కటే మార్గమన్నది జన్ సురాజ్ ఆలోచన అన్నారు. అందుకే ఎన్నికల చిహ్నంగా స్కూల్ బ్యాగ్‌ను ఎంచుకున్నామని ఆయన వెల్లడించారు. మరోవైపు కులం, ఉచిత రేషన్ ఆధారంగా రాజకీయ పార్టీలకు మద్దతు ఇవ్వడం మానేయాలని బీహార్ ప్రజలను ప్రశాంత్ కిషోర్ కోరారు. రాష్ట్రంలో కొనసాగుతున్న వెనుకబాటుకు ఈ విధమైన ఓటింగ్ ప్రవర్తనే కారణమని ఆరోపించారు. మీకు, మీ పిల్లలకు మంచి భవిష్యత్తు కావాలంటే మీరు 'జాత్', 'భాత్' కు ఓటు వేయడం మానాలని బీహార్ ప్రజలకు ప్రశాంత్ కిషోర్ పిలుపునిచ్చారు.

# పుతిన్‌కు తోడవుతున్న కిమ్



● రష్యాకు సపోర్టుగా ఉత్తర కొరియా సైన్యం

● పుతిన్ అణుబాంబు హెచ్చరికల మధ్య కలకలం

వాషింగ్టన్: ప్రపంచంలో ప్రమాదకరమైన దేశాధినేతల్లో ఇద్దరు అయిన రష్యా ప్రెసిడెంట్ పుతిన్, ఉత్తర కొరియా నియంత కిమ్ యుద్ధంలో చేతులు తలిపారు. ఉక్రెయిన్ పై రష్యా చేస్తున్న పోరాటానికి ఉత్తర కొరియా తరపున పదివేల మంది వరకూ సైనికుల్ని పంపాలని నిర్ణయించింది. ఉక్రెయిన్‌తో రెండున్నరేళ్లుగా రష్యా యుద్ధం చేస్తోంది. ఈ యుద్ధంలో రష్యా కొన్ని వేల మంది సైనికుల్ని కోల్పోయినట్లుగా ప్రచారం జరుగుతోంది. ఇలాంటి సమయంలో సైనికుల కొరత ఏర్పడిందేమో కానీ తానున్నానంటూ మిత్రుడు కిమ్ స్నేహ హస్తం అందించారు. కిమ్ జోంగ్ ఉన్ క్రూరమైన ఉత్తరకొరియా నియంతగా పేరు పొందారు. ఆయనకు చైనా, రష్యాతో తప్ప ఏ దేశంతోనూ సంబంధాలు ఉండవు. ఆ రెండు దేశాల అధినేతలో ఫ్రెండ్ షిప్ కొనసాగిస్తారు. వెళ్తే ఆయన పర్యటనలు ఆ రెండు దేశాలకే ఉంటాయి. ఆ దేశాల అధ్యక్షులే ఉత్తరకొరియాకు వెళ్తారు. డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడు గా ఉన్నప్పుడు ఆయనతో చర్చలు జరిపారు కానీ ఏ మాత్రం వర్కవుట్ కాలేదు. ఇద్దరూ విచిత్రంగా తిట్టుకునేవారు. ఆ ఎపిసోడ్ అలాగే ఉండగానే రష్యా కోసం ఉత్తర కొరియా సైనికుల్ని పంపాలని నిర్ణయించుకున్నారు. ఓ వైపు దక్షిణ కొరియా తమ దేశంపై యుద్ధం చేస్తుందేమోనని.. తమ నాయకుడిపై హత్యాయత్నం చేస్తున్నారేమోనని ఉత్తర కొరియా సైన్యం అనుమానిస్తోంది. అందుకే తమ దేశ సరిహద్దుల్ని రోడ్డు, రైలు మార్గాల్ని తవ్వేశారు. దక్షిణ కొర్యి తమ దేశంపై దండెత్తాలని చూస్తే అణుబాంబులు వేస్తామని హెచ్చరికలు చేస్తూ ఉంటారు. మరో వైపు పుతిన్ కూడా అదే చెబుతున్నారు. ఉక్రెయిన్ కు అతి పెద్ద ఆయుధాలు ఇవ్వాలని ఇటీవల నాటో కూటమి నిర్ణయించింది. ఈ నిర్ణయంపై పుతిన్ ఫైర్ అవుతున్నారు. తమ దేశంపై దాడి చేయడానికి ఆయుధాలిచ్చే దేశాలు కూడా తమకు శత్రువులేనని వాటిపై అణుబాంబులు వేయడం తమ విధానంలో భాగమేనని కూడా ప్రకటించుకున్నారు. అలా చేయడమే కాదు.. అణుబాంబులు వేసేందుకు ప్రాక్టీస్ కూడా చేస్తున్నారు. ఈ క్రమంలో ఉత్తర కొరియా కూడా రష్యాతో చేతులు కలుపుతోంది. ఓ వైపు మధ్య ప్రాచ్యంలో అల్లకల్లోలం కొనసాగుతోంది. ఇలాంటి సమయంలో అన్ని దేశాలు ఒకే సారిఉద్రిక్త పరిస్థితులు తీసుకు వస్తే అది మూడో ప్రపంచ యుద్ధానికి దారి తీస్తుంది. అణు అస్త్రాలు ఉన్న ఉత్తరకొరియా, రష్యా అధ్యక్షులు తర్వాత ఏం జరుగుతుందా అన్న అంశాలను పట్టించుకోరు. అందుకే ప్రపంచం అంతా ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న ఆందోళనలో ఉంది.

# శ్రీ కపిలేశ్వరాలయంలో విశేషపూజ హోమ మహోత్సవాలు ప్రారంభం



తిరుపతి : తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో శనివారం గణపతి హోమంతో విశేషపూ జహోమ మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆల యంలో నెల రోజుల పాటు హోమ మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. గణపతి హోమం చేయడం వల్ల జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగుతాయని అర్చకులు తెలిపారు. ఈ సందర్భంగా ఉద యం పంచమూర్తులకు పాలు, పెరుగు, తేనె, చందనం, విభూదితో విశేషంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం గణపతిపూజ, పుణ్యాహవచనం, వాస్తుపూజ, పర్యగ్నికరణం, మృత్సంగ్రహణం, అంకురార్పణ, కలశస్థాపన, అగ్నిప్రతిష్ఠ, గణపతి హోమం, లఘుపూర్ణాహుతి నిర్వహించనున్నారు. నవంబరు 3, 4వ తేదీలలో కూడా గణపతి హోమం జరుగనుంది.

**నవంబరు 5వ తేదీ నుంచి శ్రీ సుబ్రమణ్యస్వామివారి హోమం :**

నవంబరు 5 నుండి 7వ తేదీ వరకు శ్రీసుబ్రమణ్య స్వామివారి హోమం మూడు రోజుల పాటు ఘనంగా జరుగనుంది. నవంబరు 7న సాయంత్రం 5.30 గంటలకు శ్రీ సుబ్రమణ్యస్వామివారి కల్యాణం నిర్వహిస్తారు. అదేవిధంగా నవంబరు 8న శ్రీ దక్షిణామూర్తి స్వామివారి హోమం, నవంబరు 9న శ్రీ నవగ్రహ హోమం జరుగనున్నాయి. నవంబరు 10 నుంచి 18వ తేదీ వరకు శ్రీ కామాక్షి అమ్మవారిహోమం(చండీహోమం), నవంబరు 19 నుంచి 29వ తేదీ వరకు శ్రీ కపిలేశ్వర స్వామివారి హోమం(రుద్రహోమం) నిర్వహించనున్నారు. నవంబరు 29న శ్రీ శివపార్వతుల కల్యాణం చేపడతారు. నవంబరు 30న శ్రీకాలభైరవ స్వామివారి హోమం, డిసెంబరు 1న శ్రీచండికేశ్వరస్వామివారి హోమం, త్రిశూలస్నానం, పంచమూర్తుల తిరువీధి ఉత్సవం నిర్వహించనున్నారు. గృహస్తులు రూ.500/- చెల్లించి ఒక రోజు హోమంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, అన్నప్రసాదం అందజేస్తారు. పవిత్రమైన కపిలతీర్థంలోని శ్రీకపిలేశ్వరస్వామివారి క్షేత్రంలో హోమాల్లో పాల్గొనడం ఎంతో పుణ్యఫలమని అర్చకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ దేవేంద్రబాబు, ఏఈవో శ్రీ సుబ్బరాజు, సూపరింటెండెంట్లు శ్రీ కృష్ణవర్మ, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ బాలక్రిష్ణ, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మిమ్మల్ని కోలుకోలేని దెబ్బ కొడతాం



● ఇజ్రాయెల్, అమెరికాలను హెచ్చరించిన ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ

ఇరాన్ : ఇరాన్ సైనిక స్థావరాలు, క్షిపణి తయారీ కేంద్రాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ ప్రతీకార దాడులకు పాల్పడటంపై ఆ దేశ సుప్రీంలీడర్ అయతొల్లా అలీఖమేని మండిపడ్డారు. తమ దేశంతోపాటు మిత్రపక్షాలపై దాడికి దిగితే తీవ్రంగా ప్రతిస్పందిస్తామని ఇజ్రాయెల్ అమెరికా లను హెచ్చరించారు. ఇరాన్, రెసిస్టెన్స్ ఫ్రంట్ విషయంలో ఇజ్రాయెల్, అమెరికాలు చేస్తున్న పనులకు కచ్చితంగా మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. "శత్రువులు జియోనిస్టులు అయినా అమెరికా అయినా, ఇరాన్, రెసిస్టెన్స్ ఫ్రంట్ విషయంలో వారు చేస్తున్న పనులకు తగిన ఫలితం అనుభవిస్తారు. మళ్లీ మాపై దాడులకు యత్నించిన వారిని కోలుకోలేని దెబ్బ కొడతాం" అని ఖమేనీ వీడియో సందేశంలో పేర్కొన్నారు. అక్టోబరు 1న టెల్‌అవీవ్‌పై దాదాపు 200 క్షిపణులతో ఇరాన్ విరుచుకుపడింది. దీనికి ప్రతీకారంగా ఇరాన్ సైనిక స్థావరాలు, క్షిపణి తయారీ కేంద్రాలపై ఇజ్రాయెల్ దాడులు చేసింది. ఇటీవల ఇజ్రాయెల్ చేసిన దాడికి ఇరాన్ ప్రతీకారం తీర్చుకొనేందుకు సిద్ధమవుతోంది. ఈ విషయాన్ని న్యూయార్క్ టైమ్స్ వెల్లడించింది.

ఈ పత్రిక కథనం ప్రకారం.. ఇజ్రాయెల్‌లోని ఏయే లక్ష్యాలను ఢీకొట్టాలో.. ఇప్పటికే టెహ్రాన్ నిర్ణయించింది. దాడి ప్రణాళికను మాత్రం అమెరికా అధ్యక్ష ఎన్నికలైన తర్వాతే అమలుపరచాలని భావిస్తోంది. ఇటీవల ఓ సమావేశం సందర్భంగా ప్రతిదాడికి సిద్ధంగా ఉండాలని సైనిక అధికారులను ఇరాన్ సుప్రీం నేత ఖమేనీ ఆదేశించినట్లు తెలుస్తోంది. మరోవైపు ఇరాక్ భూభాగం నుంచి ఇరాన్ తన అనుకూల మిలిటెంట్లతో దాడి చేయించొచ్చని ఇజ్రాయెల్ నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి.

## 5న పెద్ద శేష వాహనంపై మలయప్ప స్వామి దర్శనం



తిరుమల : తిరుమలలో నవంబరు 5వ తేదీన నాగుల చవితి పర్వదినం సందర్భంగా పెద్దశేష వాహనంపై రాత్రి 7 నుండి 9 గంటలవరకు శ్రీ మలయప్పస్వామివారు ఉభయ దేవేరులతో కలిసి దర్శనమివ్వనున్నారు. సర్పరాజైన ఆదిశేషువు జగన్నాథునికి నివాస భూమిగా, తల్పంగా, సింహాసనంగా స్వామివారికి విశేష సేవలందించినట్లు పురాణాలు చెబుతున్నాయి. శ్రీ వేంకటేశ్వరస్వామి సహస్రనామాలలో శేషసాయి, శేషస్తుత్యం, శేషాద్రి నిలయం అంటూ నిత్య పూజలు అందుకుంటున్నారు. అటు రామావతారంలో లక్ష్మణుడిగా, కృష్ణావతారంలో బలరామునిగా స్వామివారికి అత్యంత సన్నిహితునిగా వ్యవహరించే ఆదిశేషువు శ్రీ వైకుంఠంలోని నిత్యసూరులలో ఆద్యుడు. ఈ విధంగా స్వామివారు, దాసభక్తికి మారురూపంగా నిలిచే తన ప్రియ భక్తుడైన శ్రీ ఆదిశేషుడిపై ఉభయదేవేరులతో కూడి తిరువీధులలో విహరిస్తూ భక్తులకు అభయమివ్వడమే కాకుండా శరణాగతి ప్రపత్తిని కూడా సాక్షాత్కరింపచేస్తాడు. అందుకే బ్రహ్మోత్సవ వాహన సేవలలో కూడా తొలి ప్రాధాన్యత ఆదిశేషునికే ఆ భగవంతుడు ప్రసాదించాడు.

# భారతీయ సంస్థలపై అమెరికా ఆంక్షలు

● స్పందించిన విదేశాంగశాఖ



డిల్లీ: ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యాకు సైనిక పరంగా తోడ్పడుతున్న భారత్‌కు చెందిన పలు సంస్థలపై అమెరికా ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించిన జాబితాను కూడా విడుదల చేసింది. దీనిపై తాజాగా భారత విదేశాంగ శాఖ స్పందించింది. సమస్యల పరిష్కారానికి అమెరికా అధికారులతోనూ సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది. ఎగుమతి నియంత్రణ నిబంధనలపై భారతీయ కంపెనీలకు అవగాహన కల్పించేందుకు సంబంధిత విభాగాలు, ఏజెన్సీలతో కలిసి పనిచేస్తున్నట్లు వెల్లడించింది. కాగా.. రష్యా యుద్ధానికి సహకరించేలా ఉత్పత్తులు, సేవల్ని అందించడంతో పాటు ఆంక్షల్ని తప్పించుకునేందుకు ఆ దేశానికి సహకరిస్తున్నాయని తప్పు పడుతూ 398 సంస్థలపై అమెరికా ఇటీవల ఆంక్షలు విధించింది. చైనాతో ఒప్పందం ప్రకారం.. డెప్సాంగ్, డెమ్‌చోక్‌లలో పెట్రోలింగ్ మొదలైందని విదేశాంగశాఖ పేర్కొంది. ఈ జాబితాలోని సంస్థల్లో రష్యా, చైనా, భారత్‌తో పాటు మరో డజను ఇతర దేశాలకు చెందినవి ఉన్నాయి. అమెరికా ఆర్థిక శాఖ విడుదల చేసిన జాబితాలో భారత్‌కు చెందిన అబార్ టెక్నాలజీస్ అండ్ సర్వీసెస్, డెన్వాస్ సర్వీసెస్, ఎమ్‌సిస్‌టెక్, గ్యాలక్సీ బేరింగ్స్ లిమిటెడ్, ఆర్బిట్ ఫిన్‌ట్రేడ్ ఎల్ఎల్‌పీ, ఇన్నోవియో వెంచర్స్, కేడీజీ ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్, ఖుష్బూ హానింగ్, లోకేశ్ మెషిన్స్ లిమిటెడ్, పాయింటర్ ఎలక్ట్రానిక్స్, ఆర్ఆర్‌జీ ఇంజినీరింగ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, షార్ప్‌లైన్ ఆటోమేషన్ ప్రైవేట్ లిమిటెడ్, శౌర్య ఏరోనాటిక్స్, శ్రీజీ ఇంపెక్స్, శ్రేయా లైఫ్ సైన్సెస్ ఉన్నాయి. 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం మొదలయ్యాక విధించిన వేలకొద్దీ ఆంక్షల్ని తప్పించుకునేలా రష్యాకు ఈ దేశాల కంపెనీలు సహకరిస్తున్నాయని అమెరికా మండిపడుతోంది.

## 9 నుండి డిసెంబర్ 21వ తేదీ వరకు

# యూరప్‌లో శ్రీనివాస కళ్యాణాలు



తిరుపతి, : టీటీడీ ఆధ్వర్యంలో ఈ ఏడాది నవంబర్, డిసెంబర్ నెలల్లో యూకే, ఐర్లాండ్, యూరప్‌లోని 8 దేశాల్లోని 13 నగరాల్లో శ్రీ శ్రీనివాస కళ్యాణాలను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు శ్రీ సూర్య ప్రకాష్ వెలగా మరియు శ్రీ కృష్ణ జవాజీ జర్మనీ, ఫ్రాంక్‌ఫర్ట్ నుండి టీటీడీ ఈవో శ్రీ జె శ్యామలరావును మంగళవారం ఉదయం తిరుపతి పరిపాలన భవనంలోని ఈవో ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి, శ్రీనివాస కళ్యాణాలలో పాల్గొనాల్సిందిగా ఆహ్వానించారు. అనంతరం వారు యూకే, ఐర్లాండ్, యూరప్‌లోని 8 దేశాల్లోని 13 నగరాల్లో నవంబర్ 9 నుంచి డిసెంబర్ 21 వరకు టీటీడీ సహకారంతో స్థానిక స్వచ్ఛంద, సాంస్కృతిక సంస్థలతో కలిసి ఏపీ ఎన్ ఆర్ టీ ఎస్ శ్రీనివాస కళ్యాణాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఈవోకు తెలిపారు. కాగా ఈ తిరు కళ్యాణ కార్యక్రమాలని టీటీడీ వేదపండితులు వైఖానస ఆగమ సంప్రదాయం ప్రకారం పూజలు నిర్వహించనున్నారు.

**యూకే, ఐర్లాండ్‌మరియు ఐరోపాలలో శ్రీనివాస కళ్యాణాల వివరాలు:**

నవంబర్ 9 బెల్ఫాస్ట్, ఐర్లాండ్. నవంబర్ 10- డబ్లిన్, ఐర్లాండ్. నవంబర్ 16- బేసింగ్‌స్టోక్, యూకే. నవంబర్ 17 ఐండ్‌హోవెన్, నెదర్లాండ్స్. నవంబర్ 23- హాంబర్గ్, జర్మనీ. నవంబర్ 24 పారిస్, ఫ్రాన్స్. నవంబర్ 30- వార్సా పోలాండ్. డిసెంబర్ 1 స్టాక్‌హోమ్, స్వీడన్.
మిల్టన్ కీన్స్, యూకే 7వ డిసెంబర్ 2024. డిసెంబర్ 8 గ్లౌసెస్టర్, యూకే. డిసెంబర్ 14 ఫ్రాంక్‌ఫర్ట్, జర్మనీ. డిసెంబర్ 15- బెర్లిన్, జర్మనీ. డిసెంబర్ 21.జ్యూరిచ్, స్విట్జర్లాండ్.

# నేటి నుంచి కేదార్‌నాథ్ ఆలయం బంద్

● ఆరునేలలపాటు మూసివేత నిర్ణయం



ధామ్: కేదార్‌నాథ్ ధామ్ ఆలయ తలుపులు ఆదివారం మూసివేయనున్నారు. అయితే శీతాకాలం వస్తున్న నేపథ్యంలో తగిన ఆచారాలతో బంద్ చేస్తారు. ఈ సందర్భంగా వేలాది మంది భక్తులు భూకుంత్ భైరవనాథుని ఆశీస్సులు అందుకుంటారు. శతాబ్దాలుగా అనుసరిస్తున్న కేదార్‌నాథ్ ధామ్ తలుపులు మూసే ముందు ప్రత్యేక పూజలు చేస్తారు. భాయ్ దూజ్ పండుగ సోదర సోదరీమణుల మధ్య పవిత్ర సంబంధాన్ని సూచిస్తుంది. ఈ రోజున సోదరీమణులు తమ సోదరుల నుదుటిపై తిలకం దిద్ది వారి దీర్ఘాయువు, శ్రేయస్సు కోసం ప్రార్థిస్తారు.

**కారణమిదే..** శీతాకాలం కారణంగా నిబంధనల ప్రకారం లార్డ్ కేదార్‌నాథ్ ద్వారపాలకుడైన భుకుంత్ భైరవనాథ్ ఆలయ తలుపులు ఆరు నెలల పాటు మూసివేస్తారు. శనివారం ప్రత్యేక పూజల అనంతరం ఆలయంలో కేదార్‌బాబా పంచముఖి డోలీని ప్రతిష్టించనున్నారు. తదుపరి ఆరు నెలల పాటు, ఉఖిమత్‌లోని ఓంకారేశ్వర్ ఆలయంలో భోలే బాబా ఆరాధన, దర్శనం జరుగుతాయి. అదే సమయంలో బద్రీ-కేదార్ ఆలయ కమిటీ ఆలయ తలుపులు మూసివేయడానికి సన్నాహాలు ప్రారంభించింది.

**భాయ్ దూజ్ పండుగ :** క్యాలెండర్ ఆధారంగా ఈ సంవత్సరం భాయ్ దూజ్ పండుగను నవంబర్ 3, 2024 ఆదివారం జరుపుకుంటారు. పౌరాణిక విశ్వాసాల ప్రకారం భాయ్ దూజ్‌ని యమ ద్వితీయ అని కూడా అంటారు. ఈ రోజు యమరాజ్ తన సోదరి యమునాజీని కలవడానికి వచ్చారని చెబుతుంటారు. అప్పటి నుంచి ఈ పండుగను భాయ్ దూజ్‌గా జరుపుకుంటారు. ఈ శుభ సమయంలో తిలకం పెట్టడం సోదరులకు అదృష్టాన్ని తెస్తుందని అక్కడి ప్రజలు నమ్ముతారు. భాయ్ దూజ్‌లో తిలకం వేయడానికి అనువైన సమయం నవంబర్ 3న ఆదివారం. బ్రహ్మ ముహూర్తం ఉదయం 4:51 నుంచి 5:43 వరకు, మధ్యాహ్నం ముహూర్తం: మధ్యాహ్నం 1:10 నుంచి 3:22 వరకు, విజయ ముహూర్తం: మధ్యాహ్నం 1:54 నుంచి 1:54 వరకు, తిలకం ప్రధాన శుభ సమయం: మధ్యాహ్నం 1:16 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు. ఇందులో సోదరీమణులు తమ సోదరులకు తిలకాన్ని వేయవచ్చు.

**ప్రత్యేక పూజలు :** కేదార్‌నాథ్ ఆలయ పూజారి శివశంకర్ లింగ్‌తో పాటు బద్రీనాథ్-కేదార్‌నాథ్ ఆలయ కమిటీ, తీర్థ పురోహిత్ సమాజ్, పంచపాండ కమిటీ అధికారులు ఇప్పటికే భైరవనాథ్ ఆలయానికి చేరుకున్నారు.
ఆ తరువాత భుకుంత్ భైరవనాథ్ జలాభిషేకం తరువాత, అన్నదానం, ప్రార్థనలు సమర్పించి హవన యాగం, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. నవంబరు 1న బాబా కేదార్‌నాథ్ ధామ్‌లో లక్ష్మీ పూజలతో పాటు దీపావళి పండుగను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈసారి కేదార్‌నాథ్ ధామ్‌కు చేరుకున్న యాత్రికుల సంఖ్య 15.5 లక్షలు దాటింది. ఈ రోజుల్లో దర్శనం కోసం ప్రతిరోజూ సుమారు 19 నుండి 20 వేల మంది భక్తులు కేదార్‌నాథ్ ధామ్ చేరుకున్నారు.



# దేశం మొత్తానికి సమగ్ర సర్వే దిక్సూచి

తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: దేశం మొత్తానికి సమగ్ర సర్వే దిక్సూచి అవుతుందని.. నవంబర్ 6 వ తేది నుండి సమగ్ర సర్వే మొదలవుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా ఉంటుందన్నారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు, వర్కింగ్ ప్రెసిడెంటు వాళ్ళ కుటుంబ సభ్యులే అన్నారు. ఒక్క బీసీ నాయకుడికి బీఆర్ఎస్ పదవి ఇవ్వలేదన్నారు. బీఆర్ఎస్ వారికి కాంగ్రెస్ గట్టిగా బుద్ధి చెప్పాలన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ తెలంగాణ కు ఏం ఇచ్చారు? అని ప్రశ్నించారు. ఎవరికి భయపడ అవసరం లేదన్నారు. గతంలో ఏం మంత్రి కూడా దొరికేవారు కాదన్నారు. ఇప్పుడు మంత్రులు అందుబాటులో ఉంటున్నారన్నారు. కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతన కుల గణన సమగ్ర కుటుంబ సర్వే పై కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సమగ్ర కుల గణన ఇంటింటి సర్వే ఆవశ్యకత ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ జిల్లా కాంగ్రెస్ నేతలు కుల గణన చేసే ఎన్రోల్మెంట్ అధికారులతో ప్రతి ఇంటికి గడపకి వెళ్లి చెప్పాల్సిన అంశాల పై కార్యకర్తలకు వివరించారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ పరిధిలో ఉదయం 7 నుండి సాయంత్రం 7 వరకు ప్రతి అంశం పై మాట్లాడుకుందామని అన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. తెలంగాణలో 33 జిల్లాలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు..సంబంధిత శాఖ మంత్రి గా కొన్ని అంశాలు మీ దృష్టికి తీసుకొస్తున్నన్నారని వెల్లడించారు

# ప్రతిపక్షాల ఆరోపణలు టీ కప్పులో తుఫాన్ లాంటివే

● ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఆధార్ కార్డు తప్పని సరి ● త్వరలో రేషన్ కార్డుల స్థానాల్లో స్మార్ట్ కార్డ్ ఇస్తాం

● మంత్రి పొంగులేటి



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంను తీసుకుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇవాళ ఆయన మీడియాతో నిర్వహించిన చిట్ చాట్ మాట్లాడుతూ.. ఈనెల నవంబర్ 6, 7 నుంచి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం గ్రామ సభలు నిర్వహిస్తామని, రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇండ్ల నిర్మాణం చేపడతామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిధుల కోసం ప్రభుత్వం గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేస్తుందని, మొదట పేదవారికి ప్రాధాన్యత%ొ% ఇండ్ల స్థలం ఉండి ఉన్న వారికి 5 లక్షల నిర్మాణ ఆర్థిక సహాయం చేస్తామన్నారు మంత్రి పొంగులేటి. ఇండ్ల స్థలాలు లేని నిరు పేదలకు 75 నుంచి 80 గజాల స్థలం ప్రభుత్వం ఇవ్వాలని ఆలోచన చేస్తోందని, 4000 ఎస్ఎఫ్టి కి తక్కువ కాకుండా ఇండ్ల నిర్మాణం చేయాల్సిందేనన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఓ యాప్ ను అందుబాటులోకి తీసుకు వస్తుందని, 360 డిగ్రీల్లో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు మంత్రి పొంగులేటి. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఆధార్ కార్డు తప్పని సరి అని ఆయన సూచించారు. త్వరలో రేషన్ కార్డుల స్థానాల్లో స్మార్ట్ కార్డ్ ఇస్తామని, నాలుగు దఫాలుగా ఇండ్ల నిర్మాణానికి నిధులు విడుదల చేస్తామన్నారు మంత్రి పొంగులేటి. ప్రభుత్వంలోని 16 శాఖలకు సంబంధించిన ఉద్యోగులను ఇందిరమ్మ ఇండ్ల మానిటరింగ్ కు కేటాయిస్తామని, కేంద్రం నుంచి రావాల్సిన నిధుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, వాళ్ళు పెట్టె అన్ని షరతులకు మేము ఒప్పుకుంటామన్నారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన ఇండ్లను కూడా మేమే పూర్తి చేస్తామన్నారు. మళ్లీ మమ్మల్ని అధికారంలోకి తీసుకు వెళ్ళేది ఇందిరమ్మ ఇండ్ల పథకమే అని, డిసెంబర్ లేదా సంక్రాంతి తర్వాత సర్పంచ్ ఎన్నికలు ఉంటాయని ఆయన అన్నారు. రాబోయే నాలుగేళ్ల ఒక నెల కూడా మా ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డే కొనసాగుతారని, ఆ తర్వాత ఎన్నికల్లో ముఖ్యమంత్రి ఎవరు అనేది ఏఐసీసీ నిర్ణయిస్తుందన్నారు. ప్రతిపక్షాలు కావాలనే ఆరోపణలు చేస్తున్నాయని, ప్రతిపక్షాల ఆరోపణలు టీ కప్పులో తుఫాన్ లాంటివే అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

# కాపుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

మంత్రి కొండా సురేఖ



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః రాష్ట్ర ప్రభుత్వం కాపుల అభివృద్ధికి కట్టుబడి ఉందని అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ స్పష్టం చేశారు. హైదరాబాద్ సికింద్రాబాద్ జంట నగరాల పరిధిలోని 29 కాపు, మున్నూరు కాపు సంఘాల నాయకులు, ప్రతినిధులు, జెఎసిల ప్రతినిధులు శనివారం మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య ఆధ్వర్యంలో మంత్రి కొండా సురేఖను హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కాపు సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వపరంగా వారికి అందించాల్సిన సహాయ, సహకారాల గురించి మంత్రి సురేఖకు వారు వివరించారు. బిసిల ఉన్నతికి, కాపు సమాజ పురోగతికి ప్రభుత్వపరంగా, వ్యక్తిగతంగా మంత్రి సురేఖ అందిస్తున్న చేయూతను ఈ సందర్భంగా వారు ప్రశంసించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే మున్నూరు కాపు కార్పొరేషన్ ను ఏర్పాటు చేయడంలో మంత్రి సురేఖ చేసిన కృషిని అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, కాపుల పురోభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి తమ చిత్తశుద్ధిని చాటుకున్నామని మంత్రి తెలిపారు. రాష్ట ప్రగతిలో ముఖ్య భూమికను పోషిస్తున్న కాపులు, మున్నూరు కాపులకు చాలా చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తపిస్తున్నారని మంత్రి సురేఖ పేర్కొన్నారు. అతి త్వరలో మున్నూరు కాపు కార్పొరేషన్ కు చైర్మన్ ను నియమించి, కాపు సమాజం సంక్షేమం, అభివృద్ధి పై పటిష్ట కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

# బీసీల డిమాండ్లకు పరిష్కారం ఎప్పుడు?

● 5న బీసీల మేధో మదన సదస్సు ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, మాజీ ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః బీసీల డిమాండ్ల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని కేంద్ర, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, మాజీ ఎంపీ ఆర్.కృష్ణయ్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. బీసీల ఉద్యమాన్ని పటిష్ఠంగా, నిర్మాణాత్మకంగా మరింత ఉధృతం చేయడానికి, చర్చించడానికి ఈనెల 5వ తేదీన బీసీల మేధో మదన సదస్సును కాచిగూడలోని అభినందన గ్రాండ్ హొటల్ హాల్ నందు ఉదయం 10 గంటలకు జరుగుతుందని తెలిపారు.. ఈ సభకు జాతీయ బి.సి సంక్షేమ సంఘం కార్యదర్శి పి. సుధాకర్ అధ్యక్షత వహిస్తారని, సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ సమన్వయం చేస్తారని తెలిపారు. ఈ సదస్సుకు బిసి మేధావులు, లెక్చరర్లు, టీచర్లు, యువకులు, విద్యార్థులు జిల్లా కమిటీలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం యున్న 12 బి.సి కుల పెడరేషన్ల ను బి.సి కార్పొరేషన్లుగా మార్చాలి. . పెండింగ్ లో ఉన్న 5వేల కోట్ల ఫీజు బకాయిలు వెంటనే మంజూరు చేయాలి. దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరికీ సబ్సిడీ రుణం 10లక్షల రూపాయలు ఇవ్వాలి. ఇంజనీరింగ్/ఇంటర్/పి.జి/డిగ్రీ/ఫార్మసీ/ఎంసిఏ/ఎంబిఏ కోర్సులు చదివే బీసీ విద్యార్థుల మొత్తం ఫీజులు ప్రభుత్వమే భరించాలి. ప్రైవేటు యూనివర్సిటీ లలో బీసీ ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు పెట్టాలి. ప్రతి కులానికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. ప్రత్యేకంగ ఆత్మ గౌరవ భవనాలు ఇచ్చి 42 కులాలకు ప్రత్యేకంగా ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. ఆత్మ గౌరవ భావనౌ పూర్తి చేయాలి.

**కేంద్రానికి చెందిన తీర్మానాలు** – పార్లమెంటులో బి.సి బిల్లు పెట్టి చట్ట సభలలో బి.సి లకు 50 శాతం రిజవేషన్లు కల్పించాలి. కేంద్రంలో బి.సి లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. బి.సి ల అభివృద్ధికి విద్యా అభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలి. ప్రత్యకంగా కేంద్ర స్థాయి లో స్కాలర్ షిప్ లు, ఫీజుల రియంబర్స్ మెంట్,ఉపాధి రంగంలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి. బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి. ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలి. ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా బి.సి లకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి "బి.సి యాక్టు"ను తీసుకరావాలి. రాష్ట్రంలో %-% కేంద్రంలో విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను బి.సి ల జనాభా ప్రకారం 27 శాతం నుండి 56 శాతం కు పెంచాలి.

# కేంద్రం లెక్కలు చూసైనా బుద్ధి తెచ్చుకోండి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన అద్భుతమైన స్కీములను స్కాములని దుష్ప్రచారం చేసిన దుర్మార్గులు ఇకనైనా తీరు మార్చుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హితవు పలికారు. గత పదేండ్లలో తెలంగాణలో వేల కోట్ల అభివృద్ధి జరిగిందని కేంద్రం ప్రకటించిన లెక్కలను చూసైనా బుద్ధి తెచ్చుకోవాలంటూ చురకలంటించారు. కళ్లముందు ఆవిష్కృతమైన ఈ అద్భుతాలను చూసి ఇప్పటికైనా మారలని సూచించారు. పంటల దిగుబడిలోనే కాదు, పశు సంపదలోనూ గత పదేండ్లు పండగేనని చెప్పారు. కులవృత్తులకూ కేసీఆర్ కొండంత అండగా నిలవడం వల్లే పశుసంపదలోనూ గణనీయ వృద్ధి సాధించని తెలిపారు. గ్రామీణ తెలంగాణలో ఉపాధి పెంచాలనే తపన, సంపద సృష్టిలో అందరినీ భాగస్వామ్యం చేయాలనే తాపత్రయం తమదని వెల్లడించారు. తెలంగాణలో ఉన్న డిమాండ్ తగ్గట్టుగా ఇక్కడే మాంసం, పౌల్ట్రీ ఉత్పత్తులు పెంచే ప్రయత్నం చేశామన్నారు. ఇతర రాష్ట్రాలనుంచి ప్రతినిత్యం వచ్చే వందలాది లారీల దిగుబడికి గత పదేండ్లలో కళ్లెంవేశాని చెప్పారు. ప్రతి ఆలోచన వెనక ఒక సుదీర్ఘ అధ్యయనం ఉందని, కేసిఆర్ లక్ష్యం ఆరోగ్య తెలంగాణ నిర్మాణమని స్పష్టం చేశారు. నేడు గొర్లు, చేప పిల్లల పంపిణీని నిలిపేసి కుల వృత్తులను రూపుమాపే కుట్రలు చేస్తున్న పాలకులారా కేంద్ర లెక్కలు చూసైనా బుద్ధి తెచ్చుకోవాలంటూ ఎక్స్ వేదికగా సూచించారు

**పోరాడిా సాధించుకున్న తెలంగాణలో.. మళ్లీ ఎమర్జెన్సీ రోజులు** పోరాడి సాధించుకున్న తెలంగాణలో మళ్లీ ఎమర్జెన్సీ రోజులొచ్చాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామిక తెలంగాణలో మరోసారి ఎనుకటికాలంలా బూటుకాళ్ల శబ్దాలతో తెల్లవారే రోజులొచ్చాయని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రశ్నిస్తే కేసులు పెడతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హక్కులను అడిగితే బెదిరింపులకు పాల్పడుతారని, పోరాడితే సస్పెన్షన్లు చేస్తారని మండిపడ్డారు. ఇది నియంతృత్వ రాజ్యమని, ప్రభుత్వం నిర్బంధాన్ని నిర్మిస్తున్నదని చెప్పారు. పోరాటం తెలంగాణకు కొత్తకాదని, ఈ మట్టి పొత్తిళ్లలోనే పోరాటం ఉన్నదని తెలిపారు. ఆ సహజత్వాన్ని ఎత్తిపడుతూ నిర్బంధాన్ని ఎదురిస్తామని, ప్రజాస్వామిక తెలంగాణ పునరుద్దరణకై పోరాడుతామని చెప్పారు. హైదరాబాద్లో 144 సెక్షన్ అమలులో ఉండగా, 13 జిల్లాల్లో అధికారికంగా, 20కిపైగా జిల్లాల్లో అనధికారికంగా కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ యాక్ట్ను అమలు చేస్తున్నది. ఈ నేపథ్యంలో కేటీఆర్ ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు

# ప్రత్యేక కమిషన్‌తో కుల గణన సర్వే

● మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: బీసీ కుల గణనకు రాజ్యాంగంలో కల్పించిన ఆర్టికల్ నెంబర్ 242 ,343ల ప్రకారం పకడ్బందీగా అమలు చేయాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని అన్నారు. చాలా రోజుల తర్వాత బీసీ జనాభా లెక్కించడానికి బీసీ కమిషన్ ఏర్పాటు చేశారని చెప్పారు. ఇవాళ(శనివారం) తెలంగాణ భవన్‌లో శ్రీనివాస్‌గౌడ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ హైకోర్టు కులగణన సర్వే కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని సూచించిందని అన్నారు. చట్టాన్ని తయారు చేసుకోకుండా సర్వే చేస్తున్నారని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. రెండు వేర్వేరు జీవోలు ఇచ్చారని చెప్పారు. మళ్లీ కాలయాపన జరిగే ప్రమాదం ఉందని అట్టడుగు వర్గాల్లో ఆందోళన ఉందని చెప్పారు. బీహార్, మహారాష్ట్ర, కర్ణాటకలో చేసిన కుల గణనపై చేసిన తప్పిదాలే ఇక్కడ చేస్తున్నారని.. అది సమంజసం కాదని చెప్పారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ కుల గణన ఓ ఎక్స్ రే లాంటిదని అంటున్నారు ..తాము ఎంఆర్ఐ లాంటిదని తాము అంటున్నామని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కులాలు ,ఉపకులాల జనాభా సర్వేతో కచ్చితంగా తేలుతుందని తెలిపారు. తప్పిదాలు చేయకుండా సెన్సస్ జాగ్రత్తగా చేయాలని సూచించారు. బీసీ కమిషన్ జిల్లాల్లో పర్యటనలను జిల్లా కలెక్టర్లు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. బీసీ కమిషన్‌ను అవమానించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. లీగల్‌గా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. సుప్రీంకోర్టు , హైకోర్టు మాజీ న్యాయ మూర్తులతో సమావేశం ఏర్పాటు చేసి సలహాలు తీసుకోవాలని తెలిపారు. అఖిలపక్ష సమావేశం , అసెంబ్లీ సమావేశాలను ఏర్పాటు చేసి కుల గణనకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చేసుకోవాలని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. భవిష్యత్‌లో ఎలాంటి న్యాయపరమైన చిక్కులు తలెత్తినా రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. తాము న్యాయనిపుణులతో చర్చించి డ్రాఫ్ట్ రూపొందించామని వివరించారు. ఆ చట్టంతో బీసీ కులగణనకు ఎలాంటి చిక్కులు రావు దాన్ని ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జనగణనకు చట్ట బద్ధత కల్పించినట్లే బీసీ కుల గణనకు చట్టబద్ధత ఉండాలని కోరారు. రేవంత్ ప్రభుత్వం భేషజాలకు పోకుండా తమ సూచనలు, సలహాలు పరిగణనలోకి తీసుకోవాలని శ్రీనివాస్ గౌడ్ కోరారు

# త్వరలో ఇందిరా మహిళా శక్తి వారోత్సవాలు

● స్వయం సహాయక సంఘాల్లో ప్రతి మహిళను చేర్పించడమే లక్ష్యం ● ఉపాధి హామీ పనులపై డీఆర్డీఓ లకు మంత్రి సీతక్క దిశానిర్దేశం ● గ్రామ సభల ద్వారానే అభివృద్ధి పనులను గుర్తించాలి ● మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యంతో తమ ప్రభుత్వం పనిచేస్తుందని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క స్పష్టం చేసారు. ప్రతి మహిళ స్వయం సహాయక సంఘాల్లో చేర్చేలా అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. డిసెంబర్ మొదటి వారంలో ఇందిరా మహిళా శక్తి పథకానికి సంబంధించి వారోత్సవాలు చేస్తున్నట్లు తెలిపారు. బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు ఇప్పించేలా గ్రామ గ్రామాన బ్యాంకర్లతో సదస్సులు నిర్వహించాలని సూచించారు. సచివాలంలో శనివారం నాడు డీఆర్డీఓ లతో మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సచివాలయంలో తన చాంబర్ లో పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి డి. లోకేష్ కుమార్, సెర్ప్ సీఈఓ దివ్యా దేవ రాజన్, పీఆర్ %డ% ఆర్డీ కమీషనర్ అనితా రామచంద్రన్, స్పెషల్ కమీషనర్ బీ. షఫీఉల్లా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్న సమావేశంలో, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో బాగంగా వచ్చే ఐదునెలల్లో చేపట్టాల్సిన పనులపై జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేసారు. ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు ప్రజలకు ఉపయోగ పడే పనులను చేపట్టాలని సూచించారు. గడువు నిర్దేశించుకుని పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మార్చి లోపు ఉపాధి హామీ పనుల కోసం రూ. 1372 కోట్ల నిధులు ఖర్చు చేస్తున్నట్లు చెప్పిన మంత్రి..అనుగుణంఅ డీఆర్డీఓలు కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. మహిళలకు ఉపాధి భరోసా, పంట పొలాలకు బాటలు, పండ్ల తోటల పెంపకం, ఇంకుడు గుంతలు, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, స్వచ్ఛ భారత్ మిషన్ పనుల కోసం ఉపాధి నిధులు వెచ్చించేలా చర్యలు చేపట్టాలన్నరు. అయితే క్షేత్ర స్థాయిలో ప్రజల అవసరాలు, అభివృద్ధి ప్రాతిపదికన పనులను గుర్తించాలన్నారు. గ్రామ సభల్లో ప్రజల భాగస్వామ్యం పెంచి గ్రామ సభలు విధిగా నిర్వహించాలని చెప్పారు. గ్రామస్తుల అభిప్రాయాలకు అనుగుణంగా ఉపాధి పనులను చేపట్టాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో టాయిలెట్ లు లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రతి ఇంటిలో టాయిలెట్ వుండేలా చర్యలు చేపట్టాలని మంత్రి సీతక్క ఆదేశించారు. చెక్ డ్యాంల నిర్మాణం, పంట కాలువల్లో పూడికతీత పనుల్లో వేగం పెంచాలని చెప్పారు. మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఇందిరా మహిళా శక్తి ముఖ్య ఉద్దేశమన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రతి మహిళను స్వయం సహాయక సంఘాల్లో చేర్పించే లక్ష్యంతో అధికారులు పనిచేయాలన్నారు.

# మరో పదేళ్లు రేవంతే సియం



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి బీజేపీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్ రెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈసారి మాత్రమే కాదు.. మరో పదేళ్లపాటు సీఎంగా కొనసాగుతారని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై మహేశ్వర్ రెడ్డి మాట్లాడిన తీరు అతని రాజకీయ అజ్ఞానానికి పరాకాష్ఠ అని పేర్కొన్నారు. మహేశ్వర్ రెడ్డికి భారతీయ జనతా పార్టీలో పని ఏమీ లేక పగటి కలలు కంటూ ప్రభుత్వంపై వ్యాఖ్యలు చేస్తున్నారంటూ.. మల్లు రవి ఓ ప్రకటనను విడుదల చేశారు. భాజపాలో రోజురోజుకూ ముదిరిపోతున్న విభేదాలు, వర్గపోరు నుంచి అందరి దృష్టిని మరల్చేందుకు ఇలాంటి జాతకాలు చెబుతున్నారని దుయ్యబట్టారు

# విద్యార్థి అమరులను గుర్తించండి




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం గ్రేటర్ హైదరాబాద్ కార్యవర్గం ఆధ్వర్యంలో స్థానిక ఆర్ట్స్ కళాశాల ఆవరణ ముందు అమరవీరుల వర్ధంతి సభల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పి.డి.ఎస్.యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మంద నవీన్ మాట్లాడుతూ.. విప్లవ విద్యార్థి ఉద్యమ గమనంలో అనేకమంది విప్లవ విద్యార్థి రత్నాలు అమరులయ్యారు. కామ్రేడ్ జార్జి రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా అమరత్వం పొందిన తొలినాళ్లలో ప్రగతిల భావజాల వ్యాప్తి కొరకు ముందుకు వచ్చిన కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ పి.డి.ఎస్.యూ స్థాపించిన తొలి కాలంలోనే ఎమర్జెన్సీ రోజుల్లో 1975 నవంబర్ 5న ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇల్లందు తాలూకా చీకటి గండ్ల అడవుల్లో బూటకపు ఎన్కౌంటర్ పేరుతో రాజ్యం హత్యగావించింది. ఈ తరుణంలో కామ్రేడ్ జార్జిరెడ్డి, కామ్రేడ్ జే.సి.ఎస్ ప్రసాద్ ఏ ఆశయాలనైతే ముందుకు తీసుకొని వచ్చి తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారు. వారి ఆశయాల కొనసాగింపులో భాగంగా శ్రీపాద శ్రీహరి, కోలా శంకర్, స్నేహలత చేరాలు, సాంబయ్య, వరహాలు, చాంద్ పాషా తదితరులు అమరత్వం పొందారు. విప్లవ విద్యార్థి అమరవీరులను స్మరిస్తూ నవంబర్ ఐదు నుండి 11 వరకు అమరవీరుల వర్ధంతి సభలను నిర్వహించాలని అన్నారు. నేడు దేశంలో ఎమర్జెన్సీ నాటి పరిస్థితులు ఏ విధంగా అయితే ప్రశ్నించే గొంతులను, స్వేచ్ఛను కోరే విద్యార్థులను నిర్బంధించి నియంతృత్వాన్ని కొనసాగించాయో అదే తరహాలో నేడు బిజెపి ప్రభుత్వం మతోన్మాద ఫాసిస్టు భావజాలంతో ప్రశ్నించే గొంతులను, స్వేచ్ఛను కోరే విద్యార్థులను తప్పుడు కేసులు పెట్టి జైల్లో బంధిస్తున్నది. సమయాన్నిబట్టి భూ ఎన్కౌంటర్లు చేస్తున్నది. అనాదిగా ప్రభుత్వాలు మారిన వారి నిర్బంధ కాండ మాత్రం అదే తరహాలో కొనసాగుతూనే వస్తుంది. ఎన్నో చట్టాలను సాధించుకున్న సందర్భంలో కూడా ఇంకా స్వేచ్ఛను కోరే పరిస్థితిలు ఉన్నాయంటే బిజెపి ఏ విధంగా పరిపాలన కొనసాగిస్తుందో అర్థం చేసుకోవాలి. ఒకపక్క ఫాసిస్టు భావజాలంతో మతఉన్మాదాన్ని ప్రేరేపిస్తుంది. విద్యలో చరిత్ర పాఠాలను వక్రీకరిస్తుంది. పాఠ్యాంశాలలోకి మనువాద భావజాలాన్ని, కార్పొరేట్ భావజాలాన్ని చెప్పిస్తూ విద్యను కాషాయకరణ, కార్పొరేటీకరణ చేసేటువంటి ప్రయత్నాలను కొనసాగిస్తున్నది. దానిలో భాగంగానే నూతన జాతీయ విద్యా విధానం-2020 తీసుకొచ్చి విద్యార్థుల పసి మెదళ్లను మనువాదులుగా మార్చే ప్రక్రియను కొనసాగించే ప్రయత్నం చేస్తున్నది. రాష్ట్రంలో నూతనంగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వం గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఏ విధంగానైతే విద్యార్థుల గొంతులను నొక్కిందో అదే విధంగా అప్రజాస్వామికమైన పరిపాలన కొనసాగిస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 10 నెలలుగా కావస్తున్న కనీసం విద్యార్థులకు స్కాలర్షిప్లు కూడా ఇచ్చే పరిస్థితి లేదు ఇక విద్యావ్యవస్థలో ఉన్న సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే విధంగా ఉన్నాయి. గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన పాత గురుకులాలకు కనీసం భవనాలు కట్టకుండా, కనీస వసతులు కల్పించలేని ప్రభుత్వం నేడు కొత్త గురుకులాలంటూ కొత్త నాటకానికి తెరలేపింది. ఏ ప్రభుత్వం ఏర్పడిన విద్యార్థి యొక్క భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే విధంగానే అధికారాన్ని కొనసాగిస్తున్నాయి

# 5న ఆటో డ్రైవర్ల మహాధర్నా



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు పెట్టిన ఈ నెల 5న ఇందిరాపార్క్ వద్ద జరిగే చలో హైదరాబాద్ మహా ధర్నాను జరిపి తీరుతామని తెలంగాణ ఆటో యూనియన్ జేఏసీ స్పష్టం చేసింది. ధర్నాకు ఆటంకం కలిగించడానికి ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా వెనుకడుగు వేయకుండా డ్రైవర్లంతా తరలిరావాలని పిలుపునిచ్చింది. ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలకు కాంగ్రెస్ పార్టీయే కారణమని ఆరోపించారు. అన్ని వాహన సంఘాలతో కలిపి మహాధర్నా విజయవంతం చేస్తామని తెలిపారు. ప్రజా పాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ సర్కారు. ఆంక్షల పేరుతో వేధించడం సరి కాదని పేర్కొన్నారు

# 80 వేల అధికారులతో సర్వే



తెలంగాణ బ్యూరో్ప్రతినిధి : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కే కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన సమగ్ర కులగణన ఇంటింటి సర్వే అవగాహన సదస్సుకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ పిలుపు మేరకు ఈ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని, రాహుల్ గాంధీ పిలుపు మేరకు కులగణన గత ఎన్నికల్లో పిలుపునిచ్చారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కులగనన చేపడుతామని హామీ మేరకు ఇచ్చిన హామీ ప్రకారం కులగణన చేస్తున్నామని ఆయన తెలిపారు. మూడు నెలల్లో హైకోర్టు కులగణన నివేదిక సమర్పిస్తామని, అన్ని వర్గాలకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలపై మీ సలహాలు సూచనలు ఇవ్వాలని కోరుతున్నామన్నారు ఆది శ్రీనివాస్. రాష్ట్రంలోని 80 వేల అధికారులతో సర్వే చేస్తున్నామని, 50 ప్రశ్నలతో ఒక్క అధికారికి 150 ఇల్లులు చొప్పున కేటాయిస్తున్నామన్నారు. గ్రామాల్లో ఉన్న మన నాయకులు 150 ఇండ్లు సెలెక్ట్ చేసి ఆ అధికారికి అందివ్వాలని, ప్రతిక్కరు పాల్గొని పండుగ వాతావరణంలో కుల గణన జరుగాలన్నారు ఆది శ్రీనివాస్. కుల గణన ఆధారంగా రానున్న ఎన్నికలు జరుగనున్నాయని, రాజకీయాలకతీతంగా కుల గణన చేస్తున్నామన్నారు ఆది శ్రీనివాస్. 2014 లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన రోజు 16 వేల కోట్ల నిల్వవతో సోనియమ్మ ఇచ్చిందని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు 60 వేల కోట్లు కు అప్పుడు సంవత్సరానికి 6 వేల కోట్ల రూపాయలు మిత్తి కట్టేదని, గత ప్రభుత్వం చేసిన 7 లక్షల కోట్ల అప్పుకు కడుతున్న మిత్తి నెలకు 6 వేల కోట్ల రూపాయలు అని ఆయన వెల్లడించారు. రైతు రుణమాఫీ మొదటి, రెండో విడుత లో 36 వేల కోట్ల రూపాయలు మాఫీ చేశామని, ఆధార్ కార్డులో తప్పుడు ఉండడం వలన కొందరి రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ కాలేదు త్వరలో వారికి కూడా రుణ మాఫీ చేస్తామన్నారు ఆది శ్రీనివాస్

# తప్పుడు ప్రచారాన్ని ఆపండి



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః ఎన్నికల హామీల అమలు విషయంలో రాష్ట్ర ప్రజలతో పాటు దేశ ప్రజలను కాంగ్రెస్ పార్టీ తప్పుదోవ పట్టిస్తోందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిదేళ్లలో 1,61,000 పోస్టులను భర్తీ చేసినప్పటికీ, ఉద్యోగ నియామకాలపై కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేయడం దురదృష్టకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 50వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు డబ్బా కొట్టుకుంటున్నారని, వారు చెప్పే 50 వేల ఉద్యోగాలు గత ప్రభుత్వంలోనే నోటిఫై చేసి, పరీక్షలు నిర్వహించి, సర్టిఫికేట్ వెరిఫికేషన్ పూర్తి చేసినవేనని, ఎన్నికల కోడ్ కారణంగా నియామకపత్రాలు అందించడం ఆలస్యమైందన్నారు. పెండింగ్‌లో ఉన్న నియామక పత్రాలు ఇచ్చి, ఉద్యోగాలన్నీ తామే భర్తీ చేసినట్లు సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మొదటి ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చిందని, ఇప్పటివరకు కేవలం పది శాతం ఉద్యోగాలను ఇవ్వలేదన్నారు. 2023 డిసెంబరు 9వ తేదీకి రుణమాఫీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చినా, అర్హులైన రైతుల్లో సగం మందికి రుణమాఫీ కాలేదని, కర్షకులు ఇంకా రుణమాఫీ డబ్బుల కోసం వేచి చూడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ప్రతి నెలా రూ. 4,000 పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చినా, 11 నెలల తర్వాత కూడా అమలు చేయలేదన్నారు. 18 ఏళ్లు పైబడిన మహిళలకు ప్రతి నెలా రూ. 2,500 ఇస్తామని చెప్పినా ఇప్పటివరకు ఆ పథకం ఆచరణలోకి రాలేదని తెలిపారు. ప్రతి విద్యార్థికి రూ. 5 లక్షలతో విద్యా భరోసా కార్డు ఇస్తామని చెప్పిన హామీ ఏమైందని హరీష్‌రావు ప్రశ్నించారు. ప్రతి పంటకు బోనస్ ఇస్తామని హామీ ఇచ్చి, సన్న రకాలకు మాత్రమే పరిమితం చేశారని ఆరోపించారు. కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు తులం బంగారం హామీ ఉసేలేదన్నారు. కళాశాల విద్యార్థినులకు ఎలక్ట్రిక్ వాహనాల హామీ గుర్తు లేదా అన్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో హామీలు నెరవేరుస్తామని చెప్పారని, ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 300 రోజులు గడిచినా హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని హరీష్‌రావు విమర్శించారు. కొత్త పథకాల సంగతి దేవుడెరుగు, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన అన్ని పథకాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అటకెక్కించిందన్నారు. రైతు బంధు, దళిత బంధు, బీసీ బంధు, కేసీఆర్ కిట్, పోషక కిట్, ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్, బతుకమ్మ చీరలు.. ఇలా ఎన్నో పథకాల అమలును ప్రస్తుత ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. ఇచ్చిన హామీల అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందనే విషయం తెలంగాణ ప్రజలందరికీ తెలుసన్నారు. వాస్తవాలు ఇలా ఉంటే రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, తెలంగాణ కాంగ్రెస్ మాత్రం తమ వైఫల్యాలను విజయాలుగా చూపించేందుకు విఫల యత్నాలు చేస్తూ దేశ ప్రజలను మభ్యపెడుతున్నారని హరీష్‌రావు విమర్శించారు

## శైవక్షేత్ర దర్శనం

# అత్యంత పుణ్యప్రదం

### కార్తీక మాసంలో శివార్చనలకు ఆలయాలు సిద్ధం

### తెలుగు రాష్ట్రాలలో ప్రసిద్ధి చెందిన ఆలయాలెన్నో



**హిందువులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించే శివ కేశవులకు అత్యంత ఇష్టమైన కార్తీక మాసం రానే వచ్చింది. మహా శివరాత్రిని ఎంతో నియమనిష్టలతో జరుపుకొంటారో అంతకు మించిన నిష్టలతో కార్తీక మాసంలో ప్రత్యేక ఉపవాశాలు కూడా ఉండి శివుడ్ని పూజిస్తారు. ఇప్పటికే దేశంలోని అన్ని శివాలయాలను కార్తీక మాసం సందర్భంగా సుందరంగా ముస్తాబు చేసి.. శివునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలకు సిద్ధం చేసారు. సోమవారం రోజున ఉపవాసంతో శివలింగానికి అభిషేకాలు చేస్తూ భోళా శంకరుడిని మనసారా కొలిస్తే.. కోరికలను నెరవేర్చుతాడని ప్రగాఢనమ్మకం. స్వామి అనుగ్రహం పొందితే పాపాలు, దారిద్ర్యం తొలగిపోయి, సుఖసంతోషాలతో తులతూగుతారని విశ్వసిస్తారు. దేశంలో ఎన్నో సుప్రసిద్ధ శైవక్షేత్రాలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ శైవాలయాల విశేషాలు తెలుసుకుందాం..**



## శ్రీశైల మల్లికార్జున క్షేత్రం

ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన మల్లికార్జున మహా లింగం, అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన భ్రమరాంబి కాదేవి పీఠం రెండింటికీ నెలవు శ్రీశైలం మహాక్షేత్రం. ఇక్కడ శివపార్వతులు ఎన్నో ఏళ్లుగా విశేష పూజలం దుకుంటున్నారు. ఈ క్షేత్రానికి కొన్ని వేల ఏళ్ల చరిత్ర ఉందని పురాణాలు చెబుతున్నాయి. శ్రీశైల గిరులకు సిరిధన్, శ్రీగిరి, సిరిగిరి, శ్రీపర్వతం, శ్రీనగం అనే పేర్లు కూడా ఉన్నాయి. నిత్యం భక్తులతో రద్దీగా ఉండే ఈ ఆలయం ప్రతి సోమవారం చేసే ప్రత్యేక పూజలతో మరింత శోభాయమానంగా దర్శనమిస్తుంది. కార్తీకమాసం, మహాశివరాత్రి వంటి పర్వదినాల్లో దేశ నలుమూలల నుంచీ భక్తులు ఇక్కడికి వస్తారు. కృష్ణా నదిలో స్నానాలు ఆచరించి, శివపార్వతులను దర్శించుకుంటారు. ఆలయ ప్రాంగణంలో లక్షల సంఖ్యలో దీపాలు వెలిగిస్తారు. ముఖ్యంగా కార్తీకపౌర్ణమి రోజున ఇక్కడ ప్రత్యేకంగా నిర్వహించే 'జ్వాలాతోరణం'లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొంటార

## శ్రీకాళహస్తీశ్వర క్షేత్రం..



శ్రీ(సాలీడు), కాళము(పాము), హస్తి(ఏనుగు).. ఈ మూడు భోళాశంకరుణ్ని దర్శించి ముక్తి పొందాయని, వారికి శివుడు ఇచ్చిన వరం ఆధారంగానే ఈ పుణ్యక్షేత్రానికి శ్రీకాళహస్తి అని పేరు పెట్టారని ప్రతీతి. దీనికే 'దక్షిణ కైలాసం' అని కూడా పేరు. పంచభూత లింగాల్లో పృథ్వి, జలం, తేజస్సు, ఆకాశానికి సంబంధించిన నాలుగు లింగాలు తమిళనాడులో ఉంటే తెలుగు ప్రజలకు అందుబాటులో ఉన్న ఏకైక రూపం ఇక్కడి వాయులింగం. 'శ్రీశైలంలో పుణ్యదర్శనం చేసుకోవాలి.. కాశీలో మరణం పొందాలి..' అని తెలిపే పురాణాలు శ్రీకాళహస్తిలో కేవలం కాలుమోపినా చాలు ముక్తిని పొందచ్చని చెబుతున్నాయి.



## దక్షిణ కాశీ వేములవాడ..

'దక్షిణకాశీ'గా ప్రాచుర్యం పొందిన శివాలయమిది. కాశీ, చిదంబరం, శ్రీశైలం, కేదారేశ్వర్ ప్రాంతాలను పావనం చేసిన తర్వాత పరమశివుడు వేములవాడ వచ్చాడని పురాణాలు చెబుతున్నాయి. ఇక్కడ కార్తీకమాసం మొదటిరోజున స్వామికి ఏకరుద్రాభిషేక పూజ చేస్తారు. ఈ నెల మొత్తం వేలసంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి ధర్మగుండంలో పవిత్ర స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకుంటారు. ఈ మాసంలో తొలి సోమవారం నాడు రాజన్నకు మహన్యాసపూర్వక రుద్రాభిషేకం చేస్తారు. ఎములాడ రాజన్న తాము కోరిన కోరికలు తీర్చుతాడని భక్తులు కోడె మొక్కులు సమర్పిస్తారు. వీటితో పాటు ఈ ఆలయంలో కార్తీకమాసంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు, మహారుద్రాభిషేకం, మహాలింగార్చన నిర్వహిస్తారు. శ్రీరామనవమి రోజున సీతారాముల కల్యాణం, పార్వతీ రాజేశ్వర స్వామి కల్యాణాన్ని కనులపండువలా నిర్వహిస్తారు.

## కాళేశ్వర–ముక్తీశ్వర క్షేత్రం..

కాళేశ్వరం, ద్రాక్షారామం, శ్రీశైలం.. ఈ మూడు ప్రాంతాల మధ్య ఉన్న భూమిని త్రిలింగ దేశంగా పురాణాలు వర్ణించాయి. అలాంటి పుణ్యభూముల్లో ఓ భాగమై, శైవక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన ప్రాంతం కాళేశ్వరం. ప్రపంచంలో ఇంకెక్కడా లేని విధంగా ఇక్కడి పానవట్టంపై ఒకేసారి శివుడు, యముడు వెలిసినందున దీనికా పేరు వచ్చిందని స్థానికులు చెబుతారు. ఇక్కడి ముక్తీశ్వర లింగంపై రెండు నాసికారంధ్రాలు స్పష్టంగా కనిపిస్తాయి. ఈ స్వామిపై అభిషేకించిన పంచామృతాలు నేరుగా నాసికారంధ్రాల ద్వారా త్రివేణీ సంగమానికి చేరతాయి. పుణ్య గోదావరి, పవిత్రమైన ప్రాణహిత, అంతర్వాహిణిగా పేరొందిన సరస్వతి.. నదుల దివ్య సంగమం కాళేశ్వర–ముక్తీశ్వర క్షేత్రంలో కనిపిస్తుంది. అందుకే కార్తీకమాసం మొదలైనప్పటి నుంచి, మహాశివరాత్రి పర్వదినం రోజున చుట్టుపక్కల ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులు ఇక్కడ నదీస్నానాలు ఆచరించి, దీపాలు వెలిగిస్తారు



## కీసర రామలింగేశ్వరుడు..



తెలంగాణలోని సుప్రసిద్ధ శైవక్షేత్రాల్లో కీసరగుట్ట శివాలయం ఒకటి. ఇక్కడి శివుడు రామలింగేశ్వరస్వామిగా పూజలందుకుంటున్నాడు. ఈ క్షేత్రాన్ని పూర్వం కేసరగిరి అని పిలిచేవారు. కాలక్రమేణా అది కీసరగుట్టగా మారింది. ఇక్కడ రామలింగేశ్వరస్వామి లింగం ప్రతిష్ఠాపన వెనుక ఒక పురాణకథ ప్రచారంలో ఉంది. త్రేతాయుగంలో సీతారాములు, హనుమంతుడు ఇక్కడికి విహారానికి వచ్చినప్పుడు ప్రకృతి సంపదకు ఎంతగానో పరవశించి పోయిన శ్రీరాముడు లింగ ప్రతిష్ఠాపన చేసేందుకు రుషులను సంప్రదించాడు. అప్పుడు రుషులు శ్రీరాముడితో ఇక్కడ లింగప్రతిష్టాపన చేస్తే రావణుణ్ని చంపిన బ్రహ్మహత్యాపాపం నుంచి విముక్తి పొందచ్చని సలహా ఇచ్చి, అందుకు ముహూర్తాన్ని సైతం నిర్ణయించారు. దీంతో కాశీకి వెళ్లి శివలింగాలను తేవాల్సిందిగా రాముడు హనుమంతునికి ఆదేశాలిచ్చాడు. అయితే హనుమంతుడు కాశీ నుంచి 101 లింగాలను తెచ్చేలోపు ముహూర్తం దాటిపోవడంతో శ్రీరాముడు శివుణ్ని ప్రార్థించగా, లింగరూపంలోకి మారిన శివుణ్ని అక్కడ ప్రతిష్ఠించాడు. విషయం తెలుసుకున్న హనుమంతుడు ఆందోళనకు గురై, తాను తెచ్చిన 101 లింగాలను తోకతో విసిరేశాడు. అలా విసిరిన శివలింగాలు ఈ క్షేత్రంలో అక్కడక్కడా పడ్డాయి. అప్పుడు రాముడు హనుమంతుణ్ని ఓదారుస్తూ జరిగిన దానికి చింతించవద్దని, ఈ క్షేత్రం హనుమంతుని పేరు మీదనే కేసరగిరిగా వర్థిల్లుతుందని వరమిచ్చాడు.



## పాలకుర్తి సోమేశ్వరుడు..

పాలకుర్తి సోమేశ్వర స్వామి ఆలయానికి దాదాపు వెయ్యేళ్ల చరిత్ర ఉందని చారిత్రక ఆధారాలున్నాయి. పూర్వం ఇదే ప్రదేశంలోని వేర్వేరు గుహల్లో శివుడు, విష్ణువు కొలువై ఉండేవారు. లోకకల్యాణార్థం కొండపై వెలసి, భక్తులకు దర్శనమివ్వాలని సప్తరుషులు వీరిని వేడుకోగా శివుడు సోమేశ్వరుడిగా, విష్ణువు లక్ష్మీనరసింహస్వామిగా వెలిశారు. కొండపైకి వెళ్లే భక్తులు ఎవరైనా శుచి, శుభ్రత లేకుండా దైవదర్శనానికి వెళ్లే ప్రయత్నం చేస్తే అక్కడి తేనెటీగలు కొండ కింది వరకు వారిని తరిమి, వెనక్కు పంపించేస్తాయని భక్తులు చెబుతారు. ఈ ఆలయంలో అన్ని పండగలను ఘనంగా నిర్వహిస్తారు. ముఖ్యంగా మహాశివరాత్రి, కార్తీకమాసంలో నిర్వహించే లక్షదీపార్చన, గోపూజకు భక్తులు వేలసంఖ్యలో తరలివస్తారు.

## ఏపీలో పంచారామాలు!



### అమరారామము (అమరావతి)

ఇక్కడి లింగం సాక్షాత్తూ ఆ ఇంద్రుని చేతే ప్రతిష్టింపబడిందన్నది స్థలపురాణం. బహుశా అందుకేనేమో ఇంద్రలోకపు రాజధాని అయిన అమరావతి పేరుతోనే ఈ క్షేత్రమూ ప్రచారంలో ఉంది. అంతేకాదు! కొత్తగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కూడా రాజధానిగా మారింది. పది అడుగులకు పైబడి ఉండే ఇక్కడి అమరలింగేశ్వరుని పూర్తిగా దర్శించుకోవాలంటే రెండంతస్తులుగా ఉన్న మెట్లను ఎక్కాల్సిందే!



### సోమారామము

పశ్చిమగోదావరి జిల్లా భీమవరానికి అతి సమీపంలో ఉన్న గునుపూడి అనే గ్రామంలో ఉన్న శివక్షేత్రమే సోమారామం. ఇక్కడి శివలింగం చంద్రుని చేత ప్రతిష్టింపబడింది కాబట్టి, ఈ క్షేత్రానికి సోమారామం అన్న పేరు వచ్చింది. పేరుకి తగినట్లుగానే చంద్రుని కళలతో పాటుగా పౌర్ణమి, అమావాస్యలకు మధ్య ఇక్కడి శివలింగం రకరకాల రంగులలో మారడాన్ని భక్తులు ఓ అద్భుతంగా భావిస్తారు. చాళుక్య రాజు అయిన భీముడు ఈ ఆలయాన్ని నిర్మించాడు కాబట్టి, ఈ పంచారామానికి భీమారామము అన్న పేరు కూడా ఉంది.



### ద్రాక్షారామము



తూర్పుగోదావరి జిల్లా రామచంద్రాపురానికి అత్యంత సమీపంలో ఉండే ఈ ద్రాక్షారామం, పంచారామాల్లోనే అత్యంత ప్రముఖమైన శైవక్షేత్రం. దక్షప్రజాపతి యజ్ఞం చేసిన చోటు కావడంతో, ఈ ప్రాంతానికి ద్రాక్షారామం అన్న పేరు వచ్చిందంటారు. ఇక్కడి భీమేశ్వరస్వామి సహచరి అయిన మాణిక్యాంబను అష్టాదశ శక్తిపీఠాలలో ఒకటిగా గుర్తిస్తారు. అంతేకాదు దక్షిణకాశిగా, త్రిలింగక్షేత్రాలలో ఒకటిగా (ద్రాక్షారామం, కాళేశ్వరం, శ్రైశైలం) ఈ ఆలయాన్ని గౌరవిస్తారు.

### కుమారభీమారామం



ఈ క్షేత్రం తూర్పుగోదావరి జిల్లాలోని సామర్లకోటకు అతి సమీపంలో ఉంది. కుమారస్వామి స్వయంగా ఇక్కడి లింగాన్ని ప్రతిష్టించాడు కాబట్టి కుమారారామమని పిలుచుకుంటారు. ఇక చాళుక్య రాజైన భీముడు ఈ ఆలయాన్ని నిర్మించాడు కాబట్టి కుమారభీమారామంగా పేరుపొందింది. చైత్ర, వైశాఖ మాసాల్లోని సూర్యకాంతి ఉదయపు వేళలలో అయ్యవారి పాదాలనీ, సాయం వేళలలో అమ్మవారి పాదాలనూ తాకడం ఇక్కడి విశేషం!

### క్షీరారామము

ఇది పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో ఉంది. సాక్షాత్తూ ఆ శ్రీరాముడే ఈ లింగాన్ని ప్రతిష్టించాడు కాబట్టి, ఇక్కడి స్వామికి రామలింగేశ్వరుడు అన్న పేరు స్థిరపడింది. ఇక ఇక్కడి శివలింగం తెల్లటి పాలరంగులో ఉంటుంది కాబట్టి, ఈయనను క్షీరారామలింగేశ్వరుడు అని కూడా పిలుస్తారు. శివలింగం పైభాగం కాస్త మొనదేలి ఉండటం వల్ల ఈయనకు కొప్పురామలింగేశ్వరుడు అన్న పేరు కూడా ఉంది.



## బీసీసీఐ రూల్స్‌తో బెన్ స్టోక్స్‌కు మెగా వేలంలోకి కష్టమే!

: ఐపీఎల్ 2025 ( 2025) రిటెన్షన్ ప్రక్రియ ముగిసిపోయింది. మెగా వేలంలోకి స్టార్ క్రికెటర్లు వచ్చేయడం ఖాయమైంది. నవంబర్ మూడో వారంలో ఆక్షన్ జరగనుంది. తమ పేర్లను నమోదు చేసుకోవడానికి ఇంకా సమయం ఉంది. రిషభ్ పంత్, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, సిరాజ్‌తోపాటు విదేశీ స్టార్ క్రికెటర్లు కూడా ఈ జాబితాలో ఉంటారు. అయితే, ఇంగ్లండ్ కెప్టెన్, స్టార్ ఆల్‌రౌండర్ బెన్ స్టోక్స్ మాత్రం ఐపీఎల్ వేలంలోకి వచ్చే అవకాశం లేదని తెలుస్తోంది. అందుకు కారణం టెస్టు క్రికెట్కు ప్రాధాన్యమిచ్చేందుకే అని చెబుతున్నా.. బీసీసీఐ నిబంధనల వల్లేనని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి.
గత రెండు సీజన్లలో చెన్నై సూపర్ కింగ్స్కు బెన్ స్టోక్స్ ప్రాతినిధ్యం వహించాడు. చాలా తక్కువ మ్యాచులనే ఆడాడు. గాయం కారణంగా తుది జట్టులో అవకాశాలు దక్కలేదు. ఇక ఐపీఎల్ 2024 సీజన్ నుంచి వెనక్కి వెళ్లిపోయాడు. ఇంగ్లండ్ తరఫున పొట్టి కప్, యాషెస్ సిరీస్పై దృష్టిపెట్టాలనే ఉద్దేశంతో విరామం తీసుకున్నాడు. ఇప్పుడు చెన్నై రిటైన్ లిస్ట్లో స్టోక్స్ దక్కలేదు. దీంతో మెగా వేలంలోకి రావాల్సిఉంటుంది. కానీ, అతడు మాత్రం దేశ క్రికెట్కు ప్రాధాన్యమివ్వాలనే ఉద్దేశంతో వేలంలో తన పేరును నమోదు చేసుకోకపోవచ్చని క్రికెట్ వర్గాలు తెలిపాయి. అందుకు కారణం లేకపోలేదు. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27 సీజన్లో ఫైనలే లక్ష్యంగా ఇంగ్లండ్ సమాయత్తమవుతోంది. అందుకోసం బెన్‌స్టోక్స్ లీగ్లో ఆడకుండా ఉండాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. మరోవైపు బీసీసీఐ నిబంధన ప్రకారం.. ఒక్కసారి వేలంలోకి ఏదైనా జట్టు ఆటగాడిని తీసుకుంటే కనీసం మూడేళ్లపాటు ఉండాల్సిందేనని షరతు విధించింది. దీంతో బెన్ స్టోక్స్ వెనక్కి తగ్గగా, అతడితోపాటు మరికొందరు స్టార్లు ఇదేబాట పట్టే అవకాశం లేకపోలేదు.

## రెండో రోజు ముగిసిన ఆట..

# పట్టు బిగించిన భారత్





ముంబయి: వాంఖడే వేదికగా న్యూజిలాండ్తో జరుగుతున్న మూడో టెస్టులో భారత్ పట్టుబిగించింది. తొలి ఇన్నింగ్స్లో 86/4 స్కోరుతో రెండో రోజు ఆటను కొనసాగించిన భారత్.. 263 పరుగులకు ఆలౌటైంది. శుభ్మన్ గిల్ (90; 146 బంతుల్లో), రిషభ్ పంత్ (60; 59 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సు) కీలక ఇన్నింగ్సు ఆడారు. వాషింగ్టన్ సుందర్ (38★) రాణించాడు. ఈ క్రమంలోనే భారత్ 28 పరుగుల స్వల్ప ఆధిక్యాన్ని సాధించింది. అనంతరం రెండో ఇన్నింగ్సు ఆరంభించిన న్యూజిలాండ్.. రెండో రోజు ఆట ముగిసే సమయానికి 9 వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది. ప్రస్తుతం కివీస్ 143 పరుగుల ఆధిక్యంలో ఉంది. విల్ యంగ్ (51;100 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ శతకంతో మెరవగా.. మిగతా బ్యాటర్లు పెద్ద స్కోర్లు చేయలేదు. మ్యాట్ హెన్రీ (10) తొమ్మిదో వికెట్గా వెనుదిరగ్గా..
అజాజ్ పటేల్ (7 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా 4, అశ్విన్ 3, ఆకాశ్ దీప్, వాషింగ్టన్ సుందర్ ఒక్కో వికెట్ పడగొట్టారు.సెకండ్ ఇన్నింగ్స్ తొలి ఓవర్లోనే భారత పేసర్ ఆకాశ్ దీప్ న్యూజిలాండ్కు షాక్ ఇచ్చాడు. అతడు అద్భుతమైన ఇన్స్వింగర్తో టామ్ లేథమ్ (1)ని క్లీన్బౌల్డ్ చేశాడు. నిలకడగా ఆడిన మరో ఓపెనర్ డేవాన్ కాన్వే (22).. సుందర్ బౌలింగ్లో గిల్కు చిక్కాడు.
తర్వాతి ఓవర్లోనే రచిన్ రవీంద్ర (4)ను అశ్విన్ వెనక్కి పంపాడు. అనంతరం విల్ యంగ్, డారిల్ మిచెల్ (21) నిలకడగా ఆడి అర్ధ శతక భాగస్వామ్యం నెలకొల్పారు. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని జడేజా విడగొట్టాడు. మిచెల్ భారీ షాట్గా గాల్లోకి లేచిన బంతిని అశ్విన్ పరుగెత్తుకుంటూ అద్భుతంగా ఒడిసిపట్టాడు. కాసేపటికే బ్లండెల్ (4)ని జడేజా పెవిలియన్కు చేర్చాడు. తర్వాత క్రీజులోకి వచ్చిన గ్లెన్ ఫిలిప్స్ (26; 14 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సు) దూకుడుగా ఆడాడు. ఒకే ఓవర్లో రెండు సిక్సు బాదిన ఫిలిప్సును అశ్విన్ బోల్తా కొట్టించాడు.
జడ్డూ బౌలింగ్లో ఇష్ సోధి (8).. షార్ట్ కవర్లో ఉన్న కోహ్లీకి చిక్కాడు. ఒంటరి పోరాటం చేసిన విల్ యంగ్ అశ్విన్కు రిటర్న్ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. తొలి ఇన్నింగ్స్లో భారత ఆటగాళ్లలో కోహ్లీ (4), జడేజా (14), సర్ఫరాజ్ ఖాన్ (0) నిరాశపర్చగా.. యశస్వి జైస్వాల్ (30), రోహిత్ శర్మ (18) పరుగులు చేశారు. ఫస్ట్ ఇన్నింగ్స్లో కివీస్ 235 పరుగులకు ఆలౌటైన సంగతి తెలిసిందే.

**బచాయించిన రిషభ్ పంత్, శుభ్మన్ గిల్.. పాపం గ్లేన్ ఫిలిప్స్!**

న్యూజిలాండ్తో మూడో టెస్ట్ రెండో రోజు ఆటలో టీమిండియాకు అదృష్టం కలిసొచ్చింది. 86/4 ఓవర్నైట్ స్కోర్తో ఆటను కొనసాగించిన భారత్ నిలకడగా ఆడుతోంది. ఓవర్నైట్ బ్యాటర్లు రిషభ్ పంత్, శుభ్మన్ గిల్ హాఫ్ సెంచరీలు పూర్తి చేసుకున్నారు. అయితే ఈ ఇద్దరు ఇచ్చిన సునాయస క్యాచ్లను న్యూజిలాండ్ ఫీల్డర్లు నేలపాలు చేశాడు.హాఫ్ సెంచరీ ముంగిట 45 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద శుభ్మన్ గిల్ ఇచ్చిన హై క్యాచ్ను న్యూజిలాండ్ సబ్‌స్టిట్యూట్ ఫీల్డర్ చాప్మన్ నేలపాలు చేశాడు. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకున్న శుభ్మన్ గిల్ 65 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.ఆ తర్వాత 53 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద రిషభ్ పంత్ ఇచ్చిన సునాయస క్యాచ్ను మ్యాట్ హెన్రీ అందుకోలేకపోయాడు. ఈ రెండు క్యాచ్లు గ్లేన్ ఫిలిప్స్ బౌలింగ్లోనే చేజారడం గమనార్హం. గ్లేన్ ఫిలిప్స్ వేసిన 27వ ఓవర్లో తొలి బంతిని భారీ సిక్సర్ బాది హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోవాలని శుభ్మన్ గిల్ భావించాడు. కానీ బ్యాట్కు సరిగ్గా తగలని బంతి గాల్లోకి లేచింది. ఈ హై క్యాచ్ను న్యూజిలాండ్ సబ్‌స్టిట్యూట్ ఫీల్డర్ చాప్మన్ అందుకోలేకపోయాడు.
గ్లేన్ ఫిలిప్స్ వేసిన 35వ ఓవర్లో మూడో బంతిని రిషభ్ పంత్ భారీ షాట్ ఆడాడు. ఫుల్టాస్గా వచ్చిన ఈ బంతిని లాంగాఫ్ దిశగా ఆడాడు. అక్కడే ఫీల్డింగ్ చేస్తున్న మ్యాట్ హెన్రీ ఈ క్యాచ్ను అందుకోలేకపోయాడు. రెండు క్యాచ్లను నేలపాలు చేయడంతో గ్లేన్ ఫిలిప్స్ తీవ్ర అసహనానికి గురయ్యాడు. అయితే ఈ అవకాశాన్ని రిషభ్ పంత్ సద్వినియోగం చేసుకోలేకపోయాడు. మరో బౌండరీ మాత్రమే బాది ఇష్ సోధీ బౌలింగ్లో ఎల్బీగా వెనుదిరిగాడు. ఇష్ సోధీ వేసిన 38వ ఓవర్లో ఈ ఘటన చోటు చేసుకుంది.

## సీఎస్కేలోకి రిషభ్ పంత్



ఐపీఎల్ 2025 మెగా వేలం నేపథ్యంలో 10 ఫ్రాంచైజీలు తమ రిటెన్షన్ జాబితాలను వెల్లడించాయి. ఢిల్లీ క్యాపిటల్స్ తమ కెప్టెన్ రిషభ్ పంత్ను వేలంలోకి వదిలేసింది. టీమ్మేనేజ్మెంట్తో ఏర్పడిన విభేదాలతోనే పంత్ వేలంలోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ నెలాఖరులో జరిగే మెగా వేలంలో రిషభ్ పంత్ భారీ ధర పలకడం ఖాయమని క్రికెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.
రిషభ్ పంత్ కోసం జట్లన్నీ ప్రయత్నిస్తాయని, అతని అవసరం అన్ని జట్లకు ఉందని చెబుతున్నారు. ఈ క్రమంలోనే అతను రూ. 25-30 కోట్లు పలుకుతాడని అంచనా వేస్తున్నారు. రిషభ్ పంత్ కోసం సీఎస్కేతో పాటు ఆర్సీబీ, కేకేఆర్, పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ వేలంలో పోటీపడుతాయని అభిప్రాయపడుతున్నారు.
టీమిండియా మాజీ క్రికెటర్, సీఎస్కే దిగ్గజ క్రికెటర్ సురేశ్ రైనా మాత్రం రిషభ్ పంత్.. చెన్నై సూపర్ కింగ్స్‌కి వెళ్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెప్పాడు. చెన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీతో కలిసి రిషభ్ పంత్ ఉండటాన్ని చూశానని తెలిపాడు. 'నేను ఈ మధ్యే ఢిల్లీలో మహేంద్ర సింగ్ ధోనీని కలిశాను. అక్కడే ధోనీతో పాటు రిషభ్ పంత్ ఉండటాన్ని చూశాను. ఏదో ఒక పెద్ద మార్పు జరుగబోతోందని నాకు అనిపిస్తోంది. ఎవరో ఒకరు త్వరలోనే పసుపు జెర్సీ ధరించనున్నారు'అని జియోసినిమాతో రైనా అన్నాడు.
అయితే పంత్ సీఎస్కేలోకి వెళ్తాడనే రైనా వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఎందుకంటే రైనా సీఎస్కు సుదీర్ఘ కాలం ఆడాడు. ధోనీ తర్వాత చిన్న తాలాగా గుర్తింపుపొందాడు. అతనికి ధోనీతో మంచి సాన్నిహిత్యం ఉంది. అయితే.. ఢిల్లీలో రిషభ్ పంత్తో ధోనీ ఏం మాట్లాడాడు? అనే విషయం మాత్రం సురేశ్ రైనా వెల్లడించలేదు.
ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున 111 మ్యాచ్లు ఆడిన రిషభ్ పంత్ 35.31 సగటు, 148.93 స్ట్రైక్రేట్తో 3284 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీతో పాటు 18 హాఫ్ సెంచరీలున్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్ మొత్తం నలుగుర్ని రిటైన్ చేసుకుంది. టాప్ రిటెన్షన్గా అక్షర్ పటేల్ను రూ. 16.5 కోట్లకు, కుల్దీప్ యాదవ్ను రూ. 13.5 కోట్లకు, అభిషేక్ పోరెల్ను రూ. 4 కోట్లకు అట్టిపెట్టుకుంది. అనామక ప్లేయర్ అభిషేక్ పోరెల్ను రూ. 4 కోట్లకు తీసుకుంది.
మరోవైపు చెన్నై సూపర్ కింగ్స్ రుతురాజ్ గైక్వాడ్(రూ. 18 కోట్లు), రవీంద్ర జడేజా(రూ. 18 కోట్లు), మతీష పతీరణ(రూ. 13 కోట్లు), శివమ్ దూబే(రూ. 12 కోట్లు), మహేంద్ర సింగ్ ధోనీ(రూ. 4 కోట్లు)లను రిటైన్ చేసుకుంది. ధోనీ వారసుడిగా పంత్ను ఎంచుకోవాలని సీఎస్కే మేనేజ్మెంట్ భావిస్తోంది.

## ఆ ముగ్గురిలో ఎవరిని తీసుకుంటారు?



ఐపీఎల్ రిటెన్షన్ ప్రక్రియ ముగిసిన తర్వాత అన్ని ఫ్రాంచైజీల కంటే పంజాబ్ కింగ్స్ వద్ద మెగా వేలానికి సొమ్ము (రూ.110 కోట్లు) మిగిలిఉంది. కేవలం ఇద్దరిని మాత్రమే రిటైన్ చేసుకోవడంతో జట్టులో పెను మార్పులకు సిద్ధమైనట్లు స్పష్టమైంది. అదీనూ కేవలం ఇద్దరే అన్క్యాప్డ్ ప్లేయర్లు కావడం గమనార్హం. శశాంక్ సింగ్(రూ.5.5 కోట్లు), ప్రభ్ సిమ్రన్ సింగ్ (రూ.4 కోట్లు)ను అట్టిపెట్టుకుంది. ఇక మెగా వేలంలో కీలక ప్లేయర్లను తీసుకోవాలనే ఉద్దేశంతో ఉంది. అందులోనుంచి ఒకరికి కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించనుంది. ఐపీఎల్ ఆయా జట్లకు సారథులుగా వ్యవహరించిన రిషభ్ పంత్, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్ వంటి భారత స్టార్లు ఈ రేసులో ఉన్నారు. వీరిలో ఒకరిని పంజాబ్ తీసుకుంటుందనే వార్తలు వినిపిస్తున్నాయి. వీటిపై ఇటీవల ప్రధాన కోచ్గా నియమితులైన రికీ పాంటింగ్ స్పందించాడు. కొత్త ఇన్నింగ్స్ ప్రారంభించడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. రిటెన్షన్ లిస్ట్తో నా ప్రయాణం ప్రారంభమైంది. మా వ్యూహం స్పష్టంగా ఉంది. కేవలం ఇద్దరు అన్క్యాప్డ్ ప్లేయర్లను మాత్రమే అట్టిపెట్టుకొని వేలంలోకి వస్తున్నాం. కొత్త స్క్వాడ్ను తీసుకోవడానికి మా పర్సులో సొమ్ము కూడా బానే ఉంది. గత సీజన్లలో మెరుగైన ప్రదర్శన చేయలేదు. ఈసారి మాత్రం పంజాబ్ను ప్లేఆఫ్స్ రేసులో నిలిపేందుకు ప్రయత్నిస్తాం. అందులోభాగంగా కోచింగ్ సిబ్బందిని మార్చుకున్నాం. ఈసారి మెగా వేలంలో స్టార్ ప్లేయర్లు రాబోతున్నారు. రిటెన్షన్ వ్యవహారంపై కాస్త ఆశ్చర్యమేసింది. కొందరు విదేశీ క్రికెటర్లను అట్టిపెట్టుకొన్న ఫ్రాంచైజీలు.. భారత స్టార్లను మాత్రం పక్కనపెట్టడం షాక్కు గురిచేసింది. పంత్, శ్రేయస్, కేఎల్ రాహుల్ నాణ్యమైన ఆటగాళ్లు. ఐపీఎల్ రిటెన్షన్ జాబితాను చూశాక.. ప్రతి జట్టూ కొత్తగా ప్రయాణాన్ని మొదలుపెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నట్లు అనిపించింది. మేం కూడా జట్టు సమతూకంగా ఉండేలా చూస్తాం. మెగా వేలంలో వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సి ఉంది.

## దిల్లీ కెప్టెన్‌గా శ్రేయస్..?

### హామీ ఇచ్చిన జీఎంఆర్ గ్రూప్!



ఐపీఎల్ మెగా వేలానికి ఉత్కంఠగా ఎదురుచూసిన ఆటగాళ్ల రిటెన్షన్ లిస్ట్ వచ్చేసిన సంగతి తెలిసిందే. గత సీజన్లో కోల్కతాను ఛాంపియన్గా నిలిపిన టీమ్ఇండియా స్టార్ ఆటగాడు శ్రేయస్ అయ్యర్ను ఆ ఫ్రాంఛైజీ అట్టిపెట్టుకోలేదు. ఐపీఎల్ రిటెన్షన్ లిస్ట్లో అవకాశం రాలేదు. దీంతో అతడి ఐపీఎల్ భవిష్యత్తు కాస్త గందరగోళంగా మారింది. శ్రేయస్ ఏ జట్టు తరఫున ఆడతాడనే అంశం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఈక్రమంలోనే దీనిపై చిన్న అప్డేట్ బయటకొచ్చింది.
శ్రేయస్ కోసం భారీ మొత్తం.త
శ్రేయస్ అయ్యర్ ఐపీఎల్లో దిల్లీ క్యాపిటల్స్ తరఫున ఆడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈమేరకు దిల్లీ కాపిటల్స్ సహ యజమాని జీఎంఆర్ గ్రూప్ అతడికి హామీ ఇచ్చినట్లు సమాచారం. వేలంలో అతడిని తీసుకుంటుందని కథనాలు వస్తున్నాయి. తమ వద్దనున్న రూ.73 కోట్లలో ఎక్కువ మొత్తం శ్రేయస్ కోసం పెట్టేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. గత సీజన్లో అతడు కోల్కతాను ఛాంపియన్గా నిలిపాడు. అయితే.. ఆ ఆటగాడికి, ఫ్రాంఛైజీకి మధ్య పరస్పర ఒప్పందం కుదరలేదని కేకేఆర్ సీఈవో వెంకీ మైసూర్ వెల్లడించారు. తొలి రిటెన్షన్గా తాము అనుకున్నప్పటికీ అది సాధ్యపడలేదని పేర్కొన్నారు. వేలంలోకి వెళ్లేందుకే శ్రేయస్ నిర్ణయించుకున్నట్లు వెంకీ మైసూర్ తెలిపారు.
కాగా.. ఐపీఎల్ రిటెన్షన్లో ముగ్గురు సారథులు మెగా వేలంలోకి రానున్నారు. వారిలో రిషభ్ పంత్ కూడా ఉన్నాడు. అతడిని పక్కనపెట్టేందుకు గల కారణాలు ఏంటో సరైన కారణాలు తెలియడం లేదు. ఈక్రమంలోనే దిల్లీ సారథిగా శ్రేయస్ను తీసుకొనేందుకు జీఎంఆర్ గ్రూప్ ఆసక్తి కనబరుస్తోంది. గతంలోనూ అతడు ఆ జట్టుకు కెప్టెన్గా వ్యవహరించిన సంగతి తెలిసిందే.

## చరిత్ర సృష్టించిన రిషభ్ పంత్!



టీమిండియా స్టార్ వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ రిషభ్ పంత్ చరిత్ర సృష్టించాడు. టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే న్యూజిలాండ్పై అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీ నమోదు చేసిన భారత బ్యాటర్గా నిలిచాడు. న్యూజిలాండ్తో ముంబై వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్లో రిషభ్ పంత్ 36 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించాడు. ఈ క్రమంలో టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ రికార్డును రిషభ్ పంత్ అధిగమించాడు.ఇదే టెస్ట్ సిరీస్లో పుణె వేదికగా జరిగిన రెండో మ్యాచ్లో యశస్వి జైస్వాల్ 41 బంతుల్లో హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. తాజాగా పంత్ 36 బంతుల్లోనే హాఫ్ సెంచరీ నమోదు చేసి అతన్ని అధిగమించాడు. పంత్ హాఫ్ సెంచరీ ఇన్నింగ్స్లో 7 ఫోర్లతో పాటు రెండు భారీ సిక్సర్లు ఉండటం విశేషం. అజాజ్ పటేల్ వేసిన 28వ ఓవర్లో క్రీజులో డ్యాన్స్ చేస్తూ బౌలర్ తలపై నుంచి బాదిన భారీ సిక్స్ ఈ ఇన్నింగ్స్కు హైలైట్గా నిలిచింది.
రిషభ్ పంత్కు తోడుగా శుభ్మన్ గిల్ కూడా హాఫ్ సెంచరీ సాధించడంతో టీమిండియా నిలకడగా ఆడుతోంది. 86/4 ఓవర్నైట్ స్కోర్తో రెండో రోజు ఆటను కొనసాగించిన టీమిండియా టీ బ్రేక్ సమయానికి 33 ఓవర్లలో 4 వికెట్లకు 163 పరుగులు చేసింది. శుభ్మన్ గిల్ 65 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అయితే 45 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద అతని లైఫ్ లభించింది.గ్లేన్ ఫిలిప్స్ వేసిన 27వ ఓవర్లో తొలి బంతిని భారీ సిక్సర్ బాది హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోవాలని శుభ్మన్ గిల్ భావించాడు. కానీ బ్యాట్కు సరిగ్గా తగలని బంతి గాల్లోకి లేచింది.

### ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన

## బీటెక్ విద్యార్థిని చందన



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: గుంటూరు విద్యానగర్‌కు చెందిన పోతుగుంట్ల చందన ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి రికార్డు సృష్టించారు. నగరానికి చెందిన పోతుగుంట్ల అనిల్, ధనలక్ష్మి దంపతుల కుమార్తె
చందన అక్టోబర్ 20వ తేదిన ఎవరెస్ట్ పర్వతాన్ని ఎక్కిన ఫోటోలను కుటుంబ సభ్యులు మరియు మిత్రులతో పంచుకున్నారు. అమరావతిలోని ఎస్ ఆర్ ఎం యూనివర్శిటిలో బీటెక్ మూడవ సంవత్సరం చదువుతున్న చందన ,
సిద్ధార్థ త్రిపాఠి ఆధ్వర్యంలో 18 మంది విద్యార్థుల బృందం అక్టోబర్ 11న గన్నవరం నుండి బయలుదేరి వెళ్లారు. హిమాలయ ఎవరెస్ట్ శిఖర బేస్ క్యాంప్ ను అధిరోహించి చందన బృాఎందం రికార్డు నెలకొల్పింది. హిమాలయాన్ని అధిరోహించిన దేశంలోని తొలి ప్రైవేట్ కళాశాల విద్యార్థుల బృందం ఇదేనని నిర్వాహకులు వెల్లడించారు. పట్టణానికి చెందిన పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# 'అమరన్' టీంని ప్రశంసించిన సూపర్ స్టార్



ప్రిన్స్ శివకార్తికేయన్, సాయి పల్లవి నేషన్ ప్రైడ్ బ్లాక్ బస్టర్ 'అమరన్'. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ఉలగనాయగన్ కమల్ హాసన్, %=%. మహేంద్రన్, సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి నిర్మించారు. నితిన్ ఫాదర్ సుధాకర్ రెడ్డి, సిస్టర్ నిఖిత రెడ్డి ఈ చిత్రాన్ని తెలుగులో శ్రేష్ట్ మూవీస్ బ్యానర్ ద్వారా గ్రాండ్ గా విడుదల చేశారు. దీపావళి కానుకగా అక్టోబర్ 31న విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి ఘన విజయాన్ని సాధించి సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. తాజాగా సూపర్ స్టార్ రజనీకాంత్ 'అమరన్' చిత్రం పై ప్రశంసల జల్లు కురిపించారు. ఈ చిత్రాన్ని ప్రత్యేకంగా వీక్షించిన రజనీకాంత్.. సినిమాని నిర్మించిన తన మిత్రుడు కమల్‌హాసన్‌కు ఫోన్ చేసి అభినందించారు.

# "బేబి" కు బెస్ట్ లిరిక్ రైటర్ గా అన్ని మేజర్ అవార్డ్స్



ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య ప్రధాన పాత్రల్లో మాస్ మూవీ మేకర్స్ బ్యానర్ పై ఎస్ కేఎన్ నిర్మాణంలో దర్శకుడు సాయి రాజేశ్ రూపొందించిన కల్ట్ బ్లాక్ బస్టర్ బేబి మరో గౌరవాన్ని దక్కించుకుంది. ఈ చిత్రానికి లిరిక్స్ అందించి అనంత శ్రీరామ్ బెస్ట్ లిరిక్ రైటర్ గా ఐఫా అవార్డ్ దక్కించుకున్నారు. 'ఓ రెండు మేఘాలిలా..' పాటకు ఆయనకు ఐఫా అవార్డ్ సొంత మైంది. దీంతో బేబి సినిమాకు బెస్ట్ లిరిక్ రైటర్‌గా అన్ని మేజర్ అవార్డ్స్ స్వీప్ చేశారు అనంత శ్రీరామ్. ఈ అవార్డ్ తీసుకున్న సందర్భంగా నిర్మాత ఎస్ కేఎన్, దర్శకుడు సాయి రాజేశ్ తో కలిసి అనంత శ్రీరామ్ ఫొటో తీసుకున్నారు. ఎస్ కేఎన్, సాయి రాజేశ్ అనంత శ్రీరామ్ ను అభినందించారు. బేబి సినిమాకు ఇప్పటిదాకా ఫిలింఫేర్, సైమా, గామా వంటి అనేక గొప్ప పురస్కారాలు దక్కాయి.

# "విశాఖ ఉక్కు తెలుగు వారి హక్కు"



దివంగత ప్రజా గాయకుడు గద్దర్ కీలక పాత్రలో నటించిన ఆఖరి చిత్రం ఉక్కు సత్యాగ్రహం. "విశాఖ ఉక్కు తెలుగు వారి హక్కు" అనే నినాదంతో తెరకెక్కిన ఈ సినిమా నవంబర్ 29 న ప్రేక్షకుల ముందుకు రానుంది. పి సత్యారెడ్డి దర్శక నిర్మాణంలో రానున్న ఈ సినిమాలో అతనే హీరోగా నటించగా, పల్సర్ బైక్ ఫేమ్, విశాఖ కండక్టర్ ఝాన్సీ కీలక పాత్ర చేశారు. కొన్ని సందేశాత్మక సన్నివేశాల్లో నటించడమే కాకుండా గద్దర్ ఈ చిత్రం లో మూడు పాటలు కూడా పాడారు. ఈ చిత్రానికి సంబందించిన రిలీజ్ డేట్ ప్రకటిస్తూ, ఉక్కు సత్యాగ్రహం విడుదల తేదీ ప్రకటించిన సందర్భంగా దర్శక నిర్మాత, హీరో పి సత్యారెడ్డి మాట్లాడుతూ... "విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, అక్కడ భూ నిర్వసితులకు న్యాయం జరగాలని మూడేళ్లు కష్టపడి తెరకెక్కించిన సినిమా 'ఉక్కు సత్యాగ్రహం'. స్టీల్ ప్లాంట్ యూనియన్ నాయకులు, ఉద్యోగులు, ఎంతో మంది మేధావులు, భూనిర్వాసితులు, కవులు కళాకారుల, రచయితలు నటించిన ఈ సినిమాని 200కు పైగా థియేటర్లలో విడుదల చేయనున్నాం" అని చెప్పారు.

# బ్లాక్ మ్యాజిక్
## టైటిల్ అనౌన్స్‌మెంట్



ఏ2బీ ప్రొడక్షన్స్ బ్యానర్ లో బ్లాక్ మ్యాజిక్ చిత్రాన్ని ప్రకటించారు అభిరుచిగల నిర్మాత రజిత్ రావు. దీపావళి సందర్భంగా ఈ మూవీ టైట్ అనౌన్స్మెంట్ తో పాటు ఫస్ట్ లుక్ ను లాంచ్ చేశారు. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ సినిమాపై ఆసక్తిని పెంచుతుంది. ప్రముఖ మలయాళ దర్శకులు సురేష్ ఉన్నితన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. 'ప్రేమిస్తే' భరత్ హీరోగా నటిస్తున్నారు. లేఖ ప్రజాపతి, స్నేహ అజిత్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. సీనియర్ నటులు లాల్, అజ్మల్ అమీర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి శ్రీకుమార్ కథ,స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. జెమిన్ జామ్ అయ్యనాథ్ సినిమాటోగ్రాఫర్. బిజిబాల్, ఆర్ సోమశేఖరన్, విష్ణు మోహన్‌సితార సంగీతం అందిస్తుండగా, గోపీ సుందర్ నేపథ్య సంగీతం అందిస్తున్నారు.

# 'మట్కా' వెరీ ఇంపాక్ట్ ఫుల్ స్టోరీ



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'మట్కా' నవంబర్ 14 న థియేటర్లలోకి రానుంది. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ టీజర్, ఫస్ట్, సెకండ్ సింగిల్స్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. మెగాస్టార్ చిరంజీవి 'మట్కా' ట్రైలర్‌ని లాంచ్ చేశారు. 'సర్కస్‌లో బఫున్స్‌ని చూసి జనం అంతా నవ్వుతారు, చప్పట్లు కొడతారు, కానీ ఒక చిన్న కర్ర పట్టుకుని పులుల్ని సింహాల్ని ఆడించేవాడు ఒకడు ఉంటాడు. అలాంటోడే వీడు. రింగ్ మాస్టర్ 'అనే డైలాగ్‌తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం గ్రిప్పింగా సాగింది. వాసు క్యారెక్టర్‌లో ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్ తో కట్టిపడేశారు వరుణ్ తేజ్. వాసు క్యారెక్టర్ లో వరుణ్ తేజ్ పలికిన డైలాగులు డైనమైట్స్ లా పేలాయి. 'వేలు తీసుకొని వదిలేయడానికి నేను ద్రోణాచార్యుడ్ని కాదు. మట్కా కింగుని'. 'నీలాంటి మంచోళ్ల వల్ల టైమ్‌కి వర్షాలు పడుతున్నాయి. పంటలు పండుతున్నాయి. కానీ నాలాంటి చెడ్డోళ్ల వల్ల ఓ పదిమంది కడుపులు నిండుతున్నాయి. నేచర్ బ్యాలెన్స్' అనే డైలాగ్స్ అదిరిపోయాయి. వాసు ప్రేమికురాలుగా మీనాక్షి చౌదరి స్క్రీన్ ప్రజెన్స్, పెర్ఫార్మెన్స్ ఆకట్టుకుంది. ట్రైలర్ లో నోరా ఫతేహి, నవీన్ చంద్ర, జాన్ విజయ్, అజయ్ ఘోష్ కీలక పాత్రల్లో ఆకట్టుకున్నారు. హీరో వరుణ్ తేజ్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని భావిస్తున్నాను. ఆడియన్స్‌కి ఒక కొత్త ఎక్స్పీరియన్స్ ఇవ్వడానికి మా టీమ్ అంతా చాలా పాషన్ తో ఈ సినిమా చేయడం జరిగింది. నవంబర్ 14న ఈ సినిమా మీ ముందుకు వస్తోంది. నేను మాస్ సినిమా చేసి కొంచెం గ్యాప్ వచ్చింది. మట్కా చాలా ఇంపాక్ట్ ఫుల్ స్టోరీ. క్యారెక్టరైజేషన్, వరల్డ్ బిల్డింగ్ చాలా కొత్తగా ఉంటాయి. వాసు క్యారెక్టర్ తో ఆడియన్స్ ట్రావెల్ అవుతారు. ఆల్ సెక్షన్ ఆఫ్ ఆడియన్స్‌కి నచ్చే సినిమా ఇది. నవంబర్ 14న థియేటర్స్‌లో కలుద్దాం' అన్నారు.

# ఫన్నీ "ధూం ధాం" - అనిల్ రావిపూడి



చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "ధూం ధాం". సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్ పై ఎంఎస్ రామ్ కుమార్ నిర్మిస్తున్నారు. "ధూం ధాం" సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా దర్శకుడు సాయి కిషోర్ మచ్చా రూపొందిస్తున్నారు. గోపీ మోహన్ స్టోరీ స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. ఈ నెల 8వ తేదీన ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి చేతుల మీదుగా "ధూం ధాం" సినిమా ట్రైలర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ - "ధూం ధాం" సినిమా ట్రైలర్ నా చేతుల మీదుగా రిలీజ్ చేయడం సంతోషంగా ఉంది. ఫుల్ ఔట్ అండ్ ఔట్ ఎంటర్ టైనర్ ట్రైలర్ ఆకట్టుకుంది. ఇండస్ట్రీలోని 80 పర్సెంట్ ఆర్టిస్టులు ఈ సినిమాలో నటించారు. ట్రైలర్ ఆద్యంతం ఫన్ అందించింది. టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నాను. ప్రొడ్యూసర్ రామ్ కుమార్ నాకు బాగా తెలిసిన వ్యక్తి. డైరెక్టర్ సాయి కిషోర్ నేను శ్రీను వైట్ల దగ్గర వర్క్ చేసినప్పటి నుంచి పరిచయం. ఆయనలో మంచి ఫన్ టైమింగ్ ఉంటుంది. వీరు చేసిన ప్రయత్నం సక్సెస్ కావాలి. ఈ నెల 8న సినిమా రిలీజ్ అవుతోంది. మీ అందరి సపోర్ట్ దక్కుతుందని కోరుకుంటున్నా. ధూం ధాం సినిమాకు మంచి రెవెన్యూ రావాలి. చేతన్ కు నా బెస్ట్ విశెస్ అందిస్తున్నా అన్నారు.



# "క" విజయంతో ప్రేక్షకులు అక్కున చేర్చుకున్నారు

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం లెటెస్ట్ మూవీ "క" బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. దీపావళి విన్నర్‌గా ఈ సినిమాను ట్రేడ్ వర్గాలు డిక్లేర్ చేస్తున్నాయి. "క" సినిమాలో తన్వీ రామ్, నయన్ సారిక హీరోయిన్స్‌గా నటించారు. దర్శకద్వయం సుజీత్, సందీప్ ఈ సినిమాను రూపొందించారు. "క" సినిమాను శ్రీమతి చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో బ్యానర్‌పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో నిర్మించారు. తెలుగులో ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి రిలీజ్ చేశారు. ఆడియెన్స్ నుంచి "క" సినిమా సూపర్బ్ రెస్పాన్స్ తెచ్చుకుంటోంది. ఈ సినిమా రెండు రోజుల్లో 13.11 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్స్ సాధించింది. ఈ నేపథ్యంలో చిత్ర సక్సెస్ మీట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ – క సినిమాకు ఘన జయాన్ని అందించి ఈ దీపావళికి నాకు పెద్ద పండుగ ఇచ్చారు. మన తెలుగు ఆడియెన్స్ అందరికీ థ్యాంక్స్ చెబుతున్నాం. థ్యాంక్స్ అనేది చాలా చిన్న మాట. నన్ను గతంలో పక్కింటి కుర్రాడి ఇమేజ్‌తో ప్రేక్షకులు చూశారు. ఇప్పుడు మన ఇంటి అబ్బాయి అని భావిస్తున్నారు. టికెట్స్ కావాలని, ఇంకా థియేటర్స్ పెంచాలనే డిమాండ్ పెరుగుతోంది. సినిమా పరిశ్రమ నుంచి కూడా చాలామంది అప్రిషియేట్ చేస్తున్నారు. ఈ నెల 8వ తేదీన మలయాళంలో క సినిమాను రిలీజ్ చేస్తున్నాం. అలాగే తమిళనాట ఉన్న తెలుగు ప్రజలు తమకు షోస్ కావాలని అడుగుతున్నారు. ఇంత పెద్ద బ్లాక్ బస్టర్ అయ్యాక తమిళనాట ఎందుకు రిలీజ్ చేయడం లేదని అంటున్నారు. క సినిమా విజయం నాకు ఈ గౌరవాన్ని తీసుకొచ్చింది. హిట్ కొట్టాడు అనకుండా హిట్ కొట్టేశాము అంటున్నారు. ఇది తమ విజయంగా భావిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు చెబుతున్నా అన్నారు.

## లక్ష్మీ రాయ్ త్రిపాత్రాభినయంలో
# "ఝాన్సీ ఐపీఎస్"



ఆర్. కె. ఫిలిమ్స్ పతాకంపై డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ నిర్మాతగా, తెలుగులో మెగాస్టార్ లాంటి లెజెండ్ సరసన నటించిన బ్యూటీ క్వీన్ లక్ష్మీ రాయ్ ప్రధాన పాత్రలో గురుప్రసాద్ దర్శకత్వంలో తమిళంలో విడుదలై ఘన విజయాన్ని సాధించిన "ఝాన్సీ ఐపీఎస్" చిత్రం నవంబర్ 22న విడుదలకు సిద్దమైంది. తఈ సందర్భంగా చిత్ర నిర్మాత, తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ చైర్మన్ డా. ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. తమిళ్ లో సూపర్ హిట్ అయిన "ఝాన్సీ ఐపిఎస్" చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేస్తున్నందుకు ఆనందంగా ఉంది. లక్ష్మీ రాయ్ త్రిపాత్రాభినయం ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణ. ఫైట్ మాస్టర్ థ్రిల్లర్ మంజు కంపోజ్ చేసిన 8 ఫైట్స్ లక్ష్మీ రాయ్ కెరీర్లో మైలు రాయిగా నిలిచిపోతాయి. ఈ చిత్రానికి కూడా ఫైట్స్ హైలెట్ గా నిలుస్తాయి. మా ఆర్ కె బ్యానర్ కు మంచి పేరు తెచ్చే చిత్రం "ఝాన్సీ ఐపిఎస్. లక్ష్మీ రాయ్ చేసిన మూడు క్యారెక్టర్స్ డిఫరెంట్ షేడ్స్ లో ఉంటాయి. విద్యార్థులను మాదక ద్రవ్యాలకు అలవాటు చేసి, యువత భవిష్యత్ ను పెడదారి పట్టించే, డ్రగ్స్ ముఠా ఆటకట్టించే ఐపిఎస్ ఆఫీసర్ గా, గ్రామాల్లో రౌడీల అగడాలకు అడ్డుకట్టవేసే ఉగ్రనారిగా, కుర్రకారును ఉర్రూతలూగించే గ్లామర్ పాత్రల్లో లక్ష్మీ రాయ్ తన నట విశ్వ రూపాన్ని ప్రదర్శించింది. విజయశాంతి నటించిన కర్తవ్యం, ఇలాంటి సినిమాలకు ఇన్స్పిరేషన్. కర్తవ్యం చిత్రంతో విజయశాంతి లేడీ సూపర్ స్టార్ గా ఎదిగారు.

# శ్రీలీల ఐటెమ్‌సాంగ్ అంటే తగ్గేదేలే

మోస్ట్ క్రేజీయస్ట్ ఫిలిం 'పుష్ప-2 ది రూల్' ఈ చిత్రం గురించి ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రేమికులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'పుష్ప ది రైజ్' సంచలన విజయం సాధించడమే ఇందుకు కారణం. పుష్పరాజ్‌గా అల్లు అర్జున్ నటనకు, తగ్గేదేలే అనే ఆయన మేనరిజంకు అందరూ ఫిదా అయిపోయారు. గత రెండేళ్లుగా చిత్రీకరణ జరుపుకుంటోన్న 'పుష్ప ది రూల్' చిత్రం ఈ డిసెంబరు 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రస్తుతం చిత్రీకరణ చివరి దశలో ఉన్న ఈ చిత్రం మరోవైపు నిర్మాణా నంతర పనులను జరుపుకుంటోంది. 'పుష్ప ది రైజ్' చిత్రంలో అల్లు అర్జున్-సమంతల మీద తెరకెక్కించిన ఊ... అంటావా... మామా ఊఊ అంటావా మామా అనే ఐటెమ్‌సాంగ్ ఎంతటి పాప్యులర్ అయ్యిందో అందరికి తెలిసిందే. సాధారణంగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కించే ప్రతి సినిమాలో ఐటెమ్ సాంగ్ ఎంతో ప్రత్యేకంగా ఉంటుంది. ఇప్పుడు తాజాగా పుష్ప-2 ది రూల్‌లో ఓ ఐటెమ్‌సాంగ్ ఉంది. అయితే ఈ సాం గ్‌లో అల్లు అర్జున్‌తో నర్తించబోయే హీరోయిన్ ఎవరనే విషయంపై గత కొంత కాలంగా చాలా పేర్లు వినిపించాయి. అయితే విశ్వసనీయ సమాచా రం ప్రకారం అల్లు అర్జున్‌తో కలిసి చిందేసేందుకు శ్రీలీల గ్రీన్‌సి గ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. త్వరలోనే అల్లు అర్జున్, శ్రీలీలపై ఈ ఐటెమ్‌సాంగ్‌ను చిత్రీకరిం చేందుకు సన్నాహాలు చేస్తు న్నారు. ఇక డ్యాన్స్‌ల విష యంలో హీరో అల్లు అర్జున్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇప్పుడు ఆయనకు తోడుగా డ్యాన్స్‌ల విష యంలో ఓ స్పెషల్ ఇమేజ్‌ను సొంతం చేసుకున్న కథానాయిక శ్రీలీల కాం బోలో ఓ సాంగ్ ఉంటుందంటే ఆ సాంగ్ ఎంతటి ఎనర్జీతో వుం టుందో ఊహించుకోవచ్చు.

దేవియాని శర్మ





PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044-